Rni Title Code No. TELTEL02115

# గరుడ వార్త

తెలుగు దినపత్రిక

www.garudavarthanews.com
www.garudavarthanews.in

## భారీగా తగ్గిన ధరలు..

బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలకు రెక్కలొచ్చిన విషయం తెలిసిందే. గత కొన్ని రోజులుగా బంగారం ధరలు పరుగులు పెడుతున్నాయి. నేడు మాత్రం బంగారం ధరకు బ్రేక్ పడింది. పైగా కొనుగోలుదారులకు గుడ్ న్యూస్ అందింది. నేడు బంగారం ధర (10 గ్రాములు)పై రూ.540 మేర తగ్గింది. దేశంలో 22 క్యారెట్ల బంగారం ధర (10 గ్రా ములు)పై రూ.500 మేర పెరిగి.. బంగారం ధర రూ.53, 100 ఉండగా.. 24 క్యారెట్ల బంగారం ధర (10 గ్రాములు)పై రూ. 540 మేర పెరిగి రూ.57,930 గా ఉంది. దేశీయంగా కిలో వెండి ధర రూ.900 మేర తగ్గి.. రూ.73,800 లకు చేరింది.

సంపుటి : 1 సంచిక : 160 మేడ్చల్ మల్కాజ్‌గిరి 1 జూలై 2023 శనివారం పేజీలు : 4



# మహిళల పేరు మీదనే...

# పోడు పట్టాలు

## మారుమూల పొలాలకూ త్రీఫేజ్ కరెంటు

### పోడు భూములకు పట్టాలు పంపిణీ కార్యక్రమంలో సీఎం కేసీఆర్

ఆసిఫాబాద్: రాష్ట్రవ్యాప్తంగా పోడు పట్టాల పంపిణీ కార్యక్రమం చేపట్టడం చాలా సంతోషంగా ఉందని ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ అన్నారు. ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా ఒక లక్షా 36 వేల మందికి పోడు పట్టాలను పంపిణీ చేస్తున్నట్టు ఆయన తెలిపారు. ఇవాళ ఆసిఫాబాద్ జిల్లాలో డిస్ట్రిక్ట్ ఇంటిగ్రేటెడ్ ఆఫీసెస్ కాంప్లెక్స్‌ను ప్రారంభించి, పోడు పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ఉద్యోగులు, గిరిజనులను ఉద్దేశించి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రసంగించారు. ఆసిఫాబాద్ జిల్లాలో రెండు మూడు రోజుల్లో పోడు పట్టాల పంపిణీ కార్యక్రమం పూర్తవుతుందని సీఎం చెప్పారు. పోడు భూములకు పట్టాలు పొందిన రైతులకు ఇతర రైతులకు మాదిరిగానే రైతుబంధు ఇవ్వనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో కొందరు గిరిజన రైతులకు రైతుబంధు చెక్కులను అందజేశారు. పోడు పట్టాలను మహిళల పేరు మీదనే ఇస్తున్నట్లు తెలిపారు. పోడు భూములకు పట్టాలు ఇవ్వడం మాత్రమే కాదని, ఈ భూములకు సంబంధించి గతంలో గిరిజనులపై నమోదైన కేసులను కూడా ఎత్తివేస్తామని చెప్పారు. ఇప్పటివరకు గిరిజన గ్రామాలకు కరెంటు సదుపాయం కల్పన దాదాపు పూర్తయ్యిందని, ఇకపై అన్ని జిల్లాల్లో మారుమూల గ్రామాల్లో ఉన్న గిరిజనుల పొలాలకు



కూడా త్రీఫేజ్ కరెంటు ఇస్తామని సీఎం ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా లక్షా 51 మంది రైతులకు నాలుగు లక్షల 50 వేల ఎకరాల పోడు భూమిని పట్టాలు ఇచ్చి పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యోగులంతా సహకరించారని సీఎం గుర్తుచేసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన లక్ష్యంగా తాను ఏ పిలుపునిచ్చినా ఉద్యోగులు శక్తివంచన లేకుండా తమవంతు కృషిచేశారని సీఎం కేసీఆర్ కొనియాడారు. అందరి సహకారం వల్లే నాడు స్వరాష్ట్ర కల సాకారమైందన్నారు. స్వరాష్ట్రంలో అభివృద్ధి వేగంగా జరుగుతున్నదని చెప్పారు. జిల్లాలో డిస్ట్రిక్ట్ ఇంటిగ్రేటెడ్ ఆఫీసెస్ కాంప్లెక్స్‌ను ప్రారంభించుకోవడం సంతోషకరమైన సందర్భమన్నారు. నూతన ఎస్పీ ఆఫీస్‌ను కూడా ప్రారంభించుకున్నామని చెప్పారు. త్వరలో మెడికల్ కాలేజీ కూడా అందుబాటులోకి రానున్నదని సీఎం పేర్కొన్నారు. అంతకుముందు డిస్ట్రిక్ట్ ఇంటిగ్రేటెడ్ ఆఫీసెస్ కాంప్లెక్స్‌ను ప్రారంభించేందుకు వచ్చిన ముఖ్యమంత్రికి పురోహితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆ తర్వాత సీఎం జిల్లా కార్యాలయాల సముదాయాన్ని ప్రారంభించింది కలెక్టర్‌ను ఆయన సీట్లో కూర్చోబెట్టారు. అనంతరం కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ కూడా సీఎంకు శాలువా కప్పి సన్మానించారు. పర్యావరణ పరిరక్షణను గుర్తుచేసే చిత్రపటాన్ని బహూకరించారు. ఆ తర్వాత కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో సీఎం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రితోపాటు రాష్ట్ర మంత్రులు మహమూద్ అలీ, ఇంద్రకరణ్‌రెడ్డి, విప్ బాల్క సుమన్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ అంజనీకుమార్, జిల్లా కలెక్టరేట్ ఉద్యోగులు, గిరిజనులు, గిరిజన నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కాగా, ఇవాళ సాయంత్రం ఆసిఫాబాద్లో బీఆర్ఎస్ శ్రేణులు ఏర్పాటు చేసే బహిరంగసభలో సీఎం కేసీఆర్ ప్రసంగించనున్నారు.

## పోడు భూములపై సర్వహక్కులు ఇక గిరిజనులకే: మంత్రి హరీష్‌రావు

పాల్వంచ: ఈ రోజు గిరిజనులకు శుభదినమని మంత్రి హరీష్‌రావు అన్నారు. పోడు భూములపై గిరిజనులకు ఇక నుంచి సర్వ హక్కులు ఉంటాయని ఆయన చెప్పారు. ఇవాళ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో పోడు భూముల పట్టాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి హరీష్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ.. ఇక నుంచి గిరిజనులే పోడు భూములకు యజమానులని, వారి భూముల జోలికి ఎవరూ రారని పేర్కొన్నారు. గిరిజన రైతుల భూములకు పట్టాలతోపాటు రైతుబంధు కూడా ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇంకా గిరిజనులు ఉద్దేశించి.. 'ఇకపై పోడు భూములపై మీకే సర్వ హక్కులు. మీ పేరుతో ధరణిలో భూమి రికార్డవుతుంది. ఇక ఈ భూముల వైపు అటవీ అధికారులు కన్నెత్తి కూడా చూడరు. గతంలో పోడు భూముల వివాదాలకు సంబంధించి గిరిజనులపై పెట్టిన కేసులన్నీ ఎత్తివేస్తాం. ఈ భూములు వారసత్వంగా కూడా సంక్రమించే హక్కు కల్పిస్తాం. అంతేగా పోడు భూములు పొందిన రైతులకు ఉచిత విద్యుత్ అందిస్తాం. రైతులకు అందే ప్రతి స్కీమ్ పోడు భూములకు వర్తిస్తుంది. అకాల వర్షాలతో పంట నష్టపోతే పరిహారం అందుతుంది. మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా కూడా గిరిజనులు అవకాశాలు పొందుతారు. గిరిజనులు బ్యాంకుల నుంచి పంట రుణాలు కూడా పొందవచ్చు' అని మంత్రి హరీష్‌రావు చెప్పారు. రాష్ట్రంలోని తండాలన్నింటినీ గ్రామ పంచాయతీలుగా మార్చామని ఈ సందర్భంగా మంత్రి గుర్తుచేశారు. గిరిజనుల ఆత్మగౌరవాన్ని ఆకాశమంత ఎత్తున నిలిపిన నాయకుడు కేసీఆర్ అని హరీష్‌రావు కొనియాడారు. ఇప్పటివరకు 22 మహిళా గిరిజన వెల్ఫేర్ కాలేజీలను ఏర్పాటు చేశామని చెప్పారు. ప్రతి గిరిజన తండాకు మిషన్ భగీరథ ద్వారా మంచినీరు అందిస్తున్నామని తెలిపారు. గిరిజన బిడ్డలకు నాణ్యమైన వైద్యం అందిచేందుకు మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఎస్సీ, ఎస్టీ నిధి ఏర్పాటు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దే అని హరీష్‌రావు పేర్కొన్నారు. కాగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఒక లక్షా 60 వేల 113 ఎకరాల పోడు భూమిని పంపిణీ చేయనున్నారు. మొత్తం 50,595 మంది గిరిజనులకు పోడు భూముల పట్టాలు



అందించనున్నారు. భద్రాచలం, పినపాక, ఇల్లందు, కొత్తగూడెం, అశ్వరావుపేట, నియోజకవర్గాల్లో పట్టాల పంపిణీ కార్యక్రమం జరుగనుంది. ఈ కార్యక్రమంలో మంత్రి హరీష్‌రావుతోపాటు మరో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఎంపీలు వద్దిరాజు రవిచంద్ర, నామా నాగేశ్వరరావు, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు, ఎమ్మెల్యేలు వనమా వెంకటేశ్వర్లు, హరిప్రియ నాయక్, మెచ్చా నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.



## జల్, జంగల్, జమీన్ అనే కుమ్రం భీం కలలను సాకారం చేసిన ధీరోదాత్తుడు సీఎం కేసీఆర్: మంత్రి కేటీఆర్

హైదరాబాద్: నీళ్లు, నిధులు, నియామకాలు అనే ఉద్యమ నినాదాలనే కాదు.. జల్, జంగల్, జమీన్ అనే కుమ్రం భీం కలలను కూడా అక్షరాలా సాకారం చేసిన ధీరోదాత్తమైన నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని మంత్రి కేటీఆర్ అన్నారు. మొన్న కొండకోనల్లోని నివాసాలకు మిషన్ భగీరథతో స్వచ్ఛమైన 'జల్', నిన్న కంటికి రెప్పలా కాపాడటంతో.. రాష్ట్రంలో 7.70 శాతం 'జంగల్' పెరిగిందని, నేడు 1.51 లక్షల మందికి ఏకంగా 4.60 లక్షల ఎకరాల 'జమీన్' (భూములు) పంచుతున్నారని చెప్పారు. గ్రామ పంచాయితీల ఏర్పాటుతో 'మావ నాటే – మావ రాజ్' స్వప్నం సాకారమైందని వెల్లడించారు. పది శాతానికి పెరిగిన రిజర్వేషన్లతో గిరిజన బిడ్డల్లో ఆత్మ విశ్వాసం పెరిగిందన్నారు. ఇలా ఒకటా.. రెండా.. పోడు భూముల గోడు తీర్చి గిరిజన–ఆదివాసీల ఆశలన్నీ నెరవేర్చి, పట్టాలతో పట్టాభిషేకం చేస్తున్న తరుణమిదని మంత్రి కేటీఆర్ ట్విట్టర్ వేదికగా వెల్లడించారు.

# ఈ కేబినెట్ మీట్ చాలా హాట్ గురూ!



## మంత్రులు, సహాయ మంత్రులు, స్వతంత్రులు అందరూ హాజరవ్వాల్సిందే!



రాష్ట్రాల్లో జరిగే కేబినెట్ భేటీలతో పోలిస్తే.. కేంద్రంలోని కేబినెట్ భేటీలు తరచూ జరుగుతుంటాయి. ఒక పద్ధతి పాడు లేకుండా.. పలు రాష్ట్రాల్లో కేబినెట్ భేటీలు సాగుతున్నాయి. గతంలో ఏదైనా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకునేందుకు వీలుగా.. ముఖ్యమంత్రులు కేబినెట్ భేటీలు తరచూ నిర్వహిస్తుండేవారు. దీనికి కారణం.. అప్పట్లో మంత్రులుగా ఉండే నేతలు బలమైన వారు కావటం.. ముఖ్యమంత్రి సైతం తాను తీసుకునే నిర్ణయాల్ని సహచర మంత్రులకు వెల్లడించాలన్న పరిస్థితి ఉండేది. ఎప్పుడైతే ముఖ్యమంత్రులు బలంగా మారారో.. అప్పటినుంచి పరిస్థితుల్లో మార్పు వచ్చేసింది. ప్రభుత్వం తీసుకునే నిర్ణయాల్ని.. ఎప్పటికప్పుడు కంటే.. తాము కేబినెట్ భేటీ అంటూ డిసైడ్ చేసిన రోజున చెప్పటం ఒక అలవాటుగా మారింది. రాష్ట్రాలతో పోలిస్తే.. కేంద్రంలోని కేబినెట్ భేటీ ఒక క్రమపద్ధతిలో జరుగుతుందనే చెప్పాలి. వచ్చే నెల (జులై)లో కేంద్ర కేబినెట్ భేటీ జరగనుంది. అయితే.. రోటీన్ గా నిర్వహించే భేటీలకు కాస్త భిన్నంగా ఈ కేబినెట్ భేటీ జరగనుంది. సాధారణంగా నిర్వహించే కేంద్ర కేబినెట్ భేటీలో కేబినెట్ మంత్రులు పాల్గొనటం.. స్వతంత్ర హెూదాలో ఉన్న మంత్రులు

### ఎన్నికల ముందు మంత్రి వర్గ విస్తరణ అంటే అంతేగా...!!

అవసరం వచ్చిన వేళలో హాజరవుతుంటారు. ఇక.. సహాయ మంత్రులు మాత్రం పాల్గొనటం అన్నదే ఉండదు. ఈసారి నిర్వహిస్తున్న మంత్రివర్గ సమావేశంలో మాత్రం అందరూ హాజరు కావటం ఒక ఆసక్తికర పరిణామంగా అభివర్ణిస్తున్నారు. ఎందుకిలా? అంటే.. రానున్న తొమ్మిది నెలల్లో వస్తున్న ఎన్నికలే కారణమన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రభుత్వం ఇప్పటివరకు చేపట్టిన కార్యక్రమాలను మరింత బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లే లక్ష్యంతో ఈ భారీ కేబినెట్ భేటీ జరుగుతుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. దీంతో పాటు.. త్వరలోనే కేబినెట్ పునర్ వ్యవస్థీకరణ ఉంటుందని చెబుతున్నారు. మరో నాలుగు నెలల్లో ఐదు రాష్ట్రాలకు (తెలంగాణ.. మధ్యప్రదేశ్.. రాజస్థాన్.. ఛత్తీస్ గఢ్.. మిజోరం) అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఆయా రాష్ట్రాల్లోని అవసరాలకు అనుగుణంగా కేబినెట్ లో మార్పులు చేర్పులు చేస్తారంటున్నారు. అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న ఐదు రాష్ట్రాల్లోని బీజేపీ నేతలకు మంత్రివర్గంలో అవకాశం కల్పించే వీలుందన్న మాట వినిపిస్తోంది. ఐదు రాష్ట్రాలకు జరిగే అసెంబ్లీ ఎన్నికల తర్వాత మరో నాలుగైదు నెలలు మాత్రమే సమయం ఉంటుంది. అప్పుడు సార్వత్రిక ఎన్నికలకు తెర తీసినట్లు అవుతుంది. ఈ కోణంలో చూస్తే.. ఈసారి ఎన్నికలకు ముందు చేసే కేబినెట్ పునర్ వ్యవస్థీకరణ ఇదే ఆఖరుదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# సంపాదకీయం

## కేజ్రీవాల్ కు ఓవర్ యాక్షన్ అవసరమా ?

కష్టాల్లో ఉన్నవాళ్ళు ఓవర్ యాక్షన్ చేయకూడదు. ఇంతచిన్న విషయాన్ని కూడా ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ మరచిపోయారు. ముందు ఓవర్ యాక్షన్ చేసేసి ఇపుడు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ తో భేటీకి నానా అవస్తలు పడుతున్నారు. ఇంతకీ జరిగింది ఏమిటంటే రాహుల్ తో టీ భేటీకి కేజ్రీవాల్ ఆహ్వానం పంపారు. అయితే రాహుల్ నుండి ఇంకా ఎలాంటి రెస్పాన్స్ కనబడలేదు. దాంతో కాంగ్రెస్ వైఖరిపై కేజ్రీవాల్ లో అసహనం పెరిగిపోతోంది. దీనికి ఒక ఫ్లాష్ బ్యాక్ ఉంది. మొన్ననే బీహార్ రాజధాని పాట్నాలో ప్రతిపక్షాల సమావేశం జరిగిన విషయం తెలిసిందే. ఆ సమావేశంలో అన్నీపార్టీల అధినేతలు రాబోయే ఎన్నికల్లో బీజేపీకి వ్యతిరేకంగా పోరాడాలని సమిష్టి నిర్ణయం తీసుకున్నారు. ఇంతవరకు బాగానే ఉంది. అయితే తర్వాత జరిగిన మీడియా సమావేశాన్ని కేజ్రీవాల్ బహిష్కరించారు. ఎందుకంటే ఢిల్లీ ప్రభుత్వ అధికారాలను హరించేట్లుగా నరేంద్ర మోడీ పార్లమెంటులో బిల్లు తేబోతున్నారు. దానికి వ్యతిరేకంగా కేజ్రీవాల్ పోరాడుతున్నారు. తన పోరాటంలో కాంగ్రెస్ మద్దతు పలకలేదని తన వైఖరిని స్పష్టంచేయలేదన్నది కేజ్రీవాల్ కోపం. నిజానికి ఢిల్లీ అంశం కూడా చాలా కీలకమైనదనే చెప్పాలి. ఇపుడు అవసరం కేజ్రీవాల్ కు ఎక్కువగా ఉంది. ఎలాగంటే రాబోయే పార్లమెంటు సమావేశాల్లోనే మోడీ బిల్లు ప్రవేశపెట్టి నెగ్గించుకోవాలని ప్రయత్నాలు చేస్తున్నారు. లోక్ సభలో ఓకేకానీ రాజ్యసభలో బిల్లు గెలవటం అంత సులభంకాదు. ఒకవేళ బిల్లు ఇక్కడ కూడా పాసైతే కేజ్రీవాల్ న్యాయపోరాటం చేయాల్సిందే. కాబట్టి సహచర పార్టీలతో మంచిగా ఉండటం ఇపుడు కేజ్రీవాల్ కు తక్షణావసరం. అయితే కొంచెం కూడా ఓపికలేనట్లుగా కేజ్రీవాల్ పాట్నాలో జరిగిన మీడియా సమావేశాన్ని బహిష్కరించారు. కాంగ్రెస్ తో కలిసి మీడియా సమావేశంలో పాల్గొనేదిలేదని తెగేసిచెప్పి ఢిల్లీకి చేరుకున్నారు. దాంతో రాహుల్ బాగా హర్టయ్యారు. కాంగ్రెస్ మద్దతు కోరుతు భేటీకి ముందో తర్వాతో డైరెక్టుగా రాహుల్ లేదా మల్లికార్జున ఖర్గేతో సమావేశమయ్యుండచ్చు. తన తరపున నితీశ్ లేదా మరొక నేతను రాయబారం చేయమని అడిగుండివచ్చు. అలాంటిది ఏమీ చేయకుండానే మీడియా సమావేశాన్ని బహిష్కరించటం తప్పు. ఆ తప్పును దిద్దుకోవటానికి ఇపుడు రాహుల్ ను టీ భేటీకి పిలిచారు. అప్పుడు ఓవర్ యాక్షన్ చేయటం ఎందుకు ఇపుడు అవస్తలు పడటం ఎందుకు ?

# నిధుల దుర్వినియోగం నిగ్గు తేలేనా..?




కరీంనగర్ : సహకారశాఖ ప్రతిష్ఠను జాతీయస్థాయిలో కీర్తిని అందించేలా కొన్ని సంఘాలు పరితపిస్తుంటే.. ఇంకొన్ని సంఘాలు అక్రమాల పరంపరలో కొట్టుమిట్టాడుతున్నాయి. నిధుల దుర్వినియోగమనే అపకీర్తిని అందుకుంటున్నాయి. జిల్లాలోని గట్టు దుద్దెనపల్లి విశాల సహకార పరపతి సంఘంలో గతంలో జరిగిన అక్రమాల తంతుపై విచారణ జరుగుతుండగానే.. దుర్శేడు సొసైటీలోనూ అవకతవకల బాగోతం ఆందోళనను కలిగిస్తోంది. లక్షలాది రూపాయల వ్యత్యాసం ఉందనేలా గతంలోనే ఆడిట్ అధికారులు గుర్తించినా.. అసలు నిగ్గు తేల్చే చర్యల విషయంలో ఆలస్యం జరుగుతోంది. రైతులకు అందాల్సిన ఎరువులు, విత్తనాల నిల్వ విషయంలో గోల్‌మాల్ జరిగాయనే ఆరోపణలపై కొనసాగుతున్న విచారణ నింపాదిగా నడుస్తోంది. ఫలితంగా పక్కదారి పట్టిన సొమ్ము సంగతేందనేలా సొసైటీ డైరెక్టర్లే ఆందోళన చేస్తున్నారు. వాస్తవాల్ని వెల్లడిస్తూ బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**జాప్యంపై ఆందోళన..!**

ఇక్కడి అవకతవకల తీరుపై సంఘంలోని సభ్యులైన డైరెక్టర్లే ఫిర్యాదులు ఇచ్చినా ఉన్నతాధికారులు సక్రమంగా విచారణ చేపట్టడంలేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇందులో భాగంగానే శుక్రవారం సంఘం సమావేశాన్ని కొందరు సభ్యులు బహిష్కరించారు. దాదాపుగా ఆరునెలలైనా ఇప్పటికీ విచారణను పూర్తిచేయని తీరుని వారు తప్పుబడుతున్నారు. మరోవైపు రెండ్రోజుల కిందట సంఘంలోని లెక్కలను రెగ్యులర్ ఆడిట్‌లో భాగంగా పరిశీలించడానికి సహకారశాఖ తరపున మహిళా అధికారిణి వెళ్లాలి. కాని ఆమె స్థానంలో ఆమె భర్త అయిన విశ్రాంత అధికారి అక్కడి లెక్కలను చూసేందుకు వెళ్లడం విమర్శలకు తావిచ్చింది. అసలు అధికారిణి రాకుండానే ఆమె భర్త ఏ హోదాతో ఇక్కడి సంఘానికి పరిశీలనకు వచ్చాడనే విషయమై సభ్యులు గగ్గోలు పెట్టారు. మరోవైపు లక్షలాది రూపాయాలు దుర్వినియోగమైన తీరు పట్ల ఉన్నతాధికారులు ఎంతటి నిర్లక్ష్యాన్ని చూపిస్తున్నారనేందుకు ఈ సంఘటన నిదర్శనంగా నిలిచింది. మరోవైపు అసలు ఈ మొత్తం తంతుపై విచారణ చేపట్టాల్సిన అధికారి గత కొన్నాళ్లుగా సెలవులో ఉండటం వల్ల విచారణ నివేదిక ఇంకా ఉన్నతాధికారుల చేతికి చేరలేదనేది తెలిసింది.

**నివేదిక అందగానే చర్యలు – శ్రీమాల, జిల్లా సహకార శాఖ అధికారిణి, కరీంనగర్**

దుర్శేడ్ సంఘంలోని నిధుల దుర్వినియోగం తీరుపై సమగ్ర నివేదిక ఇంకా అందలేదు. విచారణాధికారి అనారోగ్య సమస్యతో సెలవులో ఉండటంతో ఆలస్యం జరిగింది. ఒకటి రెండు రోజుల్లో నివేదిక చేతికి అందగానే అవసరమైన చర్యల దిశగా ముందుకెళ్తాం. ఇదే సమయంలో ఆడిట్ కోసం మహిళా అధికారి స్థానంలో ఆమె భర్త వెళ్లిన విషయం నా దృష్టికి వచ్చింది. సదరు అధికారిణికి మెమో జారీ చేస్తాం.

**ఇంతకీ ఏం జరిగిందంటే..?**

దుర్శేడ్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో 2021 డిసెంబరు నెలలో సహకారశాఖ తరపున చేపట్టిన ఆడిట్‌లో ఎరువుల నిల్వ విషయంలో పొరపాట్లను గుర్తించారు. భౌతికంగా ఉండాల్సిన నిల్వలతో పోలిస్తే రికార్డుల్లో ఉన్నవాటికీ చాలా వ్యత్యాసమున్నట్లు లెక్క తేల్చారు. ఇలా రూ. 30.88లక్షల రూపాయల నిధుల విషయంలో దుర్వినియోగమయ్యాయనేలా సదరు అధికారులు జిల్లా సహకారశాఖకు నివేదికను ఇచ్చారు. ఇది జరిగిన కొన్నాళ్లకే ఈ సొసైటీ పరిధిలోని ఇరుకుల్ల, ముగ్ధుంపూర్ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న రికార్డులకు మిల్లులకు అందించిన ధాన్యానికి భారీ వ్యత్యాసమున్నట్లు సంఘం సభ్యులు గుర్తించారు. ఈ రెండు కేంద్రాల్లో కలిపి సుమారుగా 1692.80 క్వింటాళ్ల ధాన్యం తప్పుడు గణాంకాలుగా నమోదు చేశారని డైరెక్టర్లు జిల్లా సహకారశాఖ అధికారికి ఫిర్యాదు చేశారు. వీటి విలువ రూ.33.17లక్షలుంటాయనే అంచనాగా పేర్కొన్నారు. ఎరువుల బస్తాల అమ్మకాల్లోనూ రూ.6.94లక్షల మేర గోల్‌మాల్ జరిగియానే ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో సదరు విచారణకు ఆదేశించిన ఉన్నతాధికారులు నివేదిక అందిన తరువాత చర్యలు తీసుకుంటామనేలా వేచిచూస్తున్నారు.

# రహదారి నిర్మించి... వంతెనను విస్మరించి...



వేములవాడ : దక్షిణ కాశీగా పేరొందిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడలోని శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయానికి నిత్యం వేలాది మంది భక్తులు వస్తుంటారు. వీరితోపాటు వాహనదారులు వెళ్లే వేములవాడ పట్టణంలోని మొదటి బైపాస్ రోడ్డులో మురుగు కాలువపై వంతెన నిర్మాణంలో జాప్యం కారణంగా ఇబ్బందులు పడుతున్నారు. మూలవాగు నుంచి జగిత్యాల బస్టాప్ వరకు రహదారి విస్తరణ పనులు పూర్తి చేసిన అధికారులు మధ్యలో కాలువపై వంతెన నిర్మాణం చేపట్టకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వేములవాడ పట్టణంలో ఉన్న ఇరుకు రోడ్లతో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. ఈ కష్టాలను తొలగించే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం రూ.14.5 కోట్లను మంజూరు చేయడంతో మొదటి బైపాస్ రోడ్డు అభివృద్ధి పనులకు ఆరేళ్ల క్రితం శ్రీకారం చుట్టారు. మూలవాగు వంతెన నుంచి పట్టణంలోని జగిత్యాల బస్టాప్ వరకు పనులు చేపట్టారు. జగిత్యాల బస్టాప్ నుంచి మున్నూరు కాపు సత్రం వరకు రహదారి నిర్మించి అక్కడి నుంచి మూలవాగు వంతెన వరకు దాదాపు కిలో మీటరు రహదారి నిర్మాణం మూడేళ్ల క్రితం అసంపూర్తిగా మిగిలిపోయింది. రూ.3.24 కోట్లతో టెండర్లు పిలిచి దీనిని పూర్తి చేసినప్పటికి డీఎస్పీ కార్యాలయం వద్ద కాలువపై వంతెన నిర్మించలేదు. అక్కడ పనులు చేపట్టకపోవడంతో రహదారిలో పెద్ద ఎత్తున గుంతలు పడి అధ్వానంగా తయారై వాహనదారులు, ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. ఇటీవల వర్షాలకు అక్కడి రహదారిలో గుంతలు పెద్దవి కావడంతో ప్రమాదకరంగా మారింది.

**గుంతలతో...**రాజన్న దర్శనానికి వెళ్లే భక్తులు ఈ రహదారి మీదుగానే పార్కింగ్ స్థలానికి చేరుకుంటారు. దీంతో పాటు కొండగట్టు, జగిత్యాల వైపు వెళ్లే వాహనాలు ఈ రహదారి మీదుగానే వెళ్లాల్సి ఉంటుంది. దీంతో అసంపూర్తిగా మిగిలిన రహదారి వద్ద వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోజూ పెద్ద ఎత్తున ఈ మార్గంలో వాహనాల రాకపోకలు సాగుతుంటాయి. మూలవాగు వంతెన నుంచి పట్టణంలోని జగిత్యాల బస్టాప్ వరకు రహదారి విస్తరణ పనులు పూర్తి చేసి మధ్యలో డివైడర్లు ఏర్పాటు చేసినప్పటికి మురుగు కాలువ వద్ద వంతెన నిర్మాణం విస్మరించడంతో వాహనదారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. రాజన్న ఆలయానికి ప్రతి సోమ, శుక్ర, ఆదివారాల్లో భారీగా వచ్చే భక్తులు అసంపూర్తి రహదారి వద్ద గుంతలు, దుమ్ము ధూళితో అవస్థలు పడుతున్నారు. వంతెన నిర్మిస్తే మొదటి బైపాస్‌లో భక్తులు, ప్రజల రాకపోకలకు ఇబ్బందులు తొలగిపోనున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే వంతెన నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

**త్వరలోనే పనులు చేపడతాం – సతీష్, ఏఈ, ఆర్అండ్‌బీ, వేములవాడ**

మొదటి బైపాస్ రోడ్డులో రహదారి విస్తరణ పనులు పూర్తయ్యాయి. రహదారి మధ్యలో డీఎస్పీ కార్యాలయ ప్రాంతంలోని మురుగు కాలువ వద్ద వంతెన నిర్మాణం చేయాల్సి ఉంది. త్వరలోనే పనులు చేపడతాం.

# ఆధునికం.. నిర్వహణ భారం

కరీంనగర్ : నగరంలోని ఎల్‌ఎండీ కాలనీ, ఉజ్వలపార్కు, సప్తగిరికాలనీలో కొత్తగా నిర్మించిన సులభ్‌కాంప్లెక్స్‌లు కొద్ది నెలల పాటు పని చేశాయి. ఈ మూడు చోట్ల నిత్యం రాకపోకలు సాగించే వాహనాలతో రద్దీగా ఉంటుంది. కొద్ది రోజులుగా మూసి ఉంచడంతో ఆ వైపు వచ్చే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రానికి వచ్చే ప్రజలు అత్యవసర సమయాల్లో ఇబ్బందులు పడకుండా ముఖ్యమైన ప్రాంతాల్లో ప్రజా మరుగుదొడ్లు నిర్మించారు. 11 ప్రాంతాల్లో 110 సీట్ల సామర్థ్యంతో రూ.1.50 కోట్లతో వీటిని నిర్మించి అందుబాటులోకి తీసుకొచ్చారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో ఉండగా వీటికి అదనంగా జనాభా లెక్కల ప్రకారం అధునాతన హంగులతో సౌకర్యాలు కల్పించారు. ఎల్‌ఎండీ, ఉజ్వల పార్కు, సప్తగిరికాలనీ, నగరపాలక సంస్థ కార్యాలయంలో ఉన్న టాయిలెట్లు మినహాయించి మిగతా వాటిని ప్రైవేటు ఏజెన్సీకి అప్పగించారు.

**వేతనాలు లేక తాళం** ప్రజా మరుగుదొడ్ల నిర్మాణంలో వేగం చూపిన అధికారులు వాటి నిర్వహణపై శ్రద్ధ చూపడం లేదు. హైదరాబాద్ రోడ్డులోని ఎల్‌ఎండీ, ఉజ్వలపార్కు ఎదురుగా, సప్తగిరికాలనీలో ఉన్నవి నిత్యం మూసి ఉంటున్నాయి. కొద్ది నెలల పాటు నగరపాలక ద్వారా నెలకు కొంత మొత్తం వేతనం ఇచ్చి ఒకరిని నియమించారు. మూడు చోట్ల ఉండగా ఇలాగే పని చేస్తుండగా అధికారులు ఆ వైపు కన్నెత్తి చూడకపోవడం, ప్రతినెలా వేతనం చెల్లించకపోవడంతో ఒకటెండ్రు చోట్ల అక్కడ పని చేస్తున్న వారే తాళాలు వేసినట్లు సమాచారం. అదేవిధంగా రాంనగర్‌లో కొత్తగా నిర్మించిన సులభ్‌కాంప్లెక్స్‌ను ఎవరికీ అప్పగించలేదు. రేపు, మాపు అంటూ జరుపుకుంటూ వస్తున్న అధికారులు రెండు నెలలుగా అలాగే వదిలేయడంతో బయట ఉన్న వస్తువులు ఊడగొడుతున్నారు.

**మూలన పడిన బస్సు**

మహిళల కోసం సంచార బయో టాయిలెట్ బస్సును ప్రారంభించగా అది మూలన పడింది. డ్రైవర్ లేకపోవడంతో, నిర్వహణ గాలికి వదిలేయడంతో ఒక్కొక్కటీగా అందులోని వస్తువులు దెబ్బతింటున్నాయి. టైర్లు, ఇంజిన్ పాడయ్యే అవకాశముంటుందని ఇతర వాహనాల చోదకులు చెబుతున్నారు. మొత్తానికి రూ.లక్షలు ఖర్చు చేసి హడావుడిగా వీటిని కొనుగోలు చేస్తుండగా ఆ తర్వాత పట్టించుకోకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**పట్టించుకోని వైనం**

కొత్తగా నిర్మించిన మరుగుదొడ్ల నిర్వహణ విషయంలో జాప్యం వస్తుండటంతోనే సమస్యలు వస్తున్నాయి. గతేడాది స్వశక్తి సంఘాల్లోని సభ్యులకు అప్పగించేందుకు అప్పటి కమిషనర్ దరఖాస్తులు ఆహ్వానించారు.

# నాణ్యత స్వల్పం.. ధరలు అధికం

ఖమ్మం : ముదిగొండ మండలం వల్లభి గ్రామానికి చెందిన ఓ యువకుడు హైదరాబాద్ వెళ్లేందుకు ఇటీవల ఖమ్మం బస్‌స్టేషన్‌కు చేరుకున్నాడు. స్టేషన్‌లోని దుకాణంలో ఓ ప్రముఖ కంపెనీ మంచినీటి సీసా అడగ్గా దుకాణదారుడు మాత్రం అదే పేరుతో కొంత తేడా ఉన్న వాటర్ బాటిల్ ఇచ్చాడు. డబ్బులు మాత్రం రూ.30 అడిగాడు. దీంతో బయటకు వచ్చి వేరే దుకాణంలో కంపెనీ లీటరు వాటర్ బాటిల్‌ను రూ.20 తీసుకున్నాడు.

..ఇలాంటి ఉదాహరణలు ఉమ్మడి జిల్లాలోని ప్రయాణికుల ప్రాంగణాల్లో నిత్యకృత్యమవుతున్నాయి. దూరప్రయాణాలు సాగించే వారు, పిల్లాపాపలతో వచ్చే ప్రయాణికులు బస్టాండ్లలోని నీళ్ల సీసాలు, ఇతర ఆహార పదార్థాలను కొనుగోలు చేస్తున్నారు. బయటికి వెళ్లలేక అక్కడే తమకు అవసరమైన తినుబండారాలు తీసుకుంటున్నారు. కానీ దీన్ని అదునుగా భావించిన దుకాణదారులు నాణ్యతలేని ఆహార పదార్థాలు అంటగడుతూ అధిక ధరలతో వారి జేబులకు చిల్లులు పెడుతున్నారు. మరో వైపు ప్రయాణికుల ఆరోగ్యానికి హానికరంగానూ తయారవుతోంది. పర్యవేక్షించే వారే లేకపోవడంతో పలు బస్టాండ్లలో వారి వ్యాపారం దర్జాగా సాగుతోంది.

**పర్యవేక్షణ కరవు**

ఖమ్మం ప్రయాణ ప్రాంగణంలో పదికి పైగా దుకాణాలు ఏర్పాటు చేశారు. వాటిలో విక్రయించే తినుబండారాల నాణ్యత విషయంలో



విమర్శలు వినిపిస్తున్నాయి. ఆహార తనిఖీ అధికారులూ పరిశీలించిన దాఖలాలు లేవు. దీంతో వ్యాపారులను ప్రశ్నించే వారే కరవయ్యారు. ఆర్టీసీ అధికారులూ వీటిపై దృష్టిసారించకపోవడం గమనార్హం. నిత్యం వేలాది మంది వచ్చిపోయే ఈ ప్రాంగణంలో ప్రయాణికుల ఆరోగ్యం గురించి ఎవరూ పట్టించుకోకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది. ఉమ్మడి జిల్లాలో ఇలా..పలు బస్టాండ్లలో కంపెనీ వాటర్ బాటిల్స్ లభిస్తున్నా.. ఎక్కువ ప్రాంతాల్లో రూ.5 అదనంగా తీసుకుంటున్నారు. ఇలాంటి పరిస్థితి మధిర, సత్తుపల్లి, వైరాల్లో ఉంది. ఇక తినుబండారాలు, ఆహార పదార్థాల నాణ్యత అంతంత మాత్రమే ఉంటోంది. సత్తుపల్లి, మధిర, వైరాల్లో క్యాంటీన్ సౌకర్యం లేదు. జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో ఆహార పదార్థాల నాణ్యత అంతంత మాత్రమే ఉంటోంది. భద్రాచలంలో తినుబండారాల ప్యాకెట్లపై యజమానులు చెప్పిందే ధర.

**నాసిరకం తినుబండారాలు**

ఖమ్మం ప్రయాణప్రాంగణంలోని దుకాణాల్లో కొన్ని రకాల వస్తువులపై నిర్వాహకులు అధిక ధరలను వసూలు చేస్తున్నారు. తినుబండారాల ప్యాకెట్లపై అది తయారు చేసిన తేదీ ముద్రించాల్సి ఉండగా, అవి కనిపించడం లేదు. కానీ తయారు చేసిన తేదీ నుంచి 20రోజుల్లోపు ఉపయోగించాలని రాసి ఉంటోంది. బ్రాండెడ్‌కు బదులుగా నాసిరకమే ఎక్కువగా కన్పిస్తున్నాయి. మంచినీళ్ల సీసాల విషయంలోనూ ఎక్కడా కనిపించని కంపెనీల బ్రాండ్లు ఇక్కడ కనిపిస్తాయి. బహిరంగ విపణిలో బ్రాండెడ్ కంపెనీలకు చెందిన లీటరు నీళ్లసీసా ధర రూ.20 ఉండగా, ఇక్కడివి మాత్రం రూ.25, రూ.30 వరకు ఉంటున్నాయి. ఇదేమని ఎవరైనా ప్రశ్నిస్తే ఎమ్మార్పీ అంతే ఉందని చెబుతున్నారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికులు తప్పనిసరై వాటిని ఆ ధరలు చెల్లించి కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఇక క్యాంటీన్‌లో అల్పాహారానికి అధిక ధరలు వసూలు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు.

రీజియన్‌లోని బస్టాండ్లలో ప్రయాణికులకు విక్రయించే తినుబండారాలు, ఆహార పదార్థాలు, మంచినీళ్ల విషయంలో నాణ్యత ఎంతో ముఖ్యం. అటువంటి విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదు. వాటిపై దృష్టిసారిస్తాం.ప్రభులత, ఆర్ఎం, టీఎస్ఆర్టీసీ ఖమ్మం రీజియన్

# ఏకరూప దుస్తులు చకచకా

ఖమ్మం : జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు అందించే ఏకరూప దుస్తులను కుట్టేందుకు మహిళా సంఘాలను ఎంపిక చేశారు. పాఠశాలలు ప్రారంభమై రెండు నెలలు గడుస్తుండటంతో త్వరితగతిన అందించేందుకు సిద్ధం చేస్తున్నారు. ఇప్పటి వరకు జిల్లాలో 90.50శాతం ఏకరూప దుస్తులు సిద్ధమయ్యాయి. వాటిలో 30శాతం ఇప్పటికే పాఠశాలలకు చేరాయి.

**12 మండలాల్లో ఎస్‌హెచ్‌జీలకు అప్పగింత**

ఒక జత దుస్తుల కుట్టుకూలి రూ.50గా నిర్ణయించారు. కానీ ఇంత తక్కువ ధరకు దుస్తులు కుట్టేందుకు తొలుత మహిళా సంఘాల సభ్యులు సుముఖత వ్యక్తం చేయలేదు. ఈ పరిస్థితిలో అధికారులు స్వయంగా



మాట్లాడి వారిని ఒప్పించారు. దీంతో జిల్లాలోని 12 మండలాల్లో ఉన్న మహిళా సంఘాల సభ్యులు ఏకరూప దుస్తులను కుట్టేందుకు ముందుకు వచ్చారు. సభ్యులు వీటిని వేగంగా సిద్ధం చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా 54,803 జతల ఏకరూప దుస్తులను తయారు చేసేందుకు మహిళా సంఘాల సభ్యులకు బాధ్యతలు అప్పగించగా, వాటిలో 49,597 జతలు తయారయ్యాయి. మిగిలిన 5206 జతలు సిద్ధం చేస్తున్నారు. వీటిలో ఇప్పటికే 18,884 జతలు పాఠశాలకు చేర్చారు. ఇందుకోసం సెర్ప్ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ విద్యాశాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ గడువులోగా అందించేందుకు కృషి చేస్తున్నారు.

ఏకరూప దుస్తులను మహిళా సంఘాల సభ్యులు సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే 90శాతానికి పైగా కుట్టించాం. వాటిని పాఠశాలలకు పంపుతున్నారు. మిగిలిన కొద్దిమొత్తాన్ని వీలైనన్ని తక్కువ రోజుల్లోనే పూర్తిచేసి అందిస్తాం. ఎం.విద్యాచందన, డీఆర్డీవో, ఖమ్మం

## ప్రసవాల్లో కోతలే అధికం

కరీంనగర్ : ప్రస్తుతం జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో జరుగుతున్న ప్రసవాల్లో అధికంగా శస్త్రచికిత్సలే ఉంటున్నాయి. సాధారణ ప్రసవాలను పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం కొన్ని నెలల కిందట సూచించడంతో సర్కారు దవాఖానాలో మాత్రం మార్పు కనిపిస్తోంది. ప్రైవేటులో అయితే పరిస్థితి దారుణంగా ఉంది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పులు పెంచడంతోపాటు ప్రైవేటులో కోతలు తగ్గించేలా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక కార్యాచరణ రూపొందించింది. జిల్లా అధికారి లలిత క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ వైద్యులకు అవగాహన కల్పిస్తున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పరిస్థితి..

జిల్లాలో 16 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉండగా, గంగాధర ఆసుపత్రిలోనే ఎక్కువ ప్రసవాలు జరుగుతున్నాయి. ఆ తర్వాత చొప్పదండి, తిమ్మాపూర్, కొత్తపల్లి ఉన్నాయి. ఏడు దవాఖానాల్లో 24 గంటలు వైద్యం అందుబాటులో ఉంటున్నందున, వీటిలో కాన్పుల సంఖ్యను రెట్టింపు చేసేలా చర్యలు చేపడుతున్నారు.

శస్త్రచికిత్సలు జరగకుండా...సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలని ప్రభుత్వం అధికారులకు సూచించింది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో గత అయిదు నెలల్లో 65 శాతం సాధారణ, 35 శాతం శస్త్రచికిత్స కాన్పులు జరిగాయి. ప్రైవేట్ ఆసుపత్రుల్లో అయితే పరిస్థితి దారుణంగా ఉంది. 17 శాతం సాధారణ, 83 శాతం కోతలు ఉన్నాయి. ప్రైవేటు దవాఖానాల్లో 65 శాతం సాధారణ కాన్పులు జరిగేలా చూడాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అందుకు తగ్గట్లుగా జిల్లా



అధికారులు దృష్టి సారించాల్సి ఉంది.

70 శాతానికి పెంచేలా..

కరీంనగర్ జిల్లాలో గత మూడు నెలల్లో 55 శాతం ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే జరిగినట్లు ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. ఈ సంఖ్యను 70 శాతానికి పెంచాలని అధికారులు లక్ష్యం నిర్దేశించుకున్నారు. ప్రసవానంతరం గర్భిణులకు ప్రభుత్వం కేసీఆర్ కిట్లు, పోషకాహార కిట్లను అందజేస్తోంది. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వైద్యాధికారి, ఏఎన్ఎం, ఆశాకార్యకర్తలు, ఇతర వైద్య సిబ్బందిని ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేస్తోంది. ప్రసవ తేదీకి దగ్గరగా ఉన్న గర్భిణులతో మాట్లాడి వారిని సర్కారు ఆసుపత్రుల్లో చేర్పించే బాధ్యతను మండల స్థాయి వైద్యులకు అప్పగించారు.

ప్రత్యేక దృష్టి సారించాం ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలను 70 శాతం పెంచుతాం. సాధారణ ప్రసవాలపై కూడా ప్రత్యేక దృష్టి సారించాం. శస్త్రచికిత్సలు తగ్గించేవిధంగా ప్రైవేటు దవాఖానాలపైనా దృష్టి సారించాం. ఇందుకు జిల్లా స్థాయిలో ప్రత్యేక కార్యాచరణ రూపొందించాం. క్షేత్రస్థాయిలో అవగాహన కల్పిస్తున్నాం.డాక్టర్ లలితాదేవి, జిల్లా వైద్యాధికారి

## సరకుల కొరత... కార్మికుల వెత

గోదావరిఖని : సింగరేణి సూపర్‌బజార్‌లలో గత కొంత కాలంగా సరకుల కొరత ఏర్పడింది. కార్మిక కుటుంబాలు నిత్యావసర వస్తువుల కొనుగోలు కోసం ఏర్పాటు చేసిన సూపర్‌బజార్‌లలో ఇటీవలి కాలంలో సరకులతో పాటు కాస్మొటిక్ వస్తువులు అందుబాటులో లేకుండా పోయాయని పలువురు వాపోతున్నారు. సామగ్రి కొనుగోలు చేసేందుకు సూపర్‌బజార్‌లకు వెళ్తున్న కార్మికులు అక్కడ ఏ వస్తువూ లేకపోవడంతో ప్రైవేటు దుకాణాల్లో కొనుగోలు చేయాల్సి వస్తుంది. కార్మికుల సౌకర్యం కోసం సింగరేణి యాజమాన్యం అన్ని ప్రాంతాల్లో కోఆపరేటివ్ సొసైటీ కింద సూపర్‌బజార్‌లను ఏర్పాటు చేసింది. సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వీటిలో సరకులు కొనుగోలు చేసి నిల్వచేస్తూ కార్మిక కుటుంబాలకు విక్రయిస్తుంటారు. సుమారు 40 ఏళ్లుగా సింగరేణి వ్యాప్తంగా ప్రతి డివిజన్‌కు ఒక సూపర్‌బజార్‌ను యాజమాన్యం ఏర్పాటు చేసింది. ఇందులో నిత్యావసర వస్తువులతో పాటు కాస్మొటిక్స్, ఎలక్ట్రానిక్ పరికరాలు, దుస్తులతో పాటు ప్రతి ఒక్క వస్తువు అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేసింది. ఇటీవలి కాలంలో నిత్యావసర వస్తువులు అందుబాటులో ఉండటం లేదు. వివిధ కొనుగోళ్ల కోసం వచ్చిన కార్మికులు వెనుదిరిగి వెళుతున్నారు.

కొనుగోలు తగ్గించిన సింగరేణి

సూపర్‌బజార్‌ల ద్వారా విక్రయించేందుకు సరకుల కొనుగోలును సింగరేణి తగ్గించింది. ఇటీవల నెలకొన్న పరిణామాల నేపథ్యంలో ఒకటి రెండు కంపెనీల నుంచి మాత్రమే కొనుగోలు చేస్తుంది. దీంతో సరిపడా సరకులు అందుబాటులో ఉండటం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ డివిజన్‌లోని సూపర్‌బజార్‌లో భారీ అవినీతి చోటు చేసుకుంది. అందులో పనిచేసే సిబ్బంది సరకులు విక్రయించగా వచ్చిన డబ్బులను సంస్థలకు అప్పగించలేదు. అదే విధంగా వంటగ్యాస్ బిల్లులు కూడా సక్రమంగా కంపెనీకి జమచేయలేదు. ఆడిట్ తనిఖీలో రూ.కోటి లోటు తేలడంతో విజిలెన్సు విచారణ అనంతరం నలుగురు సిబ్బందిపై పోలీసు కేసు నమోదు చేయించారు. దీంతో పాటు చిన్న చిన్న కంపెనీల నుంచి కొనుగోలు చేసిన వస్తువులపై ఆయా కంపెనీలు జీఎస్టీ చెల్లించలేదు. ఈ మేరకు సింగరేణికి నోటీసులు జారీ అయ్యాయి. వస్తువులు కొనుగోలు చేసిన కంపెనీలు రూ.37 లక్షల వరకు జీఎస్టీ చెల్లించలేదని సింగరేణికి నోటీసులు అందాయి. దీంతో ఆ కంపెనీల జీఎస్టీని సింగరేణి చెల్లించాల్సి వచ్చింది. అనంతరం ఆయా కంపెనీల వద్ద సరకులు తీసుకొని అతి కష్టం మీద చెల్లించిన పన్నును తేర్చుకుంది. ఆయా పరిణామాలతో చిన్న చిన్న సంస్థల వద్ద సరకులు కొనుగోలు చేయవద్దని నిర్ణయించింది. 10 నుంచి 15 కంపెనీల వద్ద సరకులు కొనుగోలు చేసే సింగరేణి ప్రస్తుతం విపణిలో పేరున్న ఒకటి రెండు పెద్ద కంపెనీల నుంచి మాత్రమే సామగ్రి తీసుకుంటుంది. ఈ కారణంగా బియ్యంతో పాటు పప్పులు, నూనెలు, పౌడర్‌లు, సబ్బులు, స్నాక్స్, ఎలక్ట్రానిక్ వస్తువులు అందుబాటులో లేకుండా పోయాయని కార్మికుల కుటుంబీకులు ఆరోపిస్తున్నారు.

అరువుపై విక్రయాలు..సింగరేణి సూపర్‌బజార్‌లలో కార్మికులకు అరువుపై సరకులు సరఫరా చేసే అవకాశం ఉండటంతో చాలా మంది ఉద్యోగులు వీటిపైనే ఆధారపడి కొనుగోలు చేసే వారు. గృహ అవసరాలకు తీసుకునే వస్తువులపై ప్రతి నెల వారి వేతనాల నుంచి వసూలు చేసుకునే వెసులుబాటు ఉంది. దీంతో సింగరేణి సూపర్‌బజార్‌లు కూడా ఆర్థికంగా బలోపేతమయ్యాయి. కార్మికులు తమకు అవసరమైన నిత్యావసర వస్తువులు, ఎలక్ట్రానిక్ వస్తువులు అరువుపై కొనుగోలు చేసే వారు. నెల జీతంలోంచి వాయిదాల పద్ధతిలో వసూలు చేసుకునే సింగరేణి సూపర్‌బజార్‌ల నిండా వస్తువులు ఏర్పాటు చేసేది. ఇటీవలి కాలంలో నిత్యావసర వస్తువులు లేక ఖాళీగా కనిపించడంతో కార్మికులకు ఇక్కట్లు తప్పడం లేదు.

క్యాంటీన్‌లకు సరిపడా మాత్రమే..

ప్రస్తుతం సింగరేణి గనులు, విభాగాలపై నిర్వహించే క్యాంటీన్‌లకు అవసరమైన సరకులు మాత్రమే అందుబాటులో ఉంటున్నాయి. ఉద్యోగులకు అల్పాహారంతో పాటు టీ, ఇతర ఆహార పదార్థాలు సబ్సిడీ ధరలకు క్యాంటీన్‌ల ద్వారా సరఫరా చేస్తుంటారు. క్యాంటీన్‌లలో తయారు చేసే పిండివంటలు, అల్పాహారానికి అవసరమైన వస్తువులను గనులు, విభాగాలపై నిర్వహించే క్యాంటీన్‌లకు మాత్రమే అందిస్తున్నారు. వీటికి తప్ప మిగతా కార్మికుల అవసరాలకు సరకులు అందుబాటులో ఉండటం లేదు.ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం– ప్రకాశరావు, డీఎం, సింగరేణి సూపర్‌బజార్, గోదావరిఖనిప్రస్తుతం సూపర్‌బజార్‌లలో సరకుల లభ్యత తగ్గిన మాట వాస్తవమే. కొన్ని సాంకేతిక కారణాల వల్ల పై నుంచి తగ్గించారు. ఆయా అంశాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. కార్మిక కుటుంబాలకు సరిపడా పంపించాలని కోరాము. నిల్వలు ఉన్నంత మేరకు కార్మికులకు అందిస్తున్నాం.

# చెరువులు మాయం



జగిత్యాల : కొందరు స్థిరాస్తి వ్యాపారులు చెరువులను ఆక్రమించి ప్లాట్లుగా విభజించి సొమ్ము చేసుకుంటున్నారు. జగిత్యాల పట్టణానికి సమీపంలో ఉన్న చెరువుల ఎఫ్‌టీఎల్ పరిధి దాటి మట్టిని నింపి కబ్జా చేస్తున్నారు. దీంతో మత్స్యకారులు వీధిన పడే పరిస్థితి నెలకొనగా అన్నదాతలకు సాగునీటి పరిస్థితి దయనీయంగా మారే అవకాశం ఉంది. ఇంత జరుగుతున్నా ఎఫ్‌టీఎల్ పరిధి గుర్తించకపోవటం అధికారుల నిర్లక్ష్యానికి అద్దంపడుతోంది.ఎక్కడా లేని విధంగా పట్టణం చుట్టూ చెరువులు విస్తరించి ఉన్నాయి. చెరువుల్లో నిండుగా నీరుంటే భూగర్భ జలాలు పెరిగి అన్నదాతలకు ఆసరాగా ఉంటుంది. దీంతోపాటు మత్స్యకారులకు ఉపాధి లభిస్తుంది. పట్టణం సమీపంలో మోతె చెరువు, తుమ్మలకుంట, ముప్పాల చెరువు, కండ్లపల్లి చెరువు, లింగం చెరువులున్నాయి. భూముల ధరలు పెరగడంతో చెరువు పై భాగాన ఉన్న ఎఫ్‌టీఎల్ పరిధిలో మట్టిని నింపి ప్లాట్లు చేస్తున్నారు. ఇందులో అత్యధికంగా మోతె చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఇప్పటికే అనేక నిర్మాణాలు పూర్తి చేశారు. అతిపెద్దగా ఉన్న మోతె చెరువును చిన్న కుంటగా మార్చారు. దాదాపు 20 ఎకరాలకుపైగా కబ్జా అయినట్లు మత్స్యకారులు తెలిపారు. తుమ్మల కుంట ఆనవాళ్లు లేకుండా నిర్మాణాలు చేపట్టారు. దాదాపు 15 ఎకరాలకుపైగా కబ్జాకు పాల్పడ్డారు. తిమ్మాపూర్–తిప్పన్నపేట శివారులో ఉన్న ముప్పాల చెరువు పరిస్థితి అదే విధంగా పై భాగాన మట్టిని నింపుతున్నారు. ఈ చెరువు దాదాపు 30 నుంచి 40 ఎకరాలకుపైగా కబ్జా అయినట్లు తెలుస్తోంది. కండపల్లి చెరువు పైభాగాన కూడా మట్టిని నింపి నిర్మాణాలు చేపట్టారు. చెరువు కబ్జాలపై మోతె చెరువు వద్ద గంగపుత్రులు ఆందోళన నిర్వహించారు. అయిదు రోజుల కిందట తిమ్మాపూర్ శివారులో చెరువు శిఖం భూమిలో మట్టిని నింపుతుండగా తహసీల్దారు నవీన్ అడ్డుకున్నారు. వేసవిలో చెరువులో నీళ్లు తగ్గడంతో మట్టిని నింపి అందినకాడికి భూమిని కబ్జా చేశారు. రాజకీయ నాయకుల అండదండలు ఉండడంతో అధికారులు సైతం చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నీటిపారుదల శాఖ అధికారులు కబ్జాలను అడ్డుకోకపోతే చెరువులు నామరూపాల్లేకుండా పోతాయని మత్స్యకారులు, రైతులు వాపోతున్నారు.

ఎఫ్‌టీఎల్ ఏర్పాటుపై నిర్లక్ష్యం?

అన్ని చెరువుల వద్ద నీటి లెవల్ హద్దులు ఏర్పాటు చేయాలని ఎన్నో ఏళ్లుగా కోరుతున్నారు. ప్రతి మండల పరిషత్తు సర్వసభ్య సమావేశాల్లో సభ్యులు చెరువులను కాపాడాలని ఆందోళన చేస్తున్నారు. చేస్తాం, చూస్తామని అధికారులు పేర్కొనటమే తప్ప ఎఫ్‌టీఎల్ హద్దులు మాత్రం ఏర్పాటు చేయటం లేదు. నీటిపారుదలశాఖ నిర్లక్ష్యం వదిలి అన్ని చెరువుల ఎఫ్‌టీఎల్ హద్దులను ఏర్పాటు చేయపోతే పట్టణ సమీపంలోనే గాక, గ్రామీణ ప్రాంత చెరువులను కబ్జా చేస్తారని రైతులు పేర్కొంటున్నారు.వందల కుటుంబాలు వీధినపడతాయి

– జుంబార్తి శంకర్, గంగపుత్ర సంఘం, జిల్లా ప్రధాన కార్యదర్శి

జగిత్యాల పట్టణ సమీపంలో చెరువులు ఉండటంతో వాటిపై 1500 మంది కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నాయి. అంతేగాక పంటల సాగుకు నీరందిస్తున్నాయి. వాటిని కాపాడాలని అధికారుల చుట్టూ తిరుతున్నా నిర్లక్ష్యం వీడటంలేదు. ఎఫ్‌టీఎల్ హద్దులు ఏర్పాటు చేసి కబ్జాకు పాల్పడ్డ భూమిని చెరువుల్లో కలపాలి. అధికారులు పట్టించుకోకపోతే మేమే ఉద్యమిస్తాం. ప్రజాప్రతినిధులు కూడా స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

# నిర్వహణకు నీళ్లొదిలారు!



సిరిసిల్ల : జిల్లాలోని చిన్న, మధ్య తరహా జలాశయాల నుంచి వానాకాలంలో చివరి ఆయకట్టుకు నీరందడం గగనంగా మారింది. వేసవిలో కాలువల మరమ్మతులు పూర్తయితే ప్రయోజనం ఉండేది. ఎగువమానేరు, సింగసముద్రం, మూల, నక్కవాగు జలాశయాలతోపాటు జిల్లాలో 666 గొలుసుకట్టు చెరువులున్నాయి. వీటి కింద సుమారు 80 వేల ఎకరాల ఆయకట్టు ఉంది. అయితే వీటిలోకి పలు ప్యాకేజీల ద్వారా నేరుగా నీరు వచ్చి చేరుతుంది. అయితే ప్రధాన కాల్వలు, డిస్ట్రిబ్యూటరీలు అధ్వానంగా ఉండటంతో ఆ నీరు కొన్ని ప్రాంతాలకే పరిమితమవుతుంది. కొన్నేళ్లుగా వీటి నిర్వహణ లేక పిచ్చి మొక్కలు, పూడికతో నిండిపోయాయి. దీంతో నీళ్లు నిదానంగా పారే అవకాశం లేకుండా పోయింది.

వరద నీరు వృథా వీర్నపల్లి మండలం గర్జనపల్లి అటవీ ప్రాంతం నుంచి వచ్చే వరద వట్టివాగులోకి చేరుతుంది. ఈ వాగుపై వన్‌పల్లి వద్ద అడ్డుకట్ట నిర్మించడంతో దాని తూము నుంచి రామలక్ష్మణకుంటలోకి వరద వెళ్తుంది. ఇదే వాగుపై దిగువన సీతారాంనాయక్ తండా ప్రాంతంలో మరో అడ్డుకట్టతో పాత చెరువులోకి నీరు మళ్లించాలి. వీటి దిగువన ఉన్న సంగెం చెరువు, ఈదుల చెరువులను మరమ్మతు చేయాలి. అడ్డుకట్టలు, తూముల నిర్మాణంతోపాటు ఆయకట్టుకు నీరందిస్తూనే గొలుసుకట్టు చెరువులను నింపేలా మరమ్మతులకు గతేడాది రూ.1.11 కోట్లు మంజూరయ్యాయి. పనులు చేసేందుకు ఎవరూ ముందుకు రాలేదు. ఈ రెండు చెరువుల కింద సుమారు 560 ఎకరాల ఆయకట్టు ఉంది. రెండేళ్లుగా వరద నీటిని ఒడిసిపట్టలేని పరిస్థితి.

చెరువుల కింద బోరుబావులు

కోనరావుపేట మండలం మూలవాగు జలాశయం కుడి ప్రధాన కాల్వ కింద 2,500 ఎకరాల ఆయకట్టు ఉంది. దీనికింద మైనర్ కాల్వలు, డిస్ట్రిబ్యూటరీలు నిర్వహణ లేక అస్తవ్యస్తంగా ఉన్నాయి. తంగళ్లపల్లి మండలం నక్కవాగు జలాశయం కింద ఎనిమిది గొలుసుకట్టు చెరువులున్నాయి. దీనిలో జిల్లెల్లలోని పెద్దచెరువు మరమ్మతులకు రూ.90.50 లక్షలు మంజూరైనా పనులు అసంపూర్తి దశలో ఉన్నాయి. సింగసముద్రం జలాశయం కింద ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్, ఎల్లారెడ్డిపేట, నారాయణపూర్, సర్వాయిపల్లి, కోరుట్లపేట గ్రామాల్లోని సుమారు 2,230 ఎకరాల ఆయకట్టు ఉంది. చందుర్తి మండలం ఆశిరెడ్డిపల్లి, బండపల్లి చెరువుల కింద ఇదే పరిస్థితి. వీటి కింద ప్రధాన కాల్వలు, తూముల నిర్వహణ లేదు. కొన్ని చోట్ల ఆక్రమణలకు గురయ్యాయి. నీరు వదిలిన ప్రతిసారి చాలా చోట్ల వృథాగా పోతుంది.

డిస్ట్రిబ్యూటరీల వ్యవస్థ అధ్వానం

గంభీరావుపేటలోని ఎగువమానేరు జలాశయానికి కుడి, ఎడమ ప్రధాన కాల్వలున్నాయి. వీటి కింద సుమారు 40 వేల ఎకరాలకు సాగునీరందుతుంది. కాలువల్లో పూడిక పేరుకుపోవడం, డిస్ట్రిబ్యూటరీ వ్యవస్థ నిర్వహణ లేక అధ్వానంగా మారింది. జలాశయాన్ని రూ.48 కోట్లతో ఆధునికీకరించేందుకు రెండేళ్ల క్రితమే ప్రణాళికలు చేశారు. జలాశయంలో నీరు పూర్తి సామర్థ్యంతో ఉండటం వల్ల అవి ప్రతిపాదన దశలోనే ఉన్నాయి. కాగా చెరువుల్లోకి నీరు వెళ్లే ప్రధాన కాల్వల మరమ్మతులకు రూ.27.80 లక్షలు మంజూరైనా పనులు ప్రారంభ దశలోనే ఉన్నాయి.

బోరుతోనే నీరు

మూలవాగు జలాశయం కుడి ప్రధాన కాల్వ పక్కనే నాకు రెండున్నరెకరాలు ఉంది. కాల్వల నిర్వహణ ఊసేలేదు. ఏటా వరి నారుకు సిద్ధం చేసుకోవడం, తర్వాత పంటకు సమయానికి నీరందక ఇబ్బందులు పడుతున్నా. చేసేదిలేక ఏడాది క్రితం రూ.2 లక్షలతో బోరుబావి, మోటారు ఏర్పాటు చేసుకున్నాను. సాగు సమయానికి నీటికి ఇబ్బంది లేదు.

దాసరి పుట్టయ్య, నిమ్మపల్లి

కాల్వ తవ్వించాలి

సింగసముద్రంలో పుష్కలంగా నీరున్నా దానికింద ఎల్లారెడ్డిపేటలోని చాలా పంట భూములకు నీరందని పరిస్థితి ఉంది. సింగసముద్రం ప్రధాన కాల్వ నుంచి ఎల్లారెడ్డిపేటలోని నీరందని ప్రాంతాలకు కాల్వలు తవ్వించాలి. దీంతో పంటల సాగుకు ఇబ్బందులు ఉండవు.

పయ్యావుల రాజు, ఎల్లారెడ్డిపేట

ప్రతిపాదనలు పంపాం

జిల్లాలోని చెరువుల తూముల మరమ్మతు, ఫీడర్ ఛానళ్లలో పూడికతీత తదితర పనులకు రెండు విడతలుగా రూ.60 లక్షలతో ప్రతిపాదనలు పంపాం. వీటితోపాటు ఎగువమానేరు జలాశయం రూ.48 కోట్లతో మరమ్మతులకు ప్రణాళికలు చేశాం. ఏడాది పొడవునా నీరు ఉండటంతో జలాశయం కుడి, ఎడమ ప్రధాన తూముల మరమ్మతులు వీలు కావడం లేదు. దిగువన కాల్వలు, డిస్ట్రిబ్యూటరీలో నీరు ఆయకట్టుకు సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకుంటున్నాం.అమరేందర్‌రెడ్డి, ఈఈ, జలవనరులశాఖ

## నాడు పొలాలు.. నేడు ఆధ్యాత్మిక ప్రాంగణాలు

నల్గొండ: అయిదేళ్ల క్రితం వృథాగా పడిఉన్న రాళ్ల గుట్ట.. చుట్టూ పొలాలు.. జనసంచారం లేని నాటి ప్రాంతమది. ఇప్పుడేమో ఆ రాళ్ల గుట్ట దేశ, విదేశీ అధినేతల విడిది ప్రాంగణంగా, పొలాలు ఆలయ వనరుల సముదాయాలతో కూడిన సరికొత్త ఆధ్యాత్మిక వాడగా.. భక్తజన కేంద్రంగా మారింది. ఊహకందని ఈ నవ నిర్మాణాలు మరెక్కడో కాదు.. యాదాద్రి మహా దివ్య పుణ్యక్షేత్రంలోనే. పంచనారసింహుల కొండ కింద ఉత్తరాన కొనుగోలు చేసిన సదరు స్థలాల్లో వైటీడీఏ క్షేత్రాభివృద్ధి కోసం వివిధ కట్టడాలకు 2018 మార్చి 29న శ్రీకారం చుట్టింది. సుమారు 85 ఎకరాల్లో విశాల రహదారులు, భక్తులు తమ మొక్కులు తీర్చుకునే లక్ష్మీపుష్కరిణి, శ్రీస్వామి కల్యాణం, దీక్షా పరుల మండపం, శ్రీ సత్యనారాయణస్వామి వ్రత మండపంతో పాటు ఆర్టీసీ బస్‌స్టేషన్ నిర్మించారు. నిత్యాన్న ప్రసాద భవనం,



కొండపైకి భక్తులకు రవాణా సౌలభ్యానికి ప్రత్యేక ఆలయ ప్రయాణ ప్రాంగణం పనులు పూర్తి కావొచ్చాయని సంబంధిత అధికారులు చెబుతున్నారు. 13.26 ఎకరాల గుట్టపై దేశ, విదేశీ ప్రముఖుల బస కోసం ప్రత్యేక ప్రణాళిక ఆధారంగా ప్రెసిడెన్షియల్ సూట్లు నిర్మించారు. అదే ప్రాంతంలో సరికొత్తగా కన్వెన్షన్ నిర్మించేందుకు వైటీడీఏ నిర్ణయించింది. సుమారు 100 మందికి సరిపడా మీటింగ్, ఫంక్షన్ నిర్వహణకు సదరు కన్వెన్షన్ నిర్మితం కానుంది. గండి చెరువు సుందరీకరణ పనులు కొనసాగుతున్న విషయం తెలిసిందే. పచ్చదంతోపాటు చెరువును చూడ ముచ్చటగా తీర్చిదిద్ది తెప్పోత్సవ నిర్వహణకు ప్రత్యేక ప్రణాళిక ద్వారా పనులు వేగవంతం చేశారు.

## ఇక సర్కారు వారి మిల్లులు..!

నల్గొండ: ధాన్యం క్రయవిక్రయాల్లో రైతుల ఇక్కట్లు, మిల్లింగ్ కష్టాలను తీర్చడానికి ప్రభుత్వ రంగంలో భారీ రైస్‌మిల్లులను ఏర్పాటు చేయాలని నిర్ణయించిన సర్కారు, తొలి దశలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆరు మిల్లులను ఏర్పాటు చేయడానికి సూత్రప్రాయంగా అంగీకరించినట్లు సంబంధిత వర్గాల ద్వారా తెలిసింది. ఆసియాలోనే అతి ఎక్కువగా రైస్‌మిల్లులున్న ప్రాంతంగా ఖ్యాతిగాంచిన మిర్యాలగూడలోనే వీటి ఏర్పాటుపై సాధ్యాసాధ్యాలను అధికారులు పరిశీలిస్తున్నట్లు సమాచారం. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఉమ్మడి జిల్లాలో జిల్లాకు ఒకటి చొప్పున ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌లను నెలకొల్పడానికి సుముఖంగా ఉండటంతో ఆ ప్రాంతంలో అందుబాటులో ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు స్థలాలను అధికారులు త్వరలోనే పరిశీలించనున్నారు. తాజాగా ముగిసిన యాసంగి సీజన్‌లో రాష్ట్రం మొత్తం 65 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించగా.. అందులో ఉమ్మడి జిల్లా నుంచే 15 లక్షల టన్నులను సేకరించడం గమనార్హం. రాష్ట్రంలో నాలుగింట ఒకవంతు ధాన్యం ఉమ్మడి జిల్లా నుంచే ఉత్పత్తి అవుతుండటంతో ప్రభుత్వరంగంలో ఏర్పాటు చేసే మిల్లుల వల్ల అన్నదాతలకు ప్రత్యక్షంగా లాభం చేకూరనుంది. మరోవైపు సీజన్‌కు ఉమ్మడి జిల్లాలో 30 నుంచి 35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తోంది. ఇందులో సగం సన్నరకాలు కాగా..వాటిని ప్రైవేటు వ్యాపారులు కొనుగోలు చేసి నేరుగా మిల్లులకే పంపుతున్నారు. మిగితాది మద్దతు ధరకు కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రభుత్వం సేకరిస్తోంది. అయితే మిల్లింగ్ సామర్థ్యం మాత్రం 50 లక్షల మెట్రిక్ టన్నుల వరకే ఉంటోంది. దీంతో ఏటా 20 నుంచి 25 లక్షల టన్నుల ధాన్యం ఇతర ప్రాంతాల్లో మర ఆడించాల్సి వస్తోంది. రాష్ట్రంలోనే ఎక్కువ మిల్లులున్న ప్రాంతంలోనే ఈ కష్టాలుంటే రాష్ట్ర వ్యాప్తంగా పరిస్థితి మరీ ఘోరంగా మారుతోంది. దీంతో మిల్లర్లు ప్రభుత్వానికి ఇవ్వాల్సిన సీఎంఆర్ బియ్యాన్ని సకాలంలో అందించడం లేదు. ప్రభుత్వమూ, అధికారులు వారినీ ఏమీ చేయలేని పరిస్థితి. ప్రభుత్వ రంగంలో మిల్లులుంటే వారే దారికి వస్తారన్న అభిప్రాయమూ అధికారుల్లో వ్యక్తమవుతోంది. నల్గొండ జిల్లాలో మూడు, సూర్యాపేటలో రెండు, యాదాద్రి జిల్లాలో ఒకటి చొప్పున తొలి దశలో ప్రభుత్వ మిల్లులను స్థాపించాలని ఉన్నతాధికారులు నిర్ణయించినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి.అత్యాధునిక సాంకేతికత, భారీ వ్యయంతో నిర్మించే ఈ ప్రాజెక్టులను



నల్గొండ, మిర్యాలగూడ, తుంగతుర్తి, భువనగిరి ప్రాంతాల్లో నిర్మించాలని నిర్ణయించినట్లు తెలిసింది. దీంతో ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు రాగానే వీటి నిర్మాణానికి స్థల సేకరణ చేయనున్నారు. వీటిని తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక వసతుల సంస్థ (టీఎస్‌ఐఐసీ) ఆధ్వర్యంలోనా లేదా పౌరసరఫరాల సంస్థ ఆధ్వర్యంలోనా అన్నది తేలాల్సి ఉంది. మరోవైపు ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల ఏర్పాటుకు నల్గొండ జిల్లాలోని అద్దంకి – నార్కట్‌పల్లి రహదారి పక్కన మిర్యాలగూడ నియోజకవర్గంలో సుమారు 500 ఎకరాలను గుర్తించారు. చిట్యాల, కేతేపల్లి, గుర్రంపోడు, చౌటుప్పల్, భువనగిరిలోనూ ప్రభుత్వ స్థలాలను గతంలోనే గుర్తించారు. ‘ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు రాగానే మిల్లుల ఏర్పాటుకు స్థలాల గుర్తింపు ప్రక్రియ చేపడతాం. సాధ్యమైనంత తొందరగా మిల్లులను నిర్మించాలని మాకు ఆదేశాలున్నాయి. వచ్చే వానాకాలం సీజన్ నాటికి మిల్లుల నిర్మాణ ప్రక్రియ ఓ కొలిక్కి వస్తుందని భావిస్తున్నాం’..అని ఓ ఉన్నతాధికారి అభిప్రాయపడ్డారు.

# నిధులు రావు.. పనులు జరగవు!

ఖమ్మం : అంగన్‌వాడీ సొంత భవనాల కల ఇప్పట్లో నెరవేరేలా లేదు. చిన్నారులు, తల్లులకు ఆధునిక హంగులతో భవనాలు నిర్మించి సేవలందించాలన్న ప్రభుత్వ లక్ష్యం నీరుగారుతోంది. అద్దె భవనాల్లో అరకొర వసతులతోనే కాలం వెళ్లదీస్తున్నారు.

నిర్మాణ దశలో 68 భవనాలు.. జిల్లాలో ఏడు ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలో 1,840 అంగన్‌వాడీ కేంద్రాలు సేవలందిస్తున్నాయి. 956 కేంద్రాలు సొంత భవనాల్లో కొనసాగుతున్నాయి. అద్దె రహిత భవనాలు 434 ఉన్నాయి. మిగిలిన వాటిలో 68 కేంద్రాలకు 2018లో శాశ్వత



భవనాలు నిర్మించేందుకు రూ.4.03కోట్లు మంజూరయ్యాయి. పనులు ప్రారంభించారు. మంజూరైన అంచనా మేరకు నిధులు విడుదల కాకపోవడంతో కొన్ని భవనాలు పునాదుల్లో నిలిచిపోగా, మరికొన్ని స్లాబ్, లెంటల్ స్థాయిలో ఆగిపోయాయి. ఒక్కో భవనానికి రూ.2 లక్షల చొప్పున మాత్రమే నిధులు విడుదలైనట్లు తెలుస్తుంది. ఐదేళ్లు గడిచినా నిధుల జాప్యంతో నిర్మాణాలు అసంపూర్తిగా మిగిలిపోయాయి.

క్షేత్రస్థాయిలో పరిశీలించి కార్యాచరణ రూపొందిస్తాం. నిధుల జాప్యంపై ఉన్నతాధికారులకు నివేదిస్తాం. అంగన్‌వాడీ పక్కా భవనాలను అందుబాటులోకి తెస్తాం. జ్యోతి, జిల్లా సంక్షేమాధికారి

# చదివేద్దాం.. ధారాళంగా..!

భూపాలపల్లి :'చదవడం నేర్చుకోవాలి.. నేర్చుకోడానికి చదవాలి.. ప్రతి విద్యార్థి చదివేలా చూడాలి' అనే ఆశయాలతో పాఠశాలల్లో వినూత్నంగా పఠనోత్సవం (రీడింగ్ క్యాంపెయిన్) కార్యక్రమాన్ని పాఠశాల విద్యాశాఖ ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని జడ్పీ బాలికోన్నత పాఠశాలలో జిల్లా విద్యాశాఖాధికారి పి.రామారావు ప్రారంభించారు.విద్యార్థులకు పఠనోత్సవమనేది ఒక వరం. పోటీతత్వం పెంపొందించడానికి ప్రభుత్వ పాఠశాలల్లో దీనికి శ్రీకారం చుట్టగా జులై 31 వరకు ఇది కొనసాగనుంది. చదవడంతో జ్ఞాన వికాసం, సృజనాత్మక ఆలోచనలకు, వ్యక్తీకరణ సామర్థ్యానికి బాటలు వేస్తుందని విద్యార్థులంతా ధారాళంగా చదవగలగాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం ప్రారంభించారు. ప్రాథమిక తరగతులతో పాటు 10వ తరగతి వరకు నిర్వహించాల్సి ఉంటుంది. జిల్లాలోని 676 ప్రాథమిక, 120 ప్రాథమికోన్నత, 102 ఉన్నత పాఠశాలలకు చెందిన 45690 విద్యార్థులు భాగస్వాములయ్యేలా కార్యాచరణ రూపకల్పన చేశారు.

నిర్వహణ ఇలా..

ప్రతి తరగతికి రోజు పుస్తక పఠనం కోసం ఒక పీరియడ్‌ను కేటాయించాలి. పిల్లలు ఆనందంగా పఠన కార్యక్రమంలో పాల్గొనేలా కృషి చేయాలి. ఉపాధ్యాయులు వారి సబ్జెక్టులతోపాటు గ్రంథాలయ పుస్తకాలను చదివించాలి. రోజూ విధిగా తాము బోధించే పాఠాన్ని పది నిమిషాల పాటు చదివించాలి. పాఠ్యాంశాన్ని మొదట ఆదర్శ పఠనం (మోడల్ రీడింగ్) చేయించాలి. తర్వాత పిల్లలతో కలిసి భాగస్వామ్యంగా చదివించాలి. తర్వాత పిల్లలతో వ్యక్తిగతంగా బాహ్య పఠనం (లౌడ్ రీడింగ్) చేయించాలి. విద్యార్థులు వారి అభిరుచి ప్రకారం స్వేచ్ఛగా వారి స్థాయికి అనుగుణమైన పుస్తకాలను ఎంపిక చేసుకుని చదివేలా ప్రోత్సహించాలి.

పిల్లలతో గ్రంథాలయ కమిటీ

ప్రాథమిక పాఠశాలల్లో ఐదుగురు విద్యార్థులతో గ్రంథాలయ కమిటీని నెలకొల్పనున్నారు. ఉన్నత పాఠశాలల్లో ఆరు నుంచి తొమ్మిదో తరగతి



వరకు ఒక్కో తరగతికి ఒక గ్రంథాలయ కమిటీని ఏర్పరచాలి. పిల్లల్లో పోటీతత్వాన్ని పెంచడానికి ప్రోత్సహించడానికి ప్రతి శనివారం పఠనపోటీలు చేపట్టనున్నారు. అన్ని పాఠశాలల్లో జులై 10నుంచి 15 వరకు గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహించాలి. 15న అన్ని పాఠశాలల్లో తల్లిదండ్రుల సమావేశాన్ని నిర్వహించాలి.

విజయవంతంగా ప్రారంభం

– పి.రామారావు, జిల్లా విద్యాశాఖాధికారి

జిల్లాలో ఈ కార్యక్రమం విజయవంతంగా ప్రారంభమైంది. విద్యార్థుల్లో పఠన నైపుణ్యాలను పెంపొందించే ఈ కార్యక్రమాన్ని ప్రతి పాఠశాలలో ఉపాధ్యాయులు విజయవంతంగా నిర్వహిస్తూ ముందుకు తీసుకుపోవాలి. ఈ కార్యక్రమం నిరంతరం కొనసాగుతుంది. తల్లిదండ్రులను కూడా భాగస్వాములను చేయాలి.

విద్యార్థులకు ప్రయోజనం– సీహెచ్ మధు, ప్రధానోపాధ్యాయుడు, జడ్పీ బాలికోన్నత పాఠశాల, మహబూబాబాద్‌పఠనోత్సవం చాలా ప్రధానమైన కార్యక్రమం. విద్యార్థుల్లో చదవడమనే నైపుణ్యమే బాగా లోపించింది. ఇది పలు సర్వేల్లోనూ వెల్లడైంది. ఈ సమస్యను అధిగమించాలంటే ఇలాంటి ప్రత్యేక కార్యక్రమం అవసరం. గతంలోనూ ఇలాంటి కార్యక్రమాన్ని చేపట్టినా సమర్థవంతంగా కొనసాగలేదు. ఇప్పటికైనా దీనిని కొనసాగించాలి.

# ప్రభుత్వ బడి.. ప్రవేశాల జడి!




ఖమ్మం : ఖమ్మం నగరం రోటరీనగర్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో కేవలం ఆంగ్లమాధ్యమ బోధన సాగుతోంది. ఇక్కడ ఒకటోతరగతి నుంచి అయిదోతరగతి వరకు 240 మంది విద్యార్థులు అభ్యసిస్తున్నారు. నలుగురు ఉపాధ్యాయులు ఉన్నారు. ఒక పోస్టు ఖాళీగా ఉంది. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా మరో ఇద్దరు ఉపాధ్యాయులు అవసరం. రోజూ ప్రవేశాల కోసం విద్యార్థుల తల్లిదండ్రులు బారులు తిరుగుతున్నారు. సిఫార్సు లేఖలు తీసుకొస్తున్నారు.సర్.. ఒక్క సీటు ప్లీజ్.. కావాలంటే మా సర్పంచితో చెప్పిస్తాం.. జడ్పీటీసీ సభ్యులు సిఫార్సు చేశారు. మా ఎమ్మెల్యేతో చెప్పించమంటారా..? అనేక ప్రభుత్వ పాఠశాలల్లో తారసపడుతున్న దృశ్యాలివి. ప్రవేశాల సమయంలో పేరున్న ప్రైవేట్ స్కూళ్ల వద్ద రద్దీ ఉండటం సాధారణం. అదే స్థాయిలో సర్కారు బడులకు సైతం డిమాండ్ పెరగడం విశేషం. చాలామంది తల్లిదండ్రులు తమ పిల్లల సీట్ల కోసం ప్రభుత్వ పాఠశాలల వద్ద పడిగాపులు కాస్తున్నారు. కొన్నిచోట్ల ప్రైవేట్ పాఠశాలలను మాన్పించి సర్కారు బడుల్లో చేర్పిస్తున్నారు. గతంలో పోలిస్తే ప్రభుత్వ పాఠశాలల్లో ఈ ఏడాది ప్రవేశాల సంఖ్య భారీగా పెరిగింది. ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమం గడువునూ సర్కారు పొడిగించింది.ప్రభుత్వ పాఠశాలల్లో సదుపాయాలు మెరుగుపడటం, తెలుగు/ఆంగ్ల మాధ్యమాల్లో బోధన సాగుతుండటం, ఉపాధ్యాయులు చొరవ చూపటంతో ప్రవేశాల జోరు కనిపిస్తోంది. 'మన ఊరు– మన బడి/ మన బస్తీ' కార్యక్రమం ద్వారా రూపురేఖలు మారిన సర్కారు బడులకు విద్యార్థులు జైకొడుతున్నారు. సరికొత్తగా ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలతో పాటు రాత పుస్తకాలను ప్రభుత్వం ఉచితంగా అందజేయటం, ఉదయం రాగిజావ పంపిణీ, మధ్యాహ్న భోజనం కార్యక్రమంతో ప్రభుత్వ పాఠశాలలకు ఆదరణ పెరుగుతోంది. ప్రభుత్వ విద్యాలయాల్లో సంస్కరణలు ఫలిస్తుండటంతో విద్యార్థుల తల్లిదండ్రుల ఆలోచనల్లో మార్పు వచ్చింది. డిజిటల్, ఆంగ్ల మాధ్యమంలో బోధన సాగుతుండటంతో సర్కారు బడులకు ఆదరణ పెరుగుతోంది. బాలబాలికల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఉపాధ్యాయులను వారంలో సర్దుబాటు చేస్తాం.

సోమశేఖరశర్మ, డీఈఓ

సర్దుబాటు చేస్తే మరింత ఉపయుక్తం

ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 2023–24 విద్యాసంవత్సరంలో ప్రభుత్వ బడుల్లో 20వేల మంది విద్యార్థులు కొత్తగా చేరారు. ఇంతవరకు బాగానే ఉన్నా అక్కడక్కడ కొన్ని పాఠశాలల్లో బాలబాలికల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులు లేకపోవడం గమనార్హం. ఈ ప్రభావం విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలపై పడనుంది. విద్యాసంవత్సరం ఆరంభంలోనే ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఖాళీల సర్దుబాటుకు కార్యాచరణ రూపొందించినా ఆచరణకు నోచుకోవడం లేదు. కొన్నిచోట్ల ఒకే ఉపాధ్యాయుడు ఐదు తరగతులకు బోధించాల్సి వస్తోంది. భద్రాద్రి జిల్లాలో ఏకోపాధ్యాయ పాఠశాలలు వందలాదిగా ఉన్నాయి. మరికొన్నిచోట్ల అసలు ఉపాధ్యాయులే లేరు.

# సిబ్బంది భర్తీలో... మీనమేషాలు..!



భద్రాచలం : భద్రాచలం రామాలయంలో సూపర్ న్యూమరీ పోస్టుల రద్దుతో ఉన్న కొద్దిపాటి సిబ్బందిపై పని భారం పడుతోంది. పూర్వం దేవస్థానం అవసరాల మేరకు ఈ పోస్టులను ఏర్పాటు చేశారు. రెగ్యులర్ తరహాలోనే వీరి సేవలను వినియోగించుకునేవారు. అయితే ఉద్యోగి ఉద్యోగ విరమణ చేసినా, చనిపోయినా మళీ ఆ పోస్టు మనుగడలో ఉండదు. ఇలాంటి 33 పోస్టుల్లో 19 రద్దయ్యాయి. ఐదు రికార్డు అసిస్టెంట్, ఒక సంస్కృతం పండిట్, ఐదు వాచ్‌మెన్, మూడు అటెండర్లు, రెండు స్వీపర్లు, ఒక ఏఈ, రెండు హరిదాసు కొలువులు ఇలా ఆగిపోయాయి. మిగిలిన 14 పోస్టులూ తొందర్లోనే ల్యాప్స్ జాబితాలోకి ఎక్కనున్నాయి. దేవదాయ శాఖలో సూపర్ న్యూమరీ పోస్టులను పునరుద్ధరించేందుకు నిబంధనలు ఒప్పుకోవన్న వాదనతో అవి నిలిచిపోయాయి.నీ సూపర్ న్యూమరీలో ల్యాప్స్ అయిన వాటిలో సంస్కృతం పండిట్ పోస్టు ముఖ్యమైంది. ఇలాంటి వాటిని రెగ్యులర్ ప్రాతిపదికన భర్తీ చేయాల్సి ఉంది. వేద పాఠశాల ఏర్పాటు చేయాలనే సమాలోచనలు సాగుతున్నా ఇలాంటి ముఖ్యమైన అంశాలపై దృష్టి కరవైంది. ఆస్థాన పురోహితుడు రెగ్యులర్ పద్ధతిలో పని చేస్తూ ఏడాది కిందట ఉద్యోగ విరమణ చేశారు. ఆ తర్వాత ఈ హోదాను ఇన్‌ఛార్జ్ పద్ధతిలో వేద పండితునికి అప్పగించారు. ఇలా ఒక్కరే రెండు వైదిక విధులు నిర్వహించాల్సి వస్తోంది.

వాద్య కళాకారులు కావాలి..

ప్రస్తుతం తాళం ఒకరు, సన్నాయి ముగ్గురికి ఇద్దరు, డోలు ముగ్గురికి ఇద్దరు, శ్రుతి ఒకరు ఉన్నారు. మృదంగం, హార్మోనిస్టు పోస్టులు ఒక్కటి చొప్పున ఉండాలి. ఇవి భర్తీకి నోచుకోవడం లేదు. ఇందులో ఆస్థాన విద్వాంసులు మున్నంగి నాగేశ్వరరావు(డోలు), మౌలానా సాహెబ్(సన్నాయి) ఈనెల 30న ఉద్యోగ విరమణ చేయనున్నారు. వచ్చే నెల నుంచి వీరి సేవలు ఉండవు.

యాదాద్రిలో భజంత్రీల పోస్టుల ఎంపికకు నలుగురు న్యాయ నిర్ణేతలు పని చేయగా వారిలో ఇద్దరు లంచం తీసుకున్నారనే అభియోగం ఉంది. ఆ ఇద్దరిలో భద్రాచలం రామాలయం నాదస్వర కళాకారుడు కేశన్న ఒక్కరని విచారణ తర్వాత ఆయనను ఇటీవల సస్పెండ్ చేశారు. ఈ అంశాలను పరిగణలోకి తీసుకుని పోస్టుల భర్తీని పారదర్శకంగా చేపట్టాలి.

దృష్టి సారిస్తేనే..

ఆరుగురు ముఖ్య అర్చకుల్లో ఇప్పటికే ఒక ఖాళీ ఏర్పడింది. ఇటీవల మరొకరు మృతి చెందారు. ఈ నెలాఖరులో ఇంకొకరు ఉద్యోగ విరమణ చేయనున్నారు. పరిచారిక విభాగంలో 5 ఖాళీలు ఉన్నాయి. వంట నిపుణుల కొరత ఉంది. ఐదుగురు సీనియర్ అసిస్టెంట్లకు గాను నాలుగు ఖాళీలున్నాయి.

గతంలో మంగళంపల్లి బాలమురళీకృష్ణ ఆస్థాన విద్వాంసుడిగా సేవలు అందించిన నామినేటెడ్ పోస్టు భర్తీ కావడం లేదు.

అన్ని ప్రయత్నాలు చేస్తున్నాం: ఈవో రమాదేవి

ఉద్యోగుల కొరతను తగ్గించేందుకు మిగతా ఆలయాల నుంచి సిబ్బందిని డిప్యుటేషన్‌పై రప్పించేందుకు చర్యలు మొదలయ్యాయి. రెగ్యులర్ ఉద్యోగులను నియమించేందుకు దేవదాయశాఖ దృష్టి సారించింది. డోలు, సన్నాయి నిపుణులు ఈ నెలాఖరులో రిటైర్డ్ అవుతున్నప్పటికీ కొత్తవారు వచ్చే వరకు వారి సేవలు తీసుకోవాలని అనుకుంటున్నాం. సూపర్ న్యూమరీ అంశాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాను.

# కొత్త మండలం.. ఇన్‌ఛార్జులతో అయోమయం

భూపాలపల్లి : జిల్లాలోని మారుమూల ప్రాంతమై కన్నాయిగూడెం మండలంలో రెగ్యులర్ అధికారులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కొత్తగా ఏర్పడిన మండలంలో ప్రస్తుతం విద్యా, వ్యవసాయ శాఖలకు ఇన్‌ఛార్జి అధికారులే ఉన్నారు. విద్యా సంవత్సరం, వ్యవసాయ సీజన్ ప్రారంభ సమయంలో రెగ్యులర్ ఎంఈవో, ఏవో లేకపోవడం సమస్యగా ఉంది. కొత్త మండలానికి అధికారులను నియమించి, అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన పాలకులు, ఉన్నతాధికారులు ఈ మండలాన్ని అసలు పట్టించుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి.విద్యా సంస్థలపై కొరవడిన పర్యవేక్షణ...విద్యా సంవత్సరం ప్రారంభం కావడంతో పాఠశాలల్లో సందడి నెలకొంది. అయితే ఇన్‌ఛార్జి ఎంఈవో ఉండటంతో ప్రవేశాలు, పుస్తకాల పంపిణీ, ఏకరూప దుస్తులు తదితర వాటిపై పర్యవేక్షణ కొరవడింది. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల్లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నా పట్టించుకునే దిక్కులేదు. 45 కిలోమీటర్ల దూరంలోని మంగపేట ఎంఈవోకు కన్నాయిగూడెం మండల విద్యాశాఖ ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగించారు. దీంతో ఆయన సొంత మండలంలో విధులు నిర్వర్తిస్తూ.. తీరిక సమయాల్లో కన్నాయిగూడెం మండలానికి వస్తున్నారు. సీఆర్పీలు ఇచ్చే నివేదికల ఆధారంగా పని చేస్తున్నారు. ఉపాధ్యాయులు సమయ పాలన పాటించకున్నా పర్యవేక్షించే పరిస్థితి లేదు. కన్నాయిగూడెంలో నిర్మించిన మండల విద్యాశాఖ కార్యాలయాన్ని ఇతర శాఖల అధికారులు సమావేశాల కోసం వినియోగించుకుంటున్నారు. మండలంలో వ్యవసాయమే ప్రధాన ఆధారం. రెండేళ్లుగా వ్యవసాయ శాఖకు ఇన్‌ఛార్జి అధికారే విధుల్లో ఉన్నారు. తాడ్వాయి మండల వ్యవసాయ అధికారే ఇక్కడ ఇన్‌ఛార్జిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. మండలం ఏర్పడి ఏడేళ్లు అవుతున్నా ఇప్పటి వరకు సొంత కార్యాలయం కూడా లేదు. గుర్రేవుల గ్రామ పంచాయతీలోనే కార్యాలయాన్ని కొనసాగించారు.

# భూ గోస.. ఏదీ భరోసా!

భూపాలపల్లి : రాష్ట్ర ప్రభుత్వం భూ సంబంధిత వ్యవహారాలను ధరణి పోర్టల్ నుంచి నిర్వహిస్తోంది. రిజిస్ట్రేషన్లతో పాటు, వివిధ మార్పులు చేర్పులను ధరణి ద్వారానే చేసుకోవాలి.. అయితే కొన్ని భూ సంబంధిత సమస్యలు ధరణిలో పరిష్కారం కాక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మీ సేవ ద్వారా చలాన్లు కట్టి దరఖాస్తు చేసుకుని, పత్రాలు, నివేదికలు సమర్పించినా పనులు కావడం లేదని వాపోతున్నారు. అలాగే రద్దు చేసుకున్న, తిరస్కరణకు గురైన దరఖాస్తులకు సంబంధించిన డబ్బులు తిరిగి వారి ఖాతాల్లో జమకావాల్సి ఉన్నా, అవి రాకపోవడంతో రైతులు నిరీక్షించాల్సి వస్తోంది. ధరణిలో డీఎస్ పెండింగ్, పేరు, ఇతర తప్పులు సరిదిద్దుకోవడం, విస్తీర్ణంలో హెచ్చుతగ్గుల మార్పులు, ఇతరుల పేరిట తప్పుగా నమోదైతే సంబంధిత ధ్రువపత్రాలు సమర్పించి సరి చేసుకోవడం, తదితర మార్పులు, చేర్పులు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. కొన్ని సమస్యలు పరిష్కారమవుతున్నా, మరికొన్ని సమస్యలు కొలిక్కిరావడం లేదని వాపోతున్నారు. మీ సేవలో దరఖాస్తు చేసుకొని అధికారులకు




విన్నవించుకున్నా పరిష్కారానికి నోచుకోవడం లేదని చెబుతున్నారు. దీంతో రైతులు నిరాశకు లోనవుతున్నారు. ధరణిలో నమోదైతే ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు, రైతుబంధు లాంటి ప్రయోజనాలు కలుగుతాయని భావిస్తున్న రైతులకు నిరాశే మిగులుతోంది.

రద్దయితే సొమ్ము గోవిందా!

వ్యవసాయ రిజిస్ట్రేషన్ కోసం స్లాట్ బుకింగ్ సమయంలో అక్కడి భూముల విలువ ప్రకారం రుసుము చెల్లించి, కేటాయించిన తేదీ రోజున తహస్మీల్దార్ కార్యాలయాలకు వెళ్తారు. అక్కడ ఇరువర్గాల సమక్షంలో రిజిస్ట్రేషన్ చేసుకుంటారు. కొన్నిసార్లు కొనుగోలు, విక్రయదారుల్లో సయోధ్య కుదరకపోవడం, దస్త్రాల్లో సమస్యలు, తదితర కారణాలతో రైతులు రిజిస్ట్రేషన్లను రద్దు చేసుకుంటున్నారు. వారు చెల్లించిన రుసుమును తిరిగి ఖాతాల్లో జమ చేయాలని మీ సేవలో వివరాలను నమోదు చేస్తున్నారు. కానీ, రుసుములు మాత్రం తిరిగి రావడం లేదు. వాటి కోసం రైతులు తహస్మీల్దార్ కార్యాలయాలు, మీ సేవ కేంద్రాల చుట్టూ తిరుగుతున్నారు. ఇప్పటికైనా రైతుల భూ సమస్యలను పరిష్కరించాలని, రద్దు చేసుకున్న దరఖాస్తులకు చలాన్ల డబ్బులు చెల్లించాలని రైతులు కోరుతున్నారు. సంబంధిత రైతులు సరైన పత్రాలు, నివేదికలు సమర్పిస్తే భూ సమస్యలు పరిష్కారం అవుతాయని అధికారులు చెబుతున్నారు.ఈయన పేరు చెరుకు రమేశ్.. గణపురం మండలం బుద్దారం గ్రామం. నాన్నగారి పేరు మీదున్న ఐదున్నర ఎకరాల భూమిని భూ ప్రక్షాళన సమయంలో అధికారులు మరో రైతు పేరుపై నమోదు చేశారు. అదీ డీఎస్(డిజిటల్ సంతకం) పెండింగ్‌లోకి వెళ్లింది. దాదాపు రెండున్నర నెలల క్రితం సదరు రైతుతో మాట్లాడి మీసేవలో దరఖాస్తు చేసుకున్నారు. తర్వాత స్థానిక తహస్మీల్దార్ వద్దకు వెళ్లి రైతుతో తీర్మానం కాగితాలు రాయించారు. అయినా, నేటికీ డీఎస్ కాలేదు. అధికారులను కలిస్తే అప్పుడు, ఇప్పుడు అంటూ దాట వేస్తున్నారని చెబుతున్నారు. ఈ రైతు పేరు కొండ రాజమౌళి.. చిట్యాల మండలం కొత్తపేట గ్రామం. ఒడితల రెవెన్యూ గ్రామ శివారులో 12 ఏళ్ల క్రితం ఎకరం భూమి కొనుగోలు చేశారు. అప్పుడు పట్టా చేసుకోలేదు. ప్రభుత్వం ధరణిలో మార్పులు, చేర్పులకు అవకాశం కల్పించడంతో దరఖాస్తు చేసుకున్నారు. ఒకటి, రెండు కాదు మూడుసార్లు దరఖాస్తు చేసుకున్న ప్పటికీ తిరస్కరించారని వాపోతున్నారు. భూమి సర్వే నివేదికలు కావాలని అడిగితే రెండుసార్లు సర్వే చేయించి ఇచ్చినా ఫలితం లేదంటున్నారు.

ఈ రైతు పేరు పోలంపల్లి శ్రీను.. హనుమకొండలో నివాసం ఉంటున్నారు. రెండేళ్ల క్రితం మొగుళ్లపల్లి మండలం మొట్లుపల్లి శివారులో ఎకరన్నర భూమిని కొనుగోలు చేశారు. ధరణిలో రిజిస్ట్రేషన్ కోసం మీ సేవలో రూ.22 వేలు చెల్లించారు. దరఖాస్తులో ఒక ఐచ్ఛికాన్ని తప్పుగా నమోదు చేశారు, తర్వాత తెలుసుకుని స్లాట్ రద్దు చేసుకున్నారు. డబ్బులు మాత్రం రాకపోవడంతో మరోసారి చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ముందుగా చెల్లించిన డబ్బులు మాత్రం ఇప్పటికీ రాలేదని చెబుతున్నారు.

# ఇంకుడు గుంతలపై పట్టింపేది?

భూపాలపల్లి : భూగర్భ జలాల పెంపునకు ఉపాధి హామీ పథకం కింద ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టేవారు. వానాకాలం కంటే ముందు నిర్మాణ ప్రక్రియ వేగంగా సాగేది. రెండేళ్ల నుంచి వీటి ఊసేలేకుండా పోయింది. ఎవరైనా స్వచ్ఛందంగా తవ్వుకునేందుకు ముందుకొచ్చినా బిల్లులు ఇవ్వడం లేదు. ఫలితంగా ఈ ప్రక్రియ మరుగున పడిపోయింది. అడుగంటిపోతున్న జలాలను పరిరక్షించేందుకు ప్రతి ఇంట్లో ఇంకుడు గుంత నిర్మించుకునేలా జిల్లా వ్యాప్తంగా అధికారులు, ప్రజాప్రతినిధులు ఉద్యమంగా ప్రజల్లో చైతన్యం నింపి నిర్మాణ పనులు చేసుకునేలా ప్రోత్సహించారు. ప్రతి గ్రామాల్లో సర్పంచులు, ఉప సర్పంచులు బాధ్యతగా తీసుకుని పనులు చేయించారు. ప్రభుత్వ పాఠశాలలు, కార్యాలయాలు, నీటి ట్యాంకుల పక్కన, కుళాయిల వద్ద వీటిని నిర్మించారు. వృథాగా పోయే నీటిని మళ్లించడం ద్వారా చుట్టుపక్కల ప్రాంతాల్లో భూగర్భ జలాలు పెంపొందేవి.. ఉపాధి హామీ కూలీలు వీటిని నిర్మించేవారు. ఒక్కో గుంత నిర్మిస్తే ప్రభుత్వం రూ.6,500 చెల్లించేది. ప్రస్తుతం డబ్బులు ఇవ్వని కారణంగా నిర్మాణ ప్రక్రియ మూలకు పడింది. జిల్లాలో లక్ష్యం నెరవేరలేదు. రెండేళ్ల క్రితం ముమ్మరంగా చేసి ఉంటే వంద శాతం పూర్తయ్యేది. సక్రమంగా డబ్బులు మంజూరు కాకపోవడంతో అధికారులు క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించి ప్రజలతో తవ్వించలేకపోయారు. జిల్లావ్యాప్తంగా ఇంకా 22,963 ఇంకుడు గుంతలు ప్రారంభానికి నోచుకోలేదు. పురోగతిలో ఉన్నవి పూర్తి చేయలేదు.

# సరిహద్దులు దాటుతున్న కల్తీ మద్యం.

కాగజ్‌నగర్ : గుజరాత్‌లో ఇటీవల కల్తీ మద్యం ఘటనలో 30 మందికి పైగానే ప్రాణాలు కోల్పోయారు. ఇంకా ఎంతో మంది అస్వస్థతకు గురై చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో మన దగ్గర జరుగుతున్న కల్తీ మద్యం దందాపై దృష్టిసారించాల్సిన అవసరం ఉంది. ధనార్జనే ధ్యేయంగా జిల్లాలో పలువురు దళారులు లైసెన్సు మద్యం దుకాణాల నుంచి మద్యం సీసాలను తీసుకొచ్చి కల్తీకి పాల్పడుతున్నారు. ఆ సీసాలను మహారాష్ట్ర సరిహద్దులోని మద్యం నిషేధం ఉన్న గడ్చిరోలి, వార్ధాలోని పలు ప్రాంతాలకు పెద్దమొత్తంలో తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. మరికొంత మంది మద్యం గొలుసు దుకాణాల్లో క్రయవిక్రయాలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. ఆబ్కారీ అధికారులు అడపాదడపా చేస్తున్న తనిఖీల్లో విస్తుపోయే వాస్తవాలు వెలుగులోకి వస్తున్నాయి. అరెస్టులతోనే సరిపెడుతుండటంతో దందాకు అడ్డుకట్ట పడటం లేదు.మహారాష్ట్రలో పలు జిల్లాలో నేటికీ మద్యనిషేధం అమలులో ఉంది. దీనిని ఆసరాగా తీసుకొని దళారులు మన రాష్ట్ర మద్యాన్ని కల్తీ చేసి గుట్టుచప్పుడు కాకుండా నిషేధం ఉన్న జిల్లాలకు తరలిస్తున్నారు. జిల్లాలో 32 మద్యం దుకాణాలుండగా, ఆ దుకాణాల నుంచే దళారులు కొనుగోలు చేసి కల్తీకి పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. ఆబ్కారీ, టాస్క్‌ఫోర్సు, సివిల్ పోలీసులు సంయుక్తంగా దాడులు చేయడంతో రెండేళ్ల వ్యవధిలో



జిల్లాలో మూడు కల్తీ ఘటనలు వెలుగులోకి వచ్చాయి. ఇంకా గుట్టుచప్పుడు కాకుండా ఎంతోమంది ఈ దందా చేస్తూ ప్రజల ప్రాణాలతో ఆటాడుకుంటున్నారు. ప్రాణహిత నదిపై గూడెం వద్ద వంతెన పూర్తయ్యింది. దీంతో వంతెన అవతల వైపు మహారాష్ట్ర అహేరి, ఆళ్లపల్లి పట్టణాలతో పాటు, మద్యపానం నిషేధం ఉన్న జిల్లాలోని గడ్చిరోలి, వార్ధా ప్రాంతాలకు మద్యం రవాణా జరుగుతోంది.

ఈ నెల 23న కాగజ్‌నగర్ పట్టణంలోని సర్‌సిల్క్ ఏరియాలోని ఓ ఇంట్లో కల్తీ మద్యం సీసాలను ఆబ్కారీ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో ఇద్దరిపై కేసు నమోదు చేశారు. ఆ కల్తీ మద్యం సీసాలను గొలుసు దుకాణాలకు సరఫరా చేస్తున్నట్లు పోలీసుల విచారణలో తేలింది.

నీళ్లు కలుపుతున్నారు..

2021 మార్చి 27వ తేదీన చింతలమానేపల్లి మండలం కోర్సిని ఓ ఇంట్లో కల్తీ మద్యం సీసాలను టాస్క్‌ఫోర్సు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వివిధ బ్రాండ్‌ల మద్యం సీసాల్లో కొంతమొత్తంలో నీరు కలిపి మహారాష్ట్రలోని వివిధ జిల్లాలకు తరలిస్తున్నట్లు టాస్క్‌ఫోర్సు విచారణలో తేలింది. మద్యం మూతలను తొలగించడానికి ప్రత్యేకంగా తయారు చేసిన పరికరం వాడుతున్నట్లు అధికారులు చెబుతున్నారు.

కల్తీ జరుగుతున్న తీరు

వివిధ లైసెన్సు మద్యం దుకాణాలు, బార్ అండ్ రెస్టారెంట్‌లలో పనిచేసిన కార్మికులతోనే కల్తీ చేయిస్తున్నట్లు తెలుస్తోంది. గతంలో మద్యం దుకాణాల్లో పనిచేసిన పలువురు మద్యం సీసాల బిరడాలు, సీళ్లను ఏ మాత్రం చెడి పోకుండా తీయడం.. అందులోని మద్యాన్ని తొలగించి, నీరు పోసి మళ్లీ యథావిధిగా బిగించి సీజ్ చేస్తున్నారు. ఇంకో విధానంలో మద్యం దుకాణాలు, బార్లలోని ఖాళీ సీసాలను తీసుకువచ్చి.. వివిధ ప్రాంతాల నుంచి వివిధ కంపెనీల తాలుకూ నకిలీ బిరడాలను తెప్పించి, ఆ సీసాల్లో కల్తీ మద్యంనింపుతున్నట్లు సమాచారం. నిషేధిత ప్రాంతాలకు ఈ నకిలీ మద్యం సీసాలను తరలిస్తున్నందున మద్యం ప్రియులు అంతగా పట్టించుకోవడం లేదు. ఇటీవల పోలీసులు కల్తీ మద్యం స్వాధీనపర్చుకోగా, పలువురు వివిధ మద్యం దుకాణాలు, బార్ అండ్ రెస్టారెంట్‌లో పనిచేసిన వారే సూత్రధారులుగా తేలింది.

నిఘా పెంచుతాం..విలాస్‌కుమార్, ఆబ్కారీ సీఐ, కాగజ్‌నగర్

డివిజన్ పరిధిలోని కల్తీ మద్యం విక్రయాలు చేపట్టేవారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. ఇప్పటికే పలువురిపై కేసులు నమోదు చేశాం. సరిహద్దు ప్రాంతాల్లో నిఘాను మరింత పెంచుతాం.

## ఆవుల పంపిణీలో అవకతవకలు

తిర్యాణి : భూమి లేని నిరుపేదలకు చేయూతనందించాలనే ఉద్దేశంతో పంపిణీ చేసిన ఆవులు బక్కచిక్కి చనిపోతుండటంతో లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. వందశాతం రాయితీపై అందించే వీటి కోసం కొందరు అధికారులు, దళారులతో కుమ్మక్కై మహారాష్ట్ర నుంచి నాసిరకం మూగజీవాలను రైతులకు అంటగట్టారు. దీంతో రోజురోజుకు ఎముకల గూడులా మారుతున్న గోమాతలను చూసి అన్నదాతలు కలవరపడుతున్నారు. ఐటీడీఏ నుంచి గిరి రైతులకు రెండేళ్ల క్రితం పంపిణీ చేసిన ఎడ్లు సైతం అనేక గ్రామాల్లో చనిపోయాయి. ఉచితంగా వస్తుండటంతో లబ్ధిదారులు సైతం గట్టిగా అడగలేని పరిస్థితి. దీంతో అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ అన్ని పథకాల్లో అందిన కాడికి దండుకుంటున్నారు.నాబార్డు ద్వారా జిల్లాలో అధికారులు వ్యవసాయం, అనుబంధ రంగాల అభివృద్ధి కోసం పలు ఫథకాలు అమలు చేస్తున్నారు. మామిడి, జామ తోటల పెంపకం, ఆవుల పంపిణీ, బావుల తవ్వకం, పైపులైన్లను రైతులకు అందించడం, కూరగాయల పంటలు, చిరుధాన్యాల సాగు, సేంద్రియ ఎరువుల తయారీ, వినియోగం, తదిర వ్యవసాయ సంబంధమైన పనులు చేపడుతున్నారు. నిధులు ఖర్చవుతున్నా.. క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే ఆశించిన ప్రయోజనం నెరవేరడం లేదని స్పష్టమవుతోంది. తిర్యాణి మండలంలో పంపిణీ చేసిన ఆవులను మహారాష్ట్ర నుంచి అధికారులు తీసుకువచ్చారు. ప్రస్తుతం ఇవి ఇక్కడి వాతావరణంలో ఇమడలేకపోతున్నాయి. బక్కచిక్కి ఉంటుండటంతో బీమా అధికారులు సైతం వెనకడుగు వేస్తున్నారు. అధికారులు మాత్రం ఒక్కో ఆవు కోసం రూ.40 వేల వరకు వెచ్చించినట్లు లెక్కలు చూపిస్తున్నారు.

అంతటా నామమాత్రం..

500 గిరిజన కుటుంబాలకు మామిడి, జామ మొక్కలు అందించారు. వీటిని 450 ఎకరాల్లో తిర్యాణి మండలంలోని 17 గ్రామాల్లో నాటామని చెబుతున్నారు. 35 మంది రైతులకు ఆవులను అందించారు. ఈ పనుల కోసం రూ.2.43 కోట్లు ఖర్చు చేశారు. సిర్పూర్(యు) మండలంలోని 16 గ్రామాల్లో 130 మంది లబ్ధిదారులకు మేకలు, కోళ్లు అందించారు. మరో 120 కుటుంబాలకు స్వయం ఉపాధి పథకాలు కేటాయించారు. ఇందుకు రూ.2.87 కోట్లు కేటాయించారు. వాటర్‌షెడ్ పథకంలో భాగంగా చిన్నపాటి కాలువలు ఉన్న ప్రాంతాల్లో నీటిని నిల్వ చేయడానికి కుంటలు, అడ్డుకట్టలు, రాళ్లకట్టలు నిర్మిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ఈ పనులన్నీ నామమాత్రంగా చేయడంతో ప్రస్తుతం అనేకచోట్ల కోతకు గురయ్యాయి. ఈ పనులకు సైతం రూ.కోటి వరకు కేటాయించారు. ప్రస్తుతం ఆసిఫాబాద్ మండలం కౌటగూడలో పనులు జరుగుతున్నాయి. కానీ సరైన పర్యవేక్షణ లేక లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో ఫలాలు అందడం లేదు.మొక్కుబడిగా పనులు..తిర్యాణి మండలంలోని వాడిగూడ సమీపంలో నిర్మించిన కుంట ఇది.

# నిఘా కొరవడి.. కోతలకు ఎగబడి



ఆదిలాబాద్ : శస్త్ర చికిత్స కాన్పుల వల్ల ఎన్నో దుష్పరిణామాలను మహిళలు ఎదుర్కోవాలి వస్తోందని భావించిన ప్రభుత్వం సాధారణ కాన్పులకే ప్రాధాన్యమివ్వాలని, సహజ ప్రసవాల సంఖ్య పెంచాలని సూచిస్తోంది. ఈ విషయమై ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు జిల్లా పాలనాధికారులు, డీఎంహెచ్‌ఓలతో తరచూ సమావేశాలు నిర్వహిస్తూ ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలు చేయాలని సూచిస్తున్నారు. ప్రతి వారం ఈ విషయమై హైదరాబాద్ స్థాయి నుంచి సమీక్షలు నిర్వహిస్తున్నారు. జిల్లాలో ఈ సూచనలు కేవలం ప్రభుత్వ ఆసుపత్రుల్లో మాత్రమే అమలవుతున్నాయి. ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాలు మాత్రం పట్టించుకోవటం లేదు. 2021-22లో జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో 72.10 శాతం సాధారణ ప్రసవాలు చేయగా ప్రైవేటులో 14.87 శాతం మాత్రమే చేశారు. 2022-23లో ప్రభుత్వ ఆసుపత్రుల్లో 72.73 శాతం సహజ కాన్పులు కాగా ప్రైవేటులో 14.58 శాతం మాత్రమే చేశారు.

మూలన పడ్డ ఈ-బర్త్ విధానం

ప్రభుత్వం రెండేళ్ల కిందట 'ఈ-బర్త్' విధానం రూపొందించింది. ప్రతి ఆసుపత్రికి ప్రత్యేక లాగిన్ ఇచ్చారు. ఈ విధానంలో ప్రభుత్వ/ప్రైవేటు ఆసుపత్రుల్లో గర్భిణులకు చేసే స్కానింగ్ పరీక్షల వివరాలన్నీ నమోదు చేయాల్సి ఉండేది. ఈ నివేదికల ఆధారంగా సదరు గర్భిణికి సాధారణ ప్రసవం చేయవచ్చా? శస్త్ర చికిత్స కాన్పు చేయాల్సి వస్తుందా? అనేది నిర్ధారణ చేసే వారు. కొన్ని సందర్భాల్లో ఆబార్షన్ చేయాల్సిన పరిస్థితి తలెత్తితే ఈ విధానం ద్వారా వివరాలు తెలిసేవి. ఈ ప్రక్రియను హైదరాబాద్ స్థాయి నుంచి ఆన్‌లైన్‌లో పర్యవేక్షించేవారు. కేవలం కొన్నాళ్లు మాత్రమే సాగిన ఈ విధానం ఆ తరువాత కుంటుపడింది. ప్రైవేటు ఆసుపత్రులపై నిఘా పూర్తిగా కొరవడింది. జిల్లా స్థాయి వైద్యాధికారులు దీనిపై పర్యవేక్షణను విస్మరించారు. దీంతో ప్రైవేటు ఆసుపత్రుల్లో ఇష్టారాజ్యంగా కోతల ప్రసవాలు కానిస్తున్నారు. అత్యవసరమైతేనే శస్త్ర చికిత్స కాన్పులు చేస్తున్నామని వాదించే ప్రైవేటు వైద్యులు సమస్యాత్మక కాన్పులను ప్రభుత్వ ఆసుపత్రులకు రెఫర్ చేసిన కేసులు సైతం అక్కడ సాధారణ ప్రసవాలవుతున్నాయి. మరి ప్రైవేటులో ఎందుకు సాధారణ కాన్పులు కావటం లేదనే ప్రశ్న తలెత్తుతోంది. కేవలం ధనార్జనే ధ్యేయంగా ప్రైవేటు యాజమాన్యాలు శస్త్ర చికిత్స కాన్పులు చేస్తున్నారనే ఆరోపణలు చోటు చేసుకుంటున్నాయి.

తనిఖీలు చేస్తేనే అక్రమాలు వెలుగుచూస్తాయి

ఇటీవల కరీంనగర్ జిల్లాలో ఒక ప్రైవేటు ఆసుపత్రి వారు గర్భిణికి శస్త్రచికిత్స కాన్పు చేసి సాధారణ ప్రసవం అయినట్లు నివేదికల్లో పొందుపరిచారు. వైద్యాధికారులు సదరు బాలింతకు ఫోన్ చేసి వివరాలు తెలుసుకుంటే ఆమెకు శస్త్ర చికిత్స కాన్పు చేసినట్లు బహిర్గతమైంది. ఈ విధానం జిల్లాలోనూ అమలు చేస్తూ, తరచూ ప్రైవేటు నర్సింగ్‌హోంలను తనిఖీ చేస్తే ఆ ఆసుపత్రుల్లో జరిగే అవకతవకలు వెలుగు చూసే అవకాశాలుంటాయి. కానీ అధికారులు ఈ దిశలో ప్రయత్నం చేయటం లేదనే విమర్శలు చోటు చేసుకున్నాయి.

ప్రైవేటులో 85 శాతానికి పైగా కోతలే..

రెండేళ్ల కాలంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో 10,952 ప్రసవాలు జరగగా వీటిలో 3,042(27.77శాతం) మాత్రమే శస్త్ర చికిత్స కాన్పులు జరిగాయి. ప్రైవేటులో 5,287 కాన్పులు కాగా 4,403(85.17శాతం) కోతకాన్పులు చేశారు. సంవత్సరాల వారీగా వివరాలు ఇలా ఉన్నాయి.

# తెరాసలో అసంతృప్తి రాగం...



ఆదిలాబాద్ : జిల్లా గులాబీ దళంలో మునుపెన్నడూ లేని విధంగా అసంతృప్తి రాజుకుంటోంది. నేతల మధ్య అంతరం పెరుగుతోంది. పునర్విభజన తరువాత ఆదిలాబాద్, బోథ్ నియోజకవర్గాలతో పాటు ఖానాపూర్ నియోజకవర్గానికి చెందిన రెండు మండలాలు (ఉట్నూర్, ఇంద్రవెల్లి), ఆసిఫాబాద్ నియోజకవర్గానికి చెందిన రెండు మండలాలు (నార్నూర్, గాదిగూడ)లతో నూతన జిల్లా అవతరించింది. రెండోసారి శాసనసభ ఎన్నికల అనంతరం నేతల మధ్య రాజకీయ వైరం పెరిగింది.

నువ్వా.. నేనా అన్నట్లుగా..బోథ్ నియోజకవర్గంలో సొంత పార్టీ నేతల్లోనే ఆధిపత్య పోరు స్పష్టంగా కొనసాగుతోంది. ఎమ్మెల్యే రాఠోడ్ బాపురావు వర్గానికి రాష్ట్ర డెయిరీ మాజీ ఛైర్మన్ లోకభూమారెడ్డి, బోథ్ ఎంపీపీ తుల శ్రీనివాస్‌లతో కలిపి మాజీ ఎంపీ గోడం నగేష్ మరో వర్గంగా కొనసాగుతున్నారు. బోథ్ మండలంలో ఉపాధి హామీ పథకంలో చోటుచేసుకున్న అక్రమాల పరంపర మూడునెలల కిందటనే జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని కుదిపేసింది. తాజాగా ప్రభుత్వం ఖరారుచేసిన కొత్తమండలాల జాబితాలో సొనాల ప్రస్తావన లేకపోవడంతో బోథ్ తెరాసలో మరోసారి అసంతృప్తి రాజుకుంది. ఎమ్మెల్యే బాపురావు అడ్డుకోవడంతోనే సొనాల మండలం ఏర్పాటు కాలేదని ఆయన వ్యతిరేక వర్గం ఆరోపిస్తోంది. సొనాల కేంద్రంగా నిరసనలు, వంటావార్పు, అక్టోబరు 2 నుంచి ఆమరణ నిరాహార దీక్ష చేస్తానని ఎంపీపీ తుల శ్రీనివాస్ ప్రకటించడం రాజకీయ వ్యూహంలోని భాగమేనని ఎమ్మెల్యేవర్గం పేర్కొంటోంది. తాజాగా గురువారం తుల శ్రీనివాస్ తనను కులం పేరుతో దూషించారని ఆరోపిస్తూ ఎమ్మెల్యే బాపురావు అనుచరుడైన నేరడిగొండకు చెందిన బోథ్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ దావుల భోజన్న బోథ్ పోలీసులకు ఫిర్యాదు చేయడం రాజకీయ వైరాన్ని బహిరంగపర్చింది. ఎంపీపీ తులశ్రీనివాస్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ దావుల భోజన్న ఒకే పార్టీకి చెందిన ద్వితీయశ్రేణి నేతలైనా సఖ్యత చేకూర్చే ప్రయత్నం జరగడంలేదు.

సఖ్యత కరవు

ఖానాపూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే రేఖానాయక్, జడ్పీ ఛైర్మన్ జనార్దన్ రాఠోడ్ వర్గాల మధ్య సఖ్యత లేదు. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే టిక్కెట్టే లక్ష్యంగా ఎవరి వర్గం వారిదన్నట్లుగా రాజకీయం నడిపిస్తుండటం పార్టీ శ్రేణులను ఇరకాటంలోకి నెడుతోంది. ఎవరితో సాన్నిహిత్యంగా ఉంటే ఏమవుతుందోననే ఆందోళన కనిపిస్తోంది. నిర్మల్ జిల్లా పెంబి ఎంపీపీ కవిత భర్త గోవింద్‌కు ఎమ్మెల్యే రేఖానాయక్ మధ్య పెంబిలో చోటుచేసుకున్న గోడవ ప్రభావం ఆదిలాబాద్ జిల్లాలోని ఉట్నూర్, నార్నూర్, ఇంద్రవెల్లి మండలాల్లో అంతర్గత కనిపిస్తోంది. రాజకీయ పంతాన్ని నెగ్గించుకోవడానికి నేతలు చేస్తున్న ఎత్తుగడలు కార్యకర్తలకు ఇబ్బందులు తెచ్చిపెట్టేలా మారుతోంది. ఇటీవల భారీ వర్షాలతో అతలాకుతలమైన ఏజెన్సీ ప్రాంతాల్లో వేర్వేరుగా పర్యటించడం నేతల మధ్య దూరాన్ని వెల్లడిస్తోంది.అంతా బాగుంటుందనుకుంటున్న ఆదిలాబాద్ నియోజకవర్గంలో చాపకింద నీరులా అసమ్మతి రాజుకుంటోంది. డీసీసీబీ ఎన్నికల వరకు అత్యంత సన్నిహిత మిత్రులుగా పేరున్న ఎమ్మెల్యే జోగు రామన్న - బోథ్ ఎమ్మెల్యే రాఠోడ్ బాపురావు మధ్య ఇప్పుడు అంతరం పెరిగింది. బాపురావు మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డితో సన్నిహితంగా మెలుగుతుండటం రామన్న వర్గం జీర్ణించుకోలేకపోతోంది. అదే సమయంలో తనను లక్ష్యంగా చేసుకున్న గోడం నగేష్, లోక భూమారెడ్డి, తుల శ్రీనివాస్‌ని జోగు రామన్న వెనకేసుకొస్తున్నారనేది బాపురావు వర్గం నుంచి వినిపిస్తోంది. అవకాశం చిక్కినప్పుడల్లా ఎవరికివారు అధిష్ఠానం పెద్దలకు ఫిర్యాదులు చేసుకునే దాకా వెళ్తోంది. జోగు రామన్న జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తరువాత శ్రేణుల మధ్య సఖ్యత కుదిర్చే ప్రయత్నం చేయకపోవడం అసంతృప్తికి మరింత ఆజ్యం పోసినట్లవుతోంది.

# నిర్లక్ష్యమా.. పనిభారమా?

మంచిర్యాల : రెండు నెలలుగా ఎంసీహెచ్‌లో ఒకే సమస్య వేధిస్తోంది. బాలింతలకు వేసిన కుట్లు ఊడిపోవడం, ఇబ్బందిగా మారడం. దీంతో బాధిత బంధువులు ఆందోళన చేపట్టడం, ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేయడం కొన్నిరోజులుగా జరుగుతూనే ఉంది. దాదాపు ఇప్పటి వరకు 40 మందికి పైగా ఇలాంటి సమస్యలు ఎదురైనట్లు లెక్కలు చెబుతున్నాయి. ఎప్పుడో ఒకసారి ఎదురయ్యే ఇలాంటి ఘటనలు ప్రస్తుతం పదే పదే జరగడం, గడిచిన రెండునెలల్లో అధికంగా ఉండటంపై బాధితుల బంధువుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఆందోళనలు చేసే పరిస్థితి వచ్చింది.

సమస్య ఎక్కడుంది..?

శస్త్రచికిత్సలు జరిగిన బాలింతలకు ఇన్‌ఫెక్షన్ ఏ రకంగా వస్తుందో అర్థం కాకుండా ఉంది. కుట్లు వేయడంలో ప్రసూతి వైద్యులు నిర్లక్ష్యం చేస్తున్నారా..? సిబ్బంది బాధితులకు సక్రమంగా డ్రెస్సింగ్ చేయడం లేదా..? బాధితురాలిని ఇష్టారీతిన కుటుంబ సభ్యులు చుట్టుముట్టడంతో తలెత్తుందా..? ప్రస్తుతం తీవ్ర వైద్యుల కొరత ఉండటంతో ఇప్పుడున్న వారిపై తీవ్ర భారం పడుతుండటంతో వస్తుందా.. అనేది తెలియకుండా ఉంది. ఇక్కడి పరిస్థితి చూస్తే వైద్యురాళ్లు ఒత్తిడికి లోనవుతున్నట్లు కనిపిస్తోంది. పనిభారం ఎక్కువ కావడంతోనే ఇలాంటి సమస్యలు వస్తున్నట్లు తెలుస్తోంది. ఆసుపత్రిలో రోజురోజుకి ప్రసవాల సంఖ్య పెరుగుతుందే తప్ప తగ్గడంలేదు. కానీ సిబ్బంది మాత్రం పెరగడంలేదు.

అనుమతి ఉన్నా నియామకం చేపట్టడం లేదు

ఎంసీహెచ్‌లో వైద్యురాళ్ల నియామకానికి అవకాశమున్నా ప్రభుత్వం చొరవ చూపడం లేదని తెలుస్తోంది. ఎంసీహెచ్‌కు సంబంధించి పది పడకలతో కూడిన ఐసీయూకే ఇద్దరు ప్రసూతి, నలుగురు ఎంబీబీఎస్ వైద్యులు ఉండాలనే నిబంధన ఉందని సమాచారం. అలాంటిది వందపడకల ఆసుపత్రికి ఎంతమంది ఉండాలి..? కానీ మొత్తం కలిపి నలుగురితో నెట్టుకొస్తున్నారు. నిత్యం పదుల సంఖ్యలో శస్త్రచికిత్స జరిగే ఇక్కడి కేంద్రంలో కనీసం పదిమంది అయినా లేకపోతే సమస్య పరిష్కారమయ్యే పరిస్థితి కనిపించడంలేదు. వీరికి తోడు ఎంబీబీఎస్ మహిళా వైద్యుల నియామకం చేపడితే ప్రసూతి వైద్యురాళ్లకు తోడ్పాటు అందించే అవకాశం ఉంటుంది. దీంతో పనిభారం తగ్గి బాధితులకు మెరుగైన వైద్యం అందుతుంది.

ఇతని పేరు కుమారస్వామి. ఈయన సతీమణి గర్భిణి కావడంతో చికిత్స కోసం మూడు రోజుల కిందట మంచిర్యాల జీజీహెచ్‌కు వచ్చారు. ఇక్కడి ఓ వైద్యురాలు, సిబ్బంది శస్త్రచికిత్స ద్వారా ప్రసవం చేశారు. కానీ ఓటీ గదిలోనే నిర్లక్ష్యంగా వ్యవహరించారని, ప్రసవం తర్వాత చాలాసేపటి వరకు కుట్లు వేయకుండా కాలక్షేపం చేసినట్లు సాధారణ వార్డుకు వచ్చిన తర్వాత తన భార్య ఆవేదనతో చెప్పినట్లు ఆయన చెబుతున్నారు.

సమస్యకు.. అందరిదీ బాధ్యతే

మంచిర్యాల సిటీ: ఇటీవల కుట్లు ఊడిపోవడం, బాలింతలకు తరచూ ఇబ్బందులు కలుగుతుండటంపై ఫిర్యాదులు వెల్లువెత్తిన సంగతి తెలిసిందే. సుమారు 50 మందికి పైగా ఈ సమస్య తలెత్తడంతో విచారణ చేయించాలని జీజీహెచ్ పర్యవేక్షణాధికారి డా.హరిశ్చంద్రారెడ్డి పాలనాధికారితో పాటు డీఎంఈకి విన్నవించారు. గురువారం సంబంధిత సమస్యపై వివరాలు తెలుసుకునేందుకు హైదరాబాద్ నుంచి ఇద్దరు ప్రసూతి విభాగానికి చెందిన ప్రొఫెసర్ సునీత, అసోసియేటెడ్ ప్రొఫెసర్ నిర్మల వచ్చి ఇక్కడి ఆసుపత్రిలో పర్యటించి సమస్యకు గల కారణాల తెలుసుకున్నారు. ఆయా రిపోర్ట్ పత్రాలను శుక్రవారం అందజేసినట్లు తెలిసింది. బాధితులకు అందించిన చికిత్స వివరాలు తెలుసుకుని ప్రధానంగా కుట్లు వేసిన పద్ధతిని పరిశీలించినట్లు సమాచారం. ఇన్‌ఫెక్షన్స్ ఎందుకు వస్తున్నాయనే అంశంపైనే ప్రత్యేక దృష్టిసారించి వివరాలు ఆ రిపోర్ట్ పత్రంలో పేర్కొన్నట్లు తెలుస్తోంది. ఈ ఇబ్బందికి వైద్యులతో పాటు బాధిత బంధువులు, ఓటీ(ఆపరేషన్ థియేటర్)లోని పరికరాలు, బాలింతలు ధరించే దుస్తులు ఇలా అనేక కారణాలు ఉన్నాయని, దీనికి అందరూ బాధ్యులేనని అందులో తెలిపినట్లు సమాచారం.

# మొరాయిస్తున్న పాలేరు గేట్లు

ఖమ్మం : పాలేరు జలాశయం ఆటోమేటిక్ ఫాలింగ్ గేట్లు మొరాయిస్తున్నాయి.. వరదొచ్చినా వాటంతట అవే వాలడం లేదు.. వరద తగ్గుముఖం పట్టి ఒత్తిడి తగ్గినా స్వతహాగా లేవడం లేదు. దీంతో ఇటీవలే వచ్చిన వరదల సమయంలో పాలేరు, నాయకన్‌గూడెం, కొత్తూరు, నర్సింహులగూడెం తదితర గ్రామాల ప్రజలు ఆందోళనకు గురయ్యారు.కూసుమంచి మండలంలోని పాలేరు జలాశయానికి వరద పోటెత్తినపుడు గేట్లు ఎత్తే సమయంలో సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి. ప్రాజెక్టు నిర్మాణ సమయంలో ఆటో మేటిక్‌ఫాలింగ్ ఆరు గేట్లు ఏర్పాటు చేశారు. ఇవి శిథిలావస్థకు చేరాయన్న భావనతో 2012లో కొత్తగా 24 కొత్త గేట్లను ఏర్పాటు చేశారు.

గేట్లు ఏర్పాటు చేసిన రెండేళ్ల వరకు జలాశయానికి పెద్దగా వరదలు రాకపోవడంతో వీటి పనితీరు గుర్తించలేకపోయారు. జలాశయానికి భారీగా వరద వస్తున్న సమయంలో గేట్లు వాటంతట అవే వాలిపోవాల్సి ఉండగా ఆ విధంగా జరగకపోవడంతో అధికారులు, సిబ్బంది జాకీల సాయంతో గేట్లను తెరుస్తున్నారు. గత కొన్నేళ్లుగా ఇదే ప్రక్రియ కొనసాగుతోంది. ఇటీవల జలాశయానికి ఊహించని విధంగా ఎగువ ప్రాంతంలో కురిసిన వర్షాలతో ఒక్కసారిగా 35 వేల నుంచి 50 వేల



క్యూసెక్కుల వరద చేరే పరిస్థితి ఏర్పడటంతో అధికారులు, సిబ్బంది హైరానాపడ్డారు. హుటాహుటీన జాకీలు తెప్పించి గేట్లను పడేయాల్సిన(వాల్చడం) పరిస్థితి ఏర్పడింది. అర్ధరాత్రి వరకు కేవలం 11 గేట్లు మాత్రమే అందుబాటులోకి వచ్చాయి. మిగతా గేట్లల్లో ఆరు పూర్తిగా మొరాయించగా, 18 గేట్ల నుంచి మాత్రమే వరద ప్రవాహం కొనసాగింది. దీంతో జలాశయం నీటి మట్టం 25 అడుగులకు మించిన పరిస్థితి ఏర్పడింది.

ఆకృతి కారణమా? నిర్వహణ లోపమా?

జలాశయం గేట్లు ఆది నుంచే మొరాయిస్తుండటం అనేక అనుమానాలకు తావిస్తోంది. నిర్వహణ లోపం కారణంగా చెత్తా, ఇతర వ్యర్థాలు గేట్లల్లో కూరుకుపోవడంతో మొరాయిస్తుండవచ్చనే వాదనలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో పూర్తి స్థాయిలో మరమ్మతులు చేయడం, ప్రత్యామ్నాయంగా విద్యుత్తు మోటార్లతో లేచే గేట్లను ఏర్పాటు చేయడంలాంటి అంశాలు పరిగణలోకి తీసుకోవాల్సిన అవసరం నెలకొంది.

గేట్ల సమస్యను గుర్తించాం.. : సీఈ శంకర్‌నాయక్

పాలేరు జలాశయం ఫాలింగ్ గేట్లు మొరాయిస్తున్న విషయం వాస్తవమే. సిబ్బందితో జాకీలు ఏర్పాటు చేసి తగు ఏర్పాట్లు చేస్తున్నాం. గేట్ల ఏర్పాటు సమయంలో 'కౌంటర్ వెయిట్' సరిగ్గా ఏర్పాటు చేయకపోవడం సమస్యగా గుర్తించాం. ఈ మేరకు ప్రభుత్వానికి నివేదిక పంపించాం. మరమ్మతులు చేపడతాం.

జలాశయం విశేషాలు..నిర్మాణం: 1924 విస్తీర్ణం: 4,444 ఎకరాలు నిల్వ సామర్థ్యం: 2.5 టీఎంసీలుఆయకట్టు సాగు: మాగాణి 2.50 లక్షల ఎకరాలు... మెట్ట 1.5 లక్షల ఎకరాలు

## మయూరి వంతెనకు మహర్దశ

ఖమ్మం : నగరవాసులకు ఆరు దశాబ్దాలుగా అత్యంత కీలకమైన సేవలందిస్తున్న మయూరిసెంటర్ ఆర్వోబీ పూర్వవైభవం సంతరించుకోనుంది. బలహీనంగా మారిన ఈ వంతెనకు మరమ్మతులు చేపట్టనున్నారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ప్రత్యేక చొరవతో వంతెన మరమ్మతులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ఇటీవలే ర.భ.శాఖ అధికారులు టెండర్ ప్రక్రియ పూర్తి చేశారు. హైదరాబాద్‌కు చెందిన ఓ గుత్తేదారు సంస్థకు మరమ్మతు పనులు అప్పగించారు.

పెచ్చులు ఊడిపోతూ ప్రమాదకరంగా..

ఇటీవల వంతెన స్లాబు పెచ్చులు ఊడిపోతూ ఇనుప చువ్వలు బయటపడుతున్నాయి. పిల్లర్లు, ఫుట్ పాత్‌లు బలహీనంగా మారాయి. సిమెంట్ కాంక్రీటు ఊడిపోతోంది. ఫుట్‌పాత్‌లపై రంధ్రాలు పడ్డాయి. ఇనుప చువ్వలు పైకి తేలాయి. వంతెనపై రోడ్డు భాగం, ఫుట్‌పాత్‌ల భాగం కొన్ని చోట్ల కలిసిపోయి కళావిహీనంగా మారింది. దీనిపై కొన్నాళ్లుగా భారీ వాహనాల రాకపోకలు నిషేధించారు. ఈ వంతెనకు మరమ్మతులు చేయాలని స్థానికులు కొన్నేళ్లుగా డిమాండ్ చేస్తున్నారు. దీంతో ర.భ.శాఖ అధికారులు వంతెన తాజా పరిస్థితిని సాంకేతికంగా



నిపుణులతో తనిఖీ చేయించారు. మరమ్మతులు ఏవిధంగా చేపట్టాలో నిపుణుల కమిటీ నివేదిక ఇచ్చింది. ఈ నివేదిక ఆధారంగా వంతెన మరమ్మతులకు రంగం సిద్ధమైంది.

రూ.3.50 కోట్లతో మరమ్మతులు

వంతెన పూర్తిస్థాయి మరమ్మతులకు రూ.3.50 కోట్లు మంజూరు అయ్యాయి. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, నూతన పరికరాలతో పిల్లర్లు(స్తంభాల)లో ఏర్పడిన ఖాళీ ప్రదేశాల్లోకి సిమెంట్‌ను పంపింగ్ చేస్తారు. అవసరమైన చోట ఇనుప చువ్వలు చొప్పించి వాటిని బలోపేతం చేయనున్నారు. స్లాబుల్లో తుప్పుపట్టి బయటకు కనిపిస్తున్న ఇనుప చువ్వలను తొలగించి వాటి స్థానంలో కొత్తవి చొప్పిస్తారు. గ్రౌటింగ్ పద్ధతిలో సిమెంట్ పేస్ట్‌ను స్లాబ్ కింది భాగంలో, స్తంభాలు, అప్రోచ్ గోడలపై బలోపేతం చేస్తారు. తిరుమల కొండపైకి వెళ్లే దారిలో కొండ చరియలు విరిగి పడకుండా ఇటీవల ఇనుప కమ్మీలు అడ్డుగా బిగించి గ్రౌటింగ్ చేశారు. అదే విధానాన్ని ఈ వంతెన బలోపేతానికి ఉపయోగించనున్నారు. ఫుట్‌పాత్‌లు సైతం పూర్తి స్థాయిలో మరమ్మతులు చేస్తారు.ఆర్వోబీ పూర్తిస్థాయి మరమ్మతులు చేపట్టాం. మూడు నెలల్లో పూర్తి చేయాలని భావిస్తున్నాం. గుత్తేదారు సంస్థ వారు వచ్చి పనులు చేయాల్సిన ప్రదేశాల్లో ఏర్పాట్లు చేస్తున్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, యంత్రాలతో చేయడం వల్ల వంతెన బలోపేతం అవుతుంది. కంభంపాటి శ్యాంప్రసాద్, ఖమ్మం ఈఈ, ర.భ.శాఖ

# జగన్ పాలన గురించి అంబటి రాయుడు ఏమన్నారంటే..!



గుంటూరు: ఏపీలో ప్రభుత్వ స్కూళ్లు బాగున్నాయని క్రికెటర్ అంబటి రాయుడు కితాబు ఇచ్చారు. గుంటూరు జిల్లాలో పలు ప్రాంతాల్లో అంబటి రాయుడు పర్యటించారు. ఆ సందర్భంగా ఆయన మాట్లాడారు. గుంటూరు జిల్లాలో అన్ని ప్రాంతాలు తిరిగి సమస్యలు తెలుసుకుంటున్నానని తెలిపారు. ప్రభుత్వపరంగా మంచి సపోర్ట్ అందుతుందని రైతులు చెబుతున్నారని చెప్పారు. రైతు భరోసా కేంద్రాలను పరిశీలించినట్లు వెల్లడించారు. రైతుల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాలు బాగా ఉపయోగపడుతున్నాయని రైతులు చెబుతున్నారని చెప్పుకొచ్చారు. అలాగే ప్రభుత్వ స్కూల్స్ కూడా చాలా బాగున్నాయని మెచ్చుకున్నారు. విద్యారంగంలో ప్రభుత్వం మంచి మార్పులు తీసుకొచ్చిందని.. విద్యార్థులు భవిష్యత్తుకు ప్రభుత్వం మంచి అవకాశం కల్పిస్తోందని పేర్కొన్నారు. సీఎం జగన్‌ను స్పోర్ట్స్ గురించి మాట్లాడేందుకు కలిసినట్లు వివరించారు. రాష్ట్రంలో అకాడమీలు ఏర్పాటు చేస్తామని సీఎం చెప్పారని తెలిపారు. ప్రజలకు సేవ చేయాలని మా తాత దగ్గర నుంచి నేర్చుకున్నానని అంబటి రాయుడు స్పష్టం చేశారు.

ఇటీవల తాడేపల్లి సీఎం క్యాంప్ ఆఫీస్‌లో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డితో అంబటి రాయుడు భేటీ అయ్యారు. దీంతో ఆయన త్వరలోనే రాజకీయ ప్రవేశం చేయబోతున్నారని.. వైసీపీలో చేరబోతున్నారని వార్తలు వినిపించాయి. గుంటూరు నుంచి ఎంపీగా పోటీ చేయబోతున్నారని పొలిటికల్‌గా చర్చ నడిచింది. తాజాగా ఆయన ప్రభుత్వ కార్యక్రమాలను ప్రశంసించారు.




## ఇద్దరి మృతి! - ఏడుగురికి తీవ్రగాయాలు

అచ్యుతాపురం: అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం సెజ్‌లో అగ్నిప్రమాదం జరిగింది. సెజ్‌లోని సాహితీ ఫార్మాలో భారీ పేలుడు సంభవించింది. దీంతో అక్కడ ఒక్కసారిగా మంటలు ఎగసిపడ్డాయి. భారీ శబ్దంతో పేలుడు జరగడంతో భయాందోళనకు గురైన కార్మికులు అక్కడి నుంచి పరుగులు తీశారు. ఫార్మా సంస్థలో రియాక్టర్ పేలడంతో ఈ ఘటన జరిగినట్లు తెలిసింది. ఈ ప్రమాదంలో ఇద్దరు మృతిచెందినట్లు సమాచారం. మరో ఏడుగురికి గాయాలయ్యాయని.. ఇందులో నలుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. మూడు ఫైరింజన్లతో అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చేందుకు యత్నించారు. చుట్టుపక్కల పరిశ్రమలకు మంటలు అంటుకుంటాయని కార్మికులు ఆందోళన చెందారు. సాహితీ ఫార్మా చుట్టుపక్కలకు దట్టమైన పొగలు వ్యాపించాయి. గాయపడిన వారిలో ఒడిశా భువనేశ్వర్‌కు చెందిన రమేష్(45), రాంబిల్లి మండలం జనగాలపాలేనికి చెందిన సత్తిబాబు (35), రాంబిల్లి మండలం అప్పారాయుడుపాలెం వాసి నూకి నాయుడు (40), విజయనగరం జిల్లాకు చెందిన తిరుపతికి తీవ్రగాయాలయ్యాయి. నక్కబిల్లి మండలం రెబ్బాకకు చెందిన రాజుబాబు, నక్కపల్లికి చెందిన అప్పారావు (43), అనకాపల్లి జిల్లా కొండకొప్పాకకు చెందిన పిల్లా సంతోష్ కుమార్‌కు గాయాలయ్యాయి.
**35 మంది విధుల్లో ఉన్నారు: అనకాపల్లి ఎస్పీ మురళీకృష్ణ –** "ప్రమాద సమయంలో సాహితీ ఫార్మా కంపెనీలో మొత్తం 35 మంది విధుల్లో ఉన్నారు. మంటలు రాగానే 28 మంది బయటికి వచ్చేశారు. ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు" అని అనకాపల్లి ఎస్పీ మురళీకృష్ణ వెల్లడించారు.

## సురక్షమైన ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా సీఎం వైయస్ జగన్ పాలన

### జాతీయ విద్యుత్ భద్రతా వారోత్సవాలను ప్రారంభించిన మంత్రి పెద్దిరెడ్డి



తిరుపతి: సురక్షమైన ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా సీఎం వైయస్ జగన్ పాలన సాగిస్తున్నారని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. జాతీయ విద్యుత్ భద్రతా వారోత్సవాలను మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారరెడ్డి ప్రారంభించారు. విద్యుత్ భద్రతా వారోత్సవాలను ప్రతి ఏటా నిర్వహిస్తున్నామని మంత్రి చెప్పారు. విద్యుత్ ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని మంత్రి తెలిపారు. నాణ్యమైన విద్యుత్‌ను ప్రజలకు అందిస్తున్నామన్నారు. రైతులకు పగటి పూటే 9 గంటల విద్యుత్ ఇస్తున్నామని వ్యాఖ్యానించారు. విద్యుత్ అంతరాయం లేకుండా అందిస్తున్నామన్నారు. భద్రతా సూత్రాలు పాటించడం ద్వారా ప్రమాదాల నివారిస్తున్నామన్నారు. జూన్ నెలలో కూడా విద్యుత్ వినియోగం పెరిగిందని వివరించారు. పెరిగిన డిమాండుకు అనుగుణంగా సీఎం వైయస్ జగన్ ఆదేశాలతో విద్యుత్ అందిస్తున్నామన్నారు. సురక్షమైన ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా సీఎం వైయస్ జగన్ పాలన సాగిస్తున్నారని చెప్పారు. సబ్ స్టేషన్ల వారీగా సలహా కమిటీలు ఏర్పాటు చేశామని తెలిపారు. అంతర్జాతీయ నిబంధనలు అనుసరించి విద్యుత్ సరఫరా చేస్తున్నామని పేర్కొన్నారు. షుగర్ ఫ్యాక్టరీ సమర్థవంతంగా నిర్వహించలేనప్పుడు ఆ స్థానంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు సీఎం వైయస్ జగన్ హామీ ఇచ్చారని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. సీఎం వైయస్ జగన్ హామీ మేరకు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. షుగర్ ఫ్యాక్టరీ ఉద్యోగుల కోసం రూ.32 కోట్ల బకాయిలను త్వరలోనే చెల్లిస్తామని పేర్కొన్నారు. చిత్తూరు విజయ డెయిరీకి రూ.12 కోట్ల బకాయిలను త్వరలో చెల్లిస్తామని మంత్రి పెద్దిరెడ్డి తెలిపారు.

జులై 4న విజయ డెయిరీని సీఎం వైయస్ జగన్ జాతికి అంకితం చేస్తారని మంత్రి చెప్పారు. అమూల్ సంస్థకు విజయ డెయిరీని అప్పగించడం ద్వారా రైతులకు మేలు జరుగుతుందన్నారు. అమూల్ రాకతో చిత్తూరు జిల్లాతో పాటు పక్క జిల్లా పాడి రైతులకు లీటర్‌కు రూ.10 పెరిగే అవకాశం ఉందని మంత్రి తెలిపారు.

## అధికారులు .. ప్రజాప్రతినిధులు.. కళ్ళు తెరవాలి!



ఎన్టీఆర్ జిల్లా: జిల్లాలోని మైలవరం పట్టణంలో టీడీపీ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పర్యటన మూడో రోజు కొనసాగుతోంది. భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రకటించిన మినీ మేనిఫెస్టోను దేవినేని ప్రజల్లోకి తీసుకెళుతున్నారు. పట్టణంలోని పెద్ద హరిజనవాడ, శాంతినగర్, బాలయోగినగర్‌లలో ఇంటింటికి తిరుగుతూ మేనిఫెస్టో కరపత్రాలు పంపిణీ చేస్తున్నారు. ఈ సందర్భంగా దేవినేని మాట్లాడుతూ.. మైలవరం హరిజనవాడ చూస్తే ఎమ్మెల్యే పనితీరు ఎలా ఉందని.. పంచాయతీలు ఎలా పనిచేస్తున్నాయో అర్థం అవుతోందన్నారు. అధ్వానంగా పారిశుద్ధ్యం ఉందని.. ఐదు రోజుల నుంచి మంచినీళ్లు లేవని పట్టించుకునే నాధుడు లేడని, మంచినీళు కొనుక్కునే పరిస్థితి తీసుకొచ్చారని ఆయన మండిపడ్డారు. ఇంటింటికి కుళాయి టీడీపీ హయాంలో కొండపల్లిలో పనులు చేసి నీళ్లు ఇచ్చి చూపిస్తే అధికారంలోకి వచ్చి వాటిని పాడుపెట్టారన్నారు.

పారిశుద్ధ్య లోపంతో జ్వరాలు అనారోగ్యం పాలై మనుషులు దూరం అవుతున్నారన్నారు. 151 సీట్లు వచ్చాయని... పంచాయతీలు, మండలాలు, ఎంపీటీసీలు, జడ్పిటిసిలు గెలిచామని జబ్బలు చరుచుకుంటూ తొడలు కొట్టుకుంటున్నారని అన్నారు. ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఊరికో సామంతుడిని అప్పజెప్పారని... వాళ్లు ఇసుక, మట్టి, కొండలు, గుట్టలు దోచుకుంటూ జేబులు నింపుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సచివాలయ బిల్డింగులు కట్టుకోవడానికి సోకులు చేసుకోవటానికి ప్రభుత్వం పరిమితం అయిపోయిందన్నారు. అధికారులు .. ప్రజాప్రతినిధులు.. కళ్ళు తెరవాలి అంటూ దేవినేని ఉమామహేశ్వరరావు సూచించారు.

## అవనిగడ్డ నియోజకవర్గంలో వైసీపీకి గట్టి షాక్



కృష్ణాజిల్లా: ఏపీలో ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అవనిగడ్డ నియోజకవర్గంలో వైసీపీకి గట్టి షాక్ తగిలింది. ఉమ్మడి కృష్ణా జిల్లాలో కీలక నేతగా వ్యవహరిస్తున్న వైసీపీ ప్రధాన కార్యదర్శి పరుచూరి సుభాష్ చంద్రబోస్‌తో పాటు ఆయన అనుచరులు చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ టీడీపీ ఇన్చార్జ్ మండలి బుద్ధ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు మాట్లాడుతూ.. జగన్మోహన్ రెడ్డి ముందు బకాసురుడు కూడా తక్కువేనన్నారు. ప్రపంచంలో ఉండే వింత జంతువుల కంటే వింత జంతువు జగన్మోహన్ రెడ్డని, మనం మారకపోతే జీవితాలు మారవనే వాస్తవం గ్రహించిన వైసీపీ నేతలు తెలుగుదేశం వైపు మొగ్గుచూపుతున్నారని అన్నారు. అందుకే వచ్చే ఎన్నికల్లో వైసీపీ ఓడితే రాష్ట్రం గెలిచినట్లని చెబుతున్నానన్నారు. రాష్ట్రం గెలుపు కోసం ప్రతీ ఒక్కరూ మారి గ్రామ గ్రామాన ప్రతి ఒక్కరూ కష్టపడాలని చంద్రబాబు సూచించారు. గొడవలు అంటే తెలియని ప్రశాంత నగరంగా ఉండే విశాఖలో ఇప్పుడు ఎవరైనా అడుగుపెట్టాలంటే భయపడుతున్నారన్నారు. ప్రారంభానికి ముందే పోలవరాన్ని సమస్యల సుడిగుండంలోకి నెట్టారని, ఐదేళ్ల కష్టాన్ని బూడిదలో పోసిన పన్నీరు మాదిరి చేశారని చంద్రబాబు మండిపడ్డారు.

## మదనపల్లె మార్కెట్‌లో 'టమాటా' షాక్.. కిలో ధర ఎంతంటే?



మదనపల్లె : కూరగాయల ధరలు మండిపోతున్నాయి. గత కొన్ని రోజులుగా టమాటా ధర భారీగా పెరుగుతూ వస్తోంది. తాజాగా అన్నమయ్య జిల్లా మదనపల్లె వ్యవసాయ మార్కెట్‌లో టమాటా ధర రికార్డు స్థాయిలో పలికింది. గతంలో ఎన్నడూ లేనివిధంగా అక్కడ కిలో రూ.124కి చేరింది. మార్కెట్‌కు సాధారణంగా 1500 టన్నులు టమాటా వచ్చేంది. గురువారం మాత్రం 750 టన్నులు మాత్రమే వచ్చింది. దీంతో వ్యాపారుల మధ్య పోటీ పెరిగింది. ఏ గ్రేడ్ టమాటా కిలో రూ.106 నుంచి రూ.124, బీ గ్రేడ్ రూ.86 నుంచి రూ.105 వరకు పలికింది. సగటున రూ.100 నుంచి 110 వరకు పలికినట్లు మార్కెట్ యార్డు కార్యదర్శి అభిలాష్ తెలిపారు. ఇక్కడి నుంచి ఉత్తరాది రాష్ట్రాలకు టమాటా ఎగుమతి చేస్తున్నట్లు అధికారులు చెప్పారు.

## వామ్మో.. క్యూకాంప్లెక్స్‌లన్నీ భక్తులతో నిండిపోయాయ్.. శ్రీవారి దర్శనానికి ఎంత సమయం పడుతోందంటే..



వీకెండ్ రానే వచ్చేసింది. ఇక తిరుమలలో నేడు (శుక్రవారం) భక్తుల రద్దీ మరింత పెరిగింది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్ లోని కంపార్టుమెంట్లన్నీ నిండి క్యూలైన్లు వెలుపలికి వచ్చాయి. శ్రీవారి సర్వదర్శనానికి 24 గంటల సమయం పడుతోంది. ఇక గురువారం స్వామివారిని 62,005 మంది భక్తులు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. నిన్న శ్రీవారి హుండీ ఆదాయం 3.75 కోట్ల రూపాయలు వచ్చినట్టు తిరుమల తిరుపతి దేవస్థానం వెల్లడించింది. స్వామివారికి 34,127 మంది భక్తులు తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

## పేదలకు గృహాలు, ఇళ్ల స్థలాలివ్వడంలో ఏపీ అగ్రగామి

### రాష్ట్ర వ్యాప్తంగా పేదలకు 30.60 లక్షల ఇళ్ల పట్టాల పంపిణీ

### ఒక రూపాయికే లబ్ధిదారులకు టిడ్కో గృహాలు అందిస్తున్న వైయస్ జగన్ సర్కార్

### వైయస్ఆర్ సీపీ అనుబంధ విభాగాల ఇన్‌చార్జ్, ఎంపీ విజయసాయిరెడ్డి



తాడేపల్లి: పేదలకు ఇళ్ల స్థలాలు, ఇంకా కేవలం రూపాయికే కట్టిన టిడ్కో ఇళ్లు ఇవ్వడంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గతంలోని అన్ని సర్కార్ల కన్నా చాలా ముందుందని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాల ఇన్‌చార్జ్, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి అన్నారు. కేవలం ఉన్నతాధికారులకు, సంపన్నులకే సొంతమని మొదట్లో భావించిన రాష్ట్ర రాజధాని అమరావతి ప్రాంతంలో కూడా పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడం రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. ఈ విషయంలో న్యాయపరమైన చిక్కులను పూర్తిగా అధిగమించే దశకు రాష్ట్ర ప్రభుత్వం చేరుకుంటోందని చెప్పారు. ఈ మేరకు ఎంపీ విజయసాయిరెడ్డి ఓ స్టోరీని తన ఫేస్‌బుక్ ఖాతాల్లో పోస్టు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత నాలుగేళ్లలో పేద ప్రజలకు 30 లక్షల 60 వేల ఇళ్ల స్థలాల పట్టాలను వైయస్ జగన్ ప్రభుత్వం పంపిణీ చేసింది. 2019 అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల ముందు వైయస్ఆర్ సీపీ వాగ్దానం చేసినట్టుగానే తాను అధికారంలోకి వచ్చాక కేవలం రూపాయికే టిడ్కో గృహాలను లబ్ధిదారులకు ఇస్తోంది. ఇంకా 21 లక్షల గృహాలు, సమస్త సౌకర్యాలతో 17 వేల ఇళ్ల కాలనీలు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయి. ఈ వివరాలను ఇటీవల కృష్ణా జిల్లాలో ముఖ్యమంత్రే స్వయంగా వెల్లడించారు. రాజధాని అమరావతిలో పేదలు ఇళ్లు కట్టుకోవడానికి వీలుగా సీఆర్డీఏ చట్టాన్ని సవరించి వారికి ఇళ్ల పట్టాలు ఇవ్వడానికి అన్ని చర్యలూ తీసుకుంది ప్రభుత్వం. అవసరమైన పేదలకు నివాస స్థలాలు, అన్ని సౌకర్యాలతో కట్టిన గృహాలు ఇవ్వడానికి వైయస్ఆర్ సీపీ అధిక ప్రాధాన్యం ఇస్తోంది. అమరావతిలో పేదలకు ఉచితంగా ఇళ్ల పట్టాలు ఇవ్వడానికి వీలుగా సీఆర్డీఏ చట్టాన్ని తగు విధంగా సవరించి ఆర్ 5 జోన్ ఏర్పాటు చేయడం ఏపీ చరిత్రలోనే కొత్త అధ్యాయానికి తెరతీసినట్టయింది. రాష్ట్ర రాజధాని కేవలం రాజ్యాధికారం ఉన్నవారిదో లేక ధనికులదో కాదని తేల్చి చెప్పిన ప్రభుత్వం 'రాజధాని అందరిదీ. రాజధానిలో సమానత్వానికే పెద్ద పీట వేస్తున్నాం,' అని ప్రకటించడం విప్లవాత్మక నిర్ణయం. అమరావతిలోని మందడం, ఐనవోలు, కృష్ణాయపాలెం, నవులూరు, కురగల్లు ప్రాంతాల్లో సొంతిళ్లు లేని దాదాపు 50 వేల మందికి ప్రభుత్వం ఉచితంగా ఇళ్ల స్థలాలు ఇవ్వాలనేది చరిత్రలో నిలిచిపోయే నిర్ణయం. నవరత్నాలలో భాగమైన 'పేదలందరికీ ఇళ్లు' కింద అమరావతిలో ఇళ్ల పట్టాలను ఆర్థికంగా బలహీనవర్గాలకు ఇవ్వడాన్ని కొందరు రైతులు, ప్రతిపక్షాలు వ్యతిరేకిస్తున్నా వైయస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం తన నిర్ణయానికే కట్టుబడి ఉంది. రాష్ట్రంలోని రెండు వేలకు పైగా గ్రామాల్లో ఇప్పటికే పేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చే కార్యక్రమం మొదలైంది. సొంతిళ్లు లేని బలహీనవర్గాలకు స్థలాలు ఉచితంగా ఇవ్వడానికి వీలుగా దాదాపు వందేళ్ల తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా భూముల రీసర్వే కార్యక్రమాన్ని రెవెన్యూ శాఖ శరవేగంతో పూర్తిచేస్తోంది. ఇంతటి బృహత్ కార్యక్రమాన్ని దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వమూ ఇంత వరకు చేపట్టలేదు. రాష్ట్ర వ్యాప్తంగా 1,43,600 మంది లబ్ధిదారులకు ఒక్కొక్క ఇంటిని ఒక రూపాయికే రాష్ట్ర ప్రభుత్వం టిడ్కో గృహాలు ఇవ్వడం విశేషం. ఈ కార్యక్రమానికి సర్కారు దాదాపు పది వేల కోట్ల రూపాయలు వ్యయం చేసింది. గతంలో తెలుగుదేశం పాలనాకాలంలో నెలవారీగా డబ్బు కట్టించుకునే ఇళ్లను లబ్ధిదారులకు ఇచ్చిన విషయం తెలుగు ప్రజలకు ఇంకా గుర్తుంది.

## సిల్లీ బచ్చా.. ఆఫ్ టికెట్ లోకేష్‌కు మాట్లాడటం కూడా రాదు



నెల్లూరు: టీడీపీ నేత నారా లోకేష్‌పై మాజీ మంత్రి, ఎమ్మెల్యే అనిల్ కుమార్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సిల్లీ బచ్చా అంటూ లోకేష్‌పై వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ... మాట్లాడటం చేతగాని లోకేష్‌ను చూసి టీడీపీ నేతలే చీదరించుకుంటున్నారని తెలిపారు. "మగాడిలా నేను విసిరిన సవాల్‌ను స్వీకరించే దమ్ము లోకేష్‌కు లేదు" అని విమర్శించారు. పులికేసి పాదయాత్రలో మంగళవారం మాటలు మాట్లాడుతున్నారంటూ ఎద్దేవా చేశారు. సీఎం వైఎస్ జగన్‌తో తన భేటీపై కూడా అసత్యాలు ప్రచారం చేస్తున్నారని.. వాళ్ళు బాత్ రూమ్‌లో ఉండి విన్నట్టు చెబుతున్నారని మండిపడ్డారు. సిల్లీ బచ్చా.. ఆఫ్ టికెట్ లోకేష్‌కు మాట్లాడటం కూడా రాదని దుయ్యబట్టారు. మంత్రులుగా, కేంద్ర మంత్రులుగా పని చేసిన వారందరూ.. బేసిక్ నాలెడ్జ్ లేని లోకేష్ వెంట తిరుగుతున్నారన్నారు. తన కొడుకు అక్షరాభ్యాసం రోజు కూడా తప్పులు రాసే సిల్లీ ఫెలో లోకేష్ అంటూ విరుచుకుపడ్డారు. "రూ.150 నుంచి రూ.200 కోట్లు ఖర్చు పెట్టి తన మీద గెలవాలని చూస్తున్నారు. నేను బలమైన అభ్యర్థిని కాబట్టే మాజీ మంత్రి నారాయణను నా మీద పోటీకి దించుతూ ఉన్నారు.. 2024లో ఎవరికి ఎవరు బుల్లెట్ దింపుతారో ప్రజలే డిసైడ్ చేస్తారు" అంటూ ఎమ్మెల్యే అనిల్ పేర్కొన్నారు.

## వైసీపీలో చేరాలంటూ టీడీపీ సర్పంచ్‌ను బెదిరించడం దుర్మార్గం



అమరావతి: తెలుగుదేశం పార్టీని వీడి వైసీపీలో చేరండంటూ టీడీపీ సర్పంచి కొండా పురుషోత్తంను మారణాయుధాలతో బెదిరించటం దుర్మార్గమని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు మండిపడ్డారు. మంత్రి గుమ్మనూరు జయరాం వేధింపులు తట్టుకోలేక సర్పంచ్ అజ్ఞాతంలోకి వెళ్ళాడు అంటే పరిస్థితి ఎంత భయానకంగా ఉందో అర్థమవుతుందన్నారు. శాంతి భద్రతలు బాగున్నాయంటూ కితాబులిచ్చే డీజీపీకి ఈ విషయం కనిపించట్లేదా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ మారకపోతే చంపేస్తామంటూ బెదిరింపులకు దిగిన మంత్రి గుమ్మనూరు సోదరుడిపై పోలీసులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్ష పార్టీల సర్పంచులను వేధిస్తున్న మంత్రి గుమ్మనూరు జయరాంను భర్త రఫ్ చేయాలన్నారు. పురుషోత్తంకు ఏదైనా జరిగితే డీజీపీదే బాధ్యత అని అచ్చెన్నాయుడు వ్యాఖ్యలు చేశారు.

# సైడ్ యాంగిల్ లో డీజే రాధిక మత్తెక్కిస్తోంది బాబోయ్

మెహబూబా.. గల్లీ రౌడీ సినిమాల్లో నటించిన సమయంలో నేహా శెట్టిని తెలుగు ప్రేక్షకులు పెద్దగా పట్టించుకోలేదు. కానీ సిద్దు జొన్నలగడ్డ జోడీగా డీజే టిల్లు సినిమాలో రాధిక పాత్రలో నటించిన తర్వాత నేహా శెట్టి యొక్క క్రేజ్ అమాంతం పెరిగింది. హీరోయిన్ గా డీజే టిల్లు సినిమా తో మొదటి విజయాన్ని ఈ ముద్దుగుమ్మ దక్కించుకున్న విషయం తెల్సిందే. డీజే టిల్లు తర్వాత వరుసగా సినిమా ఆఫర్లు వస్తాయని అంతా భావించినా కూడా పాపం నేహా శెట్టి కి ఆఫర్లు మాత్రం అంతంత మాత్రంగానే తలుపు తడుతున్నాయి. ఆఫర్లు రాకున్నా కూడా తన యొక్క అందాల విందుతో సోషల్ మీడియాలో ఈ అమ్మడు రెగ్యులర్ గా ట్రెండ్ అవుతూనే ఉంటుంది. తాజాగా ఈ



అమ్మడు సోషల్ మీడియాలో షేర్ చేసిన ఈ ఫొటోలు వైరల్ అవుతున్నాయి. సైడ్ యాంగిల్ లో నేహా శెట్టి తన నడుము అందాలను మరియు ఎద ఎత్తులను చూపిస్తూ కవ్విస్తోంది. ఇంతటి అందం ఈ అమ్మడి సొంతం అయినా కూడా సినిమాల్లో ఆఫర్లు ఎక్కువగా రాక పోవడం విడ్డూరంగా ఉందంటూ అభిమానులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియాలో ఈ అమ్మడి ఫొటోలు వైరల్ అవుతున్నాయి. ఇంత అందంగా ఉన్న రాధిక ను డీజే టిల్లు 2 ఎందుకు వద్దు అనుకున్నాడో అంటూ కొందరు కామెంట్స్ చేస్తున్నారు. ముందుకు వంగి తన అందాన్ని మరింతగా చూపించే ప్రయత్నం చేసిన నేహా శెట్టి యొక్క అందాల ఆరబోతకు ప్రతి ఒక్కరు ఫిదా అవ్వాల్సిందే.

## రాశిఖన్నా సోకుల విరియానా

టాలీవుడ్ లో స్టార్ హీరోయిన్ గా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు సొంతం చేసుకున్న అందాల భామ రాశి ఖన్నా. ఊహాలు గుసగుసలాడే సినిమాతో టాలీవుడ్ లోకి అడుగుపెట్టిన ఈ ముద్దుగుమ్మ తరువాత వెనక్కి తిరిగి చూసుకునే అవకాశం లేకుండా వరుస అవకాశాలు సొంతం చేసుకుంటూ వచ్చింది. అటు గ్లామర్ పాత్రలతో పాటు ఇటు నటిగా తన మార్క్ నిలిచిపోయే క్యారెక్టర్స్ తో కూడా రాశి ఖన్నా తెలుగునాట ప్రూవ్ చేసుకుంది. ప్రస్తుతం ఉన్న యువ స్టార్స్ లో చాలా మందితో ఈ అమ్మడు ఆడిపాడింది. ఆమె చివరిగా తెలుగులో పక్కా కమర్షియల్ అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకి వచ్చింది. ఈ సినిమా ఎవరేజ్ టాక్ తెచ్చుకుంది. ఇదిలా ఉంటే తాజాగా ఈ అమ్మడు హిందీలో ఫర్జీ అనే వెబ్ సిరీస్ తో ప్రేక్షకుల ముందుకి వచ్చింది. ఈ సినిమాలో ఇంటరెస్టింగ్ రోల్ లో కనిపించి



మెప్పించిన ఈ అమ్మడు హిందీలో కూడా మెల్లగా అవకాశాలు పెంచుకుంటుంది. ఇక హిందీ ప్రేక్షకులకి చేరువ కావడానికి రాశిఖన్నా తన గ్లామర్ డోస్ పెంచింది అని చెప్పాలి. అందులో భాగంగా ఈ మధ్యకాలంలో అందాల ప్రదర్శనలో హద్దులు చెరిపేసి అదిరిపోయే డ్రెస్సింగ్ తో హాట్ హాట్ ఫోటోలని షేర్ చేస్తుంది. తాజాగా ఈ భామ క్లీవేజ్ అందాలని కనువిందుగా చూపిస్తూ వయ్యారంగా సోకులు ఒలకబోసింది. ఈ ఫోటోలు నెట్టింట ప్రస్తుతం వైరల్ గా మారాయి. హిందీలో అందాల భామలు హాట్ షోకి ఎప్పుడు సిద్ధంగా ఉంటారు. సినిమాలలో చేసే గ్లామర్ షో కంటే సోషల్ మీడియాలోనే ఎక్కువగా హాట్ హాట్ స్కిన్ షోతో రెచ్చిపోయి సందడి చేస్తూ ఉంటారు. అలాంటి భామలని బీట్ చేయాలంటే మనం కూడా వారితో పోటీ పడేలా ఉండాలని రాశిఖన్నా డిసైడ్ చేసుకున్నట్లు తెలుస్తుంది. ఇక గ్లామర్ షో పెంచితే అయితే వెబ్ సిరీస్ లలో అయినా అవకాశాలు పెరుగుతాయి కదా అనే ఆలోచనతో రాశిఖన్నా ఉన్నట్లు కనిపిస్తుంది. ఇప్పటికే ఫర్జీ వెబ్ సిరీస్ తో మెప్పించడంతో మరిన్ని వెబ్ సిరీస్ లో అవకాశాలు రావొచ్చని రాశిఖన్నా ఆశపెట్టుకున్నట్లు తెలుస్తుంది.




# 50లో పేరువాల విందు ఏంటీ వింత?





వయసు 50కి చేరువలో ఉన్నా మనసు పదహారు(16) దాటనంటే దానికి అడ్డుకట్ట వేసేదెవరు? అయినా మనసుండాలే కానీ వయసుతో పనేం ఉంది? ఇదిగో ఇక్కడ 50కి చేరువలో ఉన్నా కానీ అసలు వయసు ఒక నంబర్ మాత్రమేనని నిరూపిస్తూ సీనియర్ హీరోయిన్ శిల్పాశెట్టి షాక్ ల మీద షాక్ లిస్తోంది. ఆమె తిరిగి యవ్వనంలోకి రివర్స్ గేర్ లో వెళుతోంది. వృద్ధాప్యం ఛాయలు ఏ మూలా దరిచేరనివ్వకుండా మెయింటెయిన్ చేస్తోంది. చినిగిన జీన్సులు పొట్టి నిక్కర్లు బికినీలు స్విమ్ సూట్లు అసలు చెలరేగిపోయేందుకు హద్దే లేదని నిరూపిస్తూ వామ్మోవ్ ఆవిడే ఈవిడా? అని కుర్రకారు నోరెళ్లబెట్టేలా చేస్తోంది. మంచు కాంపౌండ్ హీరోయిన్ గా పేరు బడిన శిల్పాశెట్టి ఇప్పటికీ బాలీవుడ్ లో కలల రాణిగా వెలిగిపోతోందంటే అతిశయోక్తి కాదు. శిల్పా శెట్టి ఇటీవల తన సోదరి షమిత శెట్టి పుట్టినరోజు వేడుకలకు పొట్టినిక్కరుతో హాజరవ్వగా కళ్లన్నీ అటే తిరిగిపోయాయి. ఈ ఈవెంట్లో శిల్పాజీ కేంద్రక ఆకర్షణగా నిలిచింది. మోహబ్బతేన్ రోజులు గుర్తుకొచ్చాయంటూ యూత్ కామెంట్లు చేసారు. శిల్పా ఏ వేదిక వద్దకు వచ్చినా ఫోటోగ్రాఫర్ లు గుంపుగా మీద పడుతున్నారు. ఒకరితో ఒకరు పోటీపడుతూ ఫోటోషూట్లు చేస్తున్నారు. తాజాగా శిల్పాజీ మీడియా కెమెరాల ముందు క్యాట్ వాక్ చేస్తున్న వీడియో ఎగిరి గంతేసిన వైనం హాట్ టాపిక్ గా మారాయి. పాక్షికంగా ఎద అందాల ఎలివేషన్ తో సరికొత్త డిజైనర్ డ్రెస్ లో శిల్పాజీ ప్రత్యక్షమైన తీరు అలా కెమెరాలకు ఫోజులిచ్చిన వైనం ఇప్పుడు యూత్ లో హాట్ టాపిక్ గా మారింది. ప్రస్తుతం ఈ స్పెషల్ వీడియో ఇంటర్నెట్ లో సునామీ సృష్టిస్తోంది. వీడియో షేర్ చేయగానే చాలా మంది నెటిజన్లు నటిని తన ఫిట్ నెస్.. అందమైన లుక్ ని ప్రశంసించారు ఆమె వయసు 47 కానీ తను పిల్లలకు తల్లి అంటే నమ్మడం చాలా కష్టం అని వ్యాఖ్యానిస్తున్నారు. శిల్పాజీని చూసి వృద్ధాప్యం వెనకడుగువేస్తోంది! అని ఒక వినియోగదారు రాశారు. మరొక వినియోగదారు ఇలా వ్రాశాడు "శిల్పా జి ఆజ్ భి 16 టీన్ కి ఎల్జిటి హెచ్ (శిల్పా ఇప్పటికీ 16 ఏళ్ల లాగా కనిపిస్తోంది) అని ప్రశంసించారు. కెరీర్ మ్యాటర్ కి వస్తే.. శిల్పా శెట్టి 2021 కామెడీ హంగామా 2 తో బాలీవుడ్ లో రీఎంట్రీ ఇచ్చారు. అయినప్పటికీ ఈ చిత్రం తో ఆశించిన గుర్తింపు దక్కలేదు. శిల్పా తరువాత రోహిత్ శెట్టి దర్శకత్వం వహించిన ఇండియన్ పోలీస్ బలగాలలో కనిపించనుంది. తదుపరి వెబ్ సిరీస్ OTT లో విడుదల కానుంది.

# ప్రేయసి జాక్విలిన్ ని కాపాడతానన్న మోసగాడు సుకేష్





200 కోట్ల దోపిడీ కేసులో రకరకాల మలుపులు ఉత్కంఠ రేపుతున్న సంగతి తెలిసిందే. మాటల గారడీతో మహామహులకే టోకరా వేసిన కాన్ మేన్ స్టోరి ఒక సినిమాకి ఏమాత్రం తీసిపోదు. అతడి రసిక సామ్రాజ్యంలో రాణులంతా హీరోయిన్ లే అని తెలుసుకుని విస్తుపోవడం పోలీసుల వంతు అయ్యింది. ఇక ఈ కేసుతో జాక్వెలిన్ ఫెర్నాండెజ్ కు సంబంధం లేదని తనకు రక్షణ కల్పిస్తానని కాన్ మన్ సుకేష్ చంద్రశేఖర్ ప్రకటించారు. జైలులో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) మంత్రి సత్యేంద్ర జైన్ తనపై బెదిరింపులు మానసిక వేధింపులకు పాల్పడినట్లు ఆయన ఢిల్లీలోని పాటియాలా హౌస్ కోర్టులో వాంగ్మూలాలు ఇచ్చారు.

తమపై పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలని జైన్ తనపై ఒత్తిడి తెస్తున్నారని వేధిస్తున్నారని సుకేష్ ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనాకు లేఖ కూడా రాశారు. సుకేష్ కస్టడీని కోర్టు రెండు రోజులు పొడిగించింది. తాజా కథనాల ప్రకారం.. కోర్టు విచారణ సందర్భంగా జైన్ ను క్యాబినెట్ ర్యాంకింగ్ నుండి తప్పించాలని సుకేష్ ఆప్ ప్రభుత్వాన్ని సవాలు చేశారు. అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ దీపక్ శర్మ తన నుండి డబ్బు వసూలు చేశారని.. జైలు లోపల నుండి తన బ్యారక్ పై దాడులను చూపుతున్న వీడియోను లీక్ చేశారని కూడా అతను ఆరోపించాడు. విచారణలో ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ కు తాను అన్ని విషయాలు వెల్లడించానని ఆ వివరాలను చార్జిషీట్ లో పొందుపరుస్తారని సుకేష్ పేర్కొన్నాడు.

తాను నిధులు సమకూర్చుకునేంత ధనవంతుడినని వచ్చే ఏడాది ఎన్నికల్లో పోటీ చేయాలనుకుంటున్నానని కూడా పేర్కొన్నాడు. జాక్వెలిన్ ఫెర్నాండెజ్ గురించి ప్రస్తావిస్తూ.. దోపిడీ కేసులో ఆమె భాగం కాదని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎందుకంటే జాకీని తాను రక్షిస్తానని చెప్పాడు.

ఈ కేసుతో జాక్విలిన్ కి ఎలాంటి సంబంధం ఉందో స్పష్టంగా ఇప్పటివరకూ పోలీసుల విచారణ లో నిగ్గు తేలలేదు. సుకేష్ నుంచి కానుకలు అందుకోవడం మినహా ఇతర నేరాలేవీ రుజువు కాని సంగతి విధితమే.

# నలభైలో ఇరవై అందాలతో శ్రీయ సెగలు

నలభై వయస్సులో ఇరవై చూపించడం అంటే ఎలాగో శ్రీయనే అడగాలి. ప్రియుడు ఆండ్రూ కోశ్చీవ్ తో ముంబైలో కాపురం పెట్టేసిన శ్రీయ టాలీవుడ్ బాలీవుడ్ సహా అన్ని భాషల్లో తన ఉనికిని చాటేందుకు చేస్తున్న ప్రయత్నాలు అన్నీ ఇన్నీ కావు. గ్లామ్ అండ్ గ్లిజ్ ప్రపంచంలో స్టార్ డమ్ ని నిలబెట్టుకునేందుకు అవిశ్రామంగా శ్రమిస్తోంది. దీనికోసం నేటితరంలో తన కంటే చాలా చిన్నవారితో పోటీపడే యవ్వన శిరుల్ని తెర నిండుగా వెదజల్లుతోంది ఈ నలభై ఏళ్ల హాట్ బ్యూటీ. తాజాగా శ్రీయ బ్లూ అండ్ బ్లూ డిజైనర్ లుక్ లో ఆవిరులు పుట్టించింది. ఓ వైపు థై స్లిట్ ఎలివేషన్ మరోవైపు ఎద అందాలను కప్పుతూ కవ్వించే ఆ ఎక్స్ ప్రెషన్ కుర్రకారు గుండెల్లో గుబులు రేపుతోంది. నీలిరంగు దుస్తుల్లో శ్రీయ ఉరుములు మెరుపులతో మైమరి



పించింది. కెరీర్ మ్యాటర్ కి వస్తే.. కన్నడ చిత్రం 'కబ్జా'లో శ్రీయ కథానాయిక. ఈగ సుదీప్ కథానాయకుడిగా నటించిన ఈ సినిమా పాన్ ఇండియా కేటగిరీలో అత్యంత భారీగా విడుదలకు సిద్ధమవుతోంది. రెండు తమిళ సినిమాల విడుదల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తోంది. **ఆ ప్రశ్నకు హబ్బీ కోటింగ్ ఇచ్చేశాడుగా!** పెళ్లి తర్వాతా తన కెరీర్ గ్రాఫ్ పెరుగుతోందే కానీ తగ్గడం లేదు. తనదైన అందం కవ్వింతతో మురిపించే శ్రీయ ఎంతో ఒదిగి ఉండే స్వభావంతో తన దర్శకనిర్మాతలు హీరోలను ఆకర్షిస్తోంది. దానికి తగ్గట్టు యవ్వనశిరులను దాచుకోకుండా ఆరబోస్తూ సోషల్ మీడియాల్లో నిరంతరం సందడి చేస్తోంది. ఇటీవల ఓ లైవ్ చాట్ సెషన్ లో ఒక దురభిమాని చేసిన అసహ్యకరమైన వ్యాఖ్యకు శ్రియా శరణ్ భర్త ఆండ్రీ కోస్చీవ్ తగిన సమాధానం ఇచ్చారు. శ్రీయ లైవ్ చాట్ సెషన్ లతో అభిమానులతో క్రమం తప్పకుండా ఇంటరాక్ట్ అవుతుంది. తాజగా ఇన్ స్టా సెషన్ లో ఒక అభిమాని 'బూలిస్ సూపర్' అని వ్యాఖ్యానించాడు. దీనికి శ్రియ చాలా విసుగెత్తింది. అభిమానిని ఇడియట్ అంటూ తిట్టేసింది. అయితే లైవ్ సెషన్ లో నటితో పాటు పాల్గొన్న శ్రియా శరణ్ భర్త ఆండ్రీ కోస్చీవ్ అభిమానికి తనదైన శైలిలో హుందాగా సమాధానం ఇచ్చారు. ఆండ్రీ కోస్చీవ్ అభిమాని చేసిన వ్యాఖ్యను అంగీకరించాడు. అతను తన భార్య శ్రియా శరణ్ గురించి ఇలాంటి మరిన్ని వ్యాఖ్యలను స్వాగతించాడు. శ్రియా శరణ్ తెలుగు సినిమా 'ఇష్టం'తో తన సినీ ప్రయాణాన్ని ప్రారంభించింది. తరువాత హిందీ- తమిళం-కన్నడ- మలయాళం - ఆంగ్ల చిత్రాలలో నటించి ప్రముఖ భారతీయ నటిగా ఎదిగింది. రజనీకాంత్- చిరంజీవి- విజయ్- ధనుష్- నాగార్జున అక్కినేని- అజయ్ దేవగన్ వంటి పాపులర్ హీరోలతో ఆమె స్క్రీన్ స్పేస్ ను పంచుకుంది. శ్రియా శరణ్ తన రష్యన్ బాయ్ ఫ్రెండ్ -వ్యాపారవేత్త ఆండ్రీ కోస్చీవ్ ను 2018 లో వివాహం చేసుకుంది. ఈ జంటకు రాధ అనే కుమార్తె ఉంది.

## గ్లామర్ షోకి తెరతీసిన శివానీ రాజశేఖర్

టాలీవుడ్ లో అందాల భామలు ఈ మధ్యకాలంలో గ్లామర్ షోకి తెరతీస్తున్నారు. నార్త్ ఇండియా భామలతో సమానంగా పోటీ పడుతూ అందాల ప్రదర్శనలో రెచ్చిపోతున్నారు. ప్రస్తుతం ఉన్న కాంపిటేషన్ లో హీరోయిన్స్ గా రాణించాలంటే ఆ మాత్రం గ్లామర్ షో కచ్చితంగా ఉండాల్సిందే అని నిర్ణయానికి వచ్చేస్తున్నారు. అందుకే తెలుగమ్మాయిలు కూడా ఇందులో తాము కూడా ఎంత మాత్రం తక్కువ తినలేదని హాట్ హాట్ డ్రెస్సులతో రెచ్చిపోతున్నారు. ఆ మధ్యకాలంలో తెలుగమ్మాయి అనన్య నాగళ్ల అయితే పైన ఎలాంటి అచ్చాధనం లేకుండా నల్లని చీరలో వయ్యారంగా సోకులు చూపించింది. ఇదిలా ఉంటే తాజాగా రాజశేఖర్ జీవితల పెద్ద కూతురు శివాని రాజశేఖర్ తాజాగా గ్లామర్ షోతో రెచ్చిపోయింది. ఓ ఫ్యాషన్ షోలో పాల్గొన్న శివాని హాట్ డ్రెస్ లో నడుము అందాలు కనిపించే విధంగా సోకులు చూపిస్తూ ర్యాంప్ పై వయ్యారాలు ఒలకబోసింది. ఈ హాట్ డ్రెస్సింగ్ ఫోటోలు నెట్టింట వైరల్ గా మారాయి. వైట్ డ్రెస్ లో శివాని చాలా రొమాంటిక్ గా మెరిసిపోతుందని ఆ ఫోటోలు



చూస్తున్న నెటిజన్లు కామెంట్స్ చేస్తూ ఉండటం విశేషం. ఇక ఇన్ని అందాలు పెట్టుకొని చూపిస్తూ ఉంటే కచ్చితంగా శివాని స్టార్ హీరోయిన్ కావడం పక్కా అనే మాట వినిపిస్తుంది. అయితే శివాని కాస్త ట్రెడిషనల్ లుక్ లో డీసెంట్ క్యారెక్టర్స్ చేస్తూ వచ్చింది. అయితే ఆశించిన స్థాయిలో అవకాశాలు మాత్రం రావడం లేదు. ఇప్పటికే రెండు సినిమాలలో నటించింది. అయితే ఆ రెండు సినిమాలు ఆశించిన స్థాయిలో ఆమెకి సుక్సస్ ఇవ్వలేదు. అయితే చెల్లి మాత్రం గ్లామర్ షో మొదలుపెట్టి ఇప్పటికె తెలుగు తమిళ్ భాషలతో హీరోయిన్ గా దూసుకుపోతుంది ఈ నేపథ్యంలో శివాత్మికని అనుసరిస్తూ అక్క శివాని కూడా గ్లామర్ షోకి సిద్ధమైంది. హాట్ డ్రెస్సులతో రెచ్చిపోయి అందాల ప్రదర్శన చేసింది. ఆమె హీరోయిన్ గా కెరియర్ మొదలు పెట్టిన తర్వాత ఈ స్థాయిలో గ్లామర్ షో చేయడం మొదటి సారి అని చెప్పాలి. అవకాశాలు పెంచుకోవాలంటే కాస్త విప్పి చూపించాల్సిందే అని శివాని కూడా అర్థం చేసుకోవడంతోనే ఇలా స్కిన్ షోకి తెరతీసినట్లు తెలుస్తుంది.



# 4లక్షలకుపైగా ఎకరాలకు పోడు పట్టాలు

ఆసిఫాబాద్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావించి తీసుకొచ్చిన పోడు భూముల పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ శుక్రవారం ప్రారంభించారు. కుమురం భీం-ఆసిఫాబాద్ జిల్లా పర్యటనలో ఉన్న సీఎం కేసీఆర్.. ఆసిఫాబాద్, సిర్పూర్ (టి) నియోజకవర్గ ఆదివాసీలకు పోడు పట్టాలు పంపిణీ చేశారు. పోడు పట్టాలు పొందిన ఆదివాసీలకు రైతుబంధు చెక్కులను సైతం అందించారు. పోడు పట్టాలన్నింటినీ మహిళల పేరు మీదే అందిస్తున్నామని.. రెండు మూడు రోజుల్లో పంపిణీ కార్యక్రమాన్ని పూర్తి చేస్తామని సీఎం తెలిపారు. సీఎం కేసీఆర్ మాట్లాడుతూ.. "రాష్ట్రంలో నెలకొన్న అనేక సమస్యలను పరిష్కరించాల్సి ఉంది. సమాజం చైతన్యవంతం అవుతున్నా కొద్దీ ఒక్కొక్క సమస్యను పరిష్కరించుకుంటూ వెళ్తున్నాం. రాష్ట్రవ్యాప్తంగా ఇవాళ 1,51,000 మంది రైతులకు 4.06 లక్షల ఎకరాలకుపైగా పోడు భూముల పట్టాలను పంపిణీ చేస్తున్నాం. ఈ పోడు విషయంలో గిరిజన రైతులు కాకుండా గిరిజనులు కానివారు కూడా ఉన్నారు. అయితే, 75 ఏళ్లుగా వారు ఒక చోట నివాసముంటున్నట్లు రుజువు చేయాల్సి ఉంటుంది. అందుకోసం ఒక ప్రక్రియను తీసుకొస్తాం. త్వరలోనే పనులు పూర్తి చేసి వారికి కూడా న్యాయం చేస్తాం. గతంలో అడవులను ఆక్రమించారని కొంతమంది గిరిజనుల మీద కేసులు నమోదయ్యాయి. ప్రభుత్వమే ఈరోజు వారికి పట్టాలిచ్చి.. రైతు బంధును మంజూరు చేసింది. వారిమీద నమోదు చేసిన కేసులను వెంటనే ఎత్తివేయాలని నిర్ణయించాం. అందుకోసం అనుసరించాల్సిన ప్రక్రియపై సీఎస్, డీజీపీకి ఆదేశాలు జారీ చేస్తాం. జిల్లాలోని మారుమూల ప్రాంతాల్లో ఉన్న పోడు భూములకు ఇకపై 3ఫేజ్ విద్యుత్ సరఫరా చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటాం. 'గిరివికాసం' కింద బోర్లు వేసుకునేందుకు అవకాశం కల్పిస్తాం" అని కేసీఆర్ వెల్లడించారు. పర్యటనలో భాగంగా అంతకుముందు ఆసిఫాబాద్‌లో అందుబాటులోకి తీసుకొచ్చిన భారత్ రాష్ట్ర సమితి (భారాస) పార్టీ కార్యాలయం, ఎస్పీ కార్యాలయం, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయాన్ని సీఎం కేసీఆర్ ప్రారంభించారు. అనంతరం కుమురం భీం విగ్రహాన్ని సీఎం ఆవిష్కరించారు.



# మోదీపై పుతిన్ ప్రశంసలు..

మాస్కో: భారత ప్రధాని నరేంద్రమోదీ విధానాలను రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రశంసించారు. కేంద్రం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'మేకిన్ ఇండియా' విధానాలను ప్రత్యేకంగా ప్రస్తావించారు. భారత్‌లో ఈ ఇనిషియేటివ్ సత్ఫలితాలు కనిపిస్తున్నాయన్నారు. 'భారత్‌లోని మన స్నేహితులు, రష్యాకు గొప్ప స్నేహితుడు అయిన ప్రధాని మోదీ.. కొన్ని సంవత్సరాల క్రితం 'మేకిన్ ఇండియా'ను తీసుకువచ్చారు. భారత ఆర్థికవ్యవస్థలో ఇప్పుడు దీని ఫలితాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. మనం కాకపోయినా.. మన స్నేహితుడు చేసిందైన సత్ఫలితాలిస్తుంటే అనుకరించడం తప్పేమీ కాదు' అని పుతిన్ ప్రశంసించారు. మాస్కోలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ మాట అన్నారు. దేశీయ ఉత్పత్తులు, బ్రాండ్లను ప్రోత్సహించేందుకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన భారత్‌ను ఉదహరించారు. గతంలో భారత్‌లో రష్యా అంబాసిడర్ డెనిస్ అలిపోవ్.. ఇరు దేశాల సంబంధాల గురించి మాట్లాడారు. రష్యా-భారత్ మధ్య ఉన్న వ్యూహాత్మక భాగస్వామ్యం మరింత బలోపేతమవుతుందని వెల్లడించారు. 'ప్రతి రోజు రష్యా గురించి అంతర్జాతీయ స్థాయిలో అవాస్తవాలు వినిపిస్తున్నాయి. ఈ రెండు దేశాల మధ్య బంధాన్ని దెబ్బతీసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. కానీ, నిజం ఏంటంటే.. రెండు దేశాల మధ్య బంధం మరింత బలోపేతం అవుతూనే ఉంది' అని వ్యాఖ్యానించారు.

# పాల్వంచలో గిరిజన రైతులకు పోడు పట్టాలు పంపిణీ చేసిన మంత్రి హరీశ్ రావు



పాల్వంచ: రాష్ట్రంలో మరో చారిత్రక ఘట్టం ఆవిష్కృతమైంది. ఏండ్ల తరబడి అడవినే నమ్ముకున్న ఆదివాసీ, గిరిజన బిడ్డలను ప్రభుత్వం 'పట్టా'భిషిక్తులను చేస్తున్నది. ఏళ్లకేళ్లుగా వారు గోసపడిన చోటే.. వారికి అపూర్వ గౌరవాన్ని అందిస్తున్నది. వారు సాగు చేసుకున్న పోడు భూములకు పట్టాలు పంపిణీ చేస్తున్నది. ఖమ్మం జిల్లా పాల్వంచలోని సుగుణ ఫంక్షన్ హాల్‌లో మంత్రి పువ్వాడ అజయ్‌తో కలిసి మంత్రి హరీశ్ రావు పోడు పట్టాలను గిరిజన రైతులకు పంపిణీ చేశారు. భద్రాచలం, పినపాక, ఇల్లందు, కొత్తగూడెం, అశ్వారావుపేట నియోజకవర్గాలకు చెందిన రైతులకు పోడు పట్టాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు నామా నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధు, ఎమ్మెల్యేలు వనమా వెంకటేశ్వరరావు, హరిప్రియా నాయక్, మెచ్చా నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఖమ్మం జిల్లాలో 13,139 ఎకరాలు సాగుచేసుకుంటున్న 6,589 మంది లబ్ధిదారులకు పట్టాలను పంపిణీ చేయనున్నారు. సమైక్య పాలనలో పోడు పట్టాలు లేక అరిగోస పడిన ఆదివాసీలు పట్టాలు అందుకోవడంతో సంతోషం వ్యక్తంచేశారు. భయంభయంగా గడిపిన చోటే ఇప్పటి నుంచి దర్జాగా బతుకుతామంటూ సంబురపడుతున్నారు. తమకు బతుకుదెరువు కల్పించిన సీఎం కేసీఆర్‌కు, బీఆర్ఎస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటామంటూ చేతులు జోడిస్తున్నారు.

**నాడు లాఠీ దెబ్బలు.. నేడు చేతికి పట్టాలు.. :** బుక్కెడు బువ్వ కోసం పోడు వ్యవసాయం చేసుకుంటున్న గిరిజనులపై పోలీసులతో లాఠీ దెబ్బలు కొట్టించారు నాటి సమైక్య పాలకులు. కాళ్లతోనూ తన్నించారు. చేతికొచ్చిన పంట ఇంటికి రాకుండా కందకాలు తవ్వారు. అడవిని నరికారంటూ కేసులు పెట్టారు. ఇంకా అనేక విధాలుగా ఇబ్బందులకు గురి చేశారు. కానీ, తెలంగాణ ఏర్పడి కేసీఆర్ సీఎం అయ్యాక పోడు భూముల సమస్య శాశ్వత పరిష్కారానికి శ్రీకారం చుట్టారు. అధ్యయనానికి సబ్ కమిటీ వేశారు. మూడంచెల సర్వే నిర్వహించారు. వాస్తవ స్థితిగతుల ఆధారంగా మార్గదర్శకాలు రూపొందించారు.

జీవో 140 ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసి పట్టాల పంపిణీకి శ్రీకారం చుట్టారు. సమైక్య పాలనలో 2008 నుంచి 2012 వరకు అప్పటి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 24 వేల మందికి మాత్రమే పట్టాలు మాత్రమే ఇచ్చారు. కానీ తెలంగాణ ప్రభుత్వం 57,184 మందికి పట్టాలు అందించనుండడమే గాక రైతుబంధు, రైతుబీమా పథకాలనూ అమలు చేయనుంది.

# ఆసిఫాబాద్‌లో జిల్లా పోలీస్ ఆఫీస్ కాంప్లెక్స్‌ను ప్రారంభించిన సీఎం కేసీఆర్



ఆసిఫాబాద్: ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు ఆసిఫాబాద్ జిల్లా పర్యటనలో బిజీగా ఉన్నారు. మధ్యాహ్నం రెండు గంటలకు ఆసిఫాబాద్‌కు చేరుకున్న ఆయన ముందుగా జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయాన్ని ప్రారంభించారు. కార్యాలయం ఆవరణలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కొత్తగా నిర్మించిన జిల్లా పోలీస్ ఆఫీస్ కాంప్లెక్స్‌కు సీఎం కేసీఆర్ చేరుకున్నారు. అక్కడ రిబ్బన్ కట్ చేసి పోలీస్ ఆఫీస్ కాంప్లెక్స్‌ను ప్రారంభించారు. అంతకుముందు పోలీస్ కాంప్లెక్స్ ప్రాంగణంలోకి చేరుకోగానే జిల్లా పోలీసులు సీఎంకు గౌరవ వందనం సమర్పించారు. గాల్లోకి కాల్పులు జరిపి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం జిల్లా ఎస్పీని తన కొత్త కుర్చీలో కూర్చోబెట్టారు. ఈ సందర్భంగా ఎస్పీ.. సీఎంకు శాలువా కప్పి సన్మానించారు. ఓ చిత్ర పటాన్ని జ్ఞాపికగా బహూకరించారు. ఈ సందర్భంగా సీఎం వెంట రాష్ట్ర హోంమంత్రి మహమూద్ అలీ, దేవదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, సీఎస్ శాంతికుమారి, డీజీపీ అంజనీకుమార్ తదితరులు ఉన్నారు.

# రాహుల్ గాంధీ ఆదేశాలతో జూలై 2న తెలంగాణ జనగర్జన సభ



ఖమ్మం: జనగర్జన సభా ప్రాంగాణం పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి పరిశీలించారు. రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు జూలై 2న తెలంగాణ జనగర్జన ఖమ్మం నడిబొడ్డున నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆ రోజు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆయన అనుచరులను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిస్తామని, కాంగ్రెస్ పార్టీలోకి రమ్మని పొంగులేటిని పలు దఫాలు ఆహ్వానించామని, కానీ ఆయన అభిమానుల సూచనల మేరకే ఆయన ఎటు వెళ్లాలో నిర్ణయిస్తారని చెప్పారు. కేంద్రంలోని పార్టీ ఆయన్ను పార్టీలోకి రమ్మని ఒత్తిడి చేసిందని, పొంగులేటి అభిమానులు కాంగ్రెస్ పార్టీలో చేరాలని 85 శాతం మంది నిర్ణయించారని రేవంత్ తెలిపారు. ఖమ్మం జిల్లా ప్రజల పక్షాన ఆయన ఒక స్పష్టమైన అవగాహన కలిగి ఉన్నారని, సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రం ఇచ్చారని, కాంగ్రెస్ జాతీయ నాయకులు ఖమ్మం నగరానికి వస్తున్నామని, అక్కడ ఒక సభ ఏర్పాటు చేయాలని ఆదేశించారని రేవంత్ రెడ్డి తెలిపారు. అందుకే నేడు తాము ఇక్కడకు వచ్చి సభా ప్రాంగణాన్ని పరిశీలించామన, ఇక్కడకు వచ్చేముందు తాను ఎన్నో సలహాలు సూచనలు ఇవ్వాలని అనుకున్నానని రేవంత్ అన్నారు. కానీ ఇక్కడ పకడ్బందీగా సూచనా ప్రాయంగా పనులు చేస్తున్నారని, ఆర్టీసీ బస్సులకు రూ. కోట్లు కట్టి తీసుకోవాలని అనుకున్నామని, కానీ శివరాసన్ ఆ బస్సులను ఆపి వేశారని మండిపడ్డారు. తమ కార్యకర్తలు అభిమానులు బస్సులు ఇచ్చినా ఇవ్వకపోయినా నడుచుకుంటూ వచ్చి అయిన సభను విజయవంతం చేస్తామని, అవసరం అయితే రెండవ తారీకు సన్నాసులు తాగి పడుకుంటారని, తమ కార్యకర్తలు అభిమానులను అడ్డుకోవాలని చూస్తే మిమ్మల్ని తొక్కుకుంటూ సభకు హాజరవుతారని రేవంత్ రెడ్డి హెచ్చరించారు. ఖమ్మంలో సభ ఏర్పాటు చేసినప్పుడు వచ్చిన ప్రజల కంటే ఎక్కువమందినే తీసుకుని వస్తారని, తమ సభ కంటే ఎక్కువ మంది కదం తొక్కుతారని రేవంత్ అన్నారు. ఖమ్మం జిల్లాలో భట్టి విక్రమార్క, రేణుకా చౌదరి రెండు కళ్ళు .. తమ మూడో కన్ను శ్రీనివాస రెడ్డి అని రేవంత్ చెప్పారు. శివుడు మూడో కన్ను తెరిస్తే ఏమవుతుందో అందరికీ తెలుసని, అలానే శ్రీనివాస రెడ్డి తలుచుకుంటే బీఆర్ఎస్ పార్టీని పాతాళానికి తొక్కుతారని, సోనియా గాంధీ పుట్టిన రోజు నాటికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్రములో అధికారంలోకి వస్తుందన్నారు. తెలంగాణ ఉద్యమం అంతా కేసీఆర్ వెనకాల నిలబడినా 2014 తర్వాత మాత్రం ఆయన్ను ప్రజలు ఆశీర్వదించి అధికారం కట్టబెట్టారని మండిపడ్డారు.

ఖమ్మంలో 10కి 10 గెలిపించండి... రాష్ట్రంలో అధికారంలోకి ఎందుకు రాదో నేను చూస్కుంటానని తెలిపారు. సభ ఏర్పాటు కోసం అవసరం అయితే వీ హనుమంత్ ఖమ్మంలోనే ఉంటారని, ఢిల్లీలోని జాతీయ మీడియా మొత్తం ఖమ్మంకు వస్తుందన్నారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి కండువా కప్పుకుంటే ఖమ్మం గడ్డ మీదనే కప్పుకుంటానని చెప్పారని రేవంత్ రెడ్డి అన్నారు.

# తెలంగాణ ప్రజలకు నరేంద్ర మోదీ క్షమాపణ చెప్పాలి : మంత్రి కేటీఆర్



మహబూబాబాద్ : తెలంగాణ గిరిజన బిడ్డలకు ఇచ్చిన హామీలను విస్మరించిన ప్రధాని నరేంద్ర మోదీ వెంటనే క్షమాపణలు చెప్పాలని రాష్ట్ర మున్సిపల్ , ఐటీ శాఖల మంత్రి కే తారకరామారావు డిమాండ్ చేశారు. శుక్రవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో గిరిజనులకు పోడుభూముల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో కేటీఆర్ మాట్లాడారు. ఏపీ పునర్విభజన చట్టంలో పొందుపరిచిన విధంగా ట్రైబల్ యూనివర్శిటీని ఏర్పాటు చేస్తామని పార్లమెంట్‌లో ప్రధాని నరేంద్ర మోదీ, ప్రభుత్వం హామీ ఇచ్చింది. కేంద్రం అడిగితే గిరిజన యూనివర్శిటీ కోసం 360 ఎకరాల భూమిని ములుగు జిల్లా కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. అయినా ఇప్పటి వరకు వర్శిటీని ఎందుకు నెలకొల్పడం లేదని కేంద్రాన్ని కేటీఆర్ నిలదీశారు. బయ్యారంలో ఉక్కు కర్మాగారం స్టీల్ అథారిటీ ద్వారా పెడుతామని హామీ ఇచ్చి తొమ్మిది సంవత్సరాలు అయింది. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ అన్నారు. కాని నేడు మోసం చేస్తున్నారు. రైళ్లను తయారు చేసే కోచ్ బదులు మరమ్మతులు చేసే దుకాణం పెడుతున్నారు. ఇది ఎంతో అన్యాయమని ఆరోపించారు. ఇచ్చిన మాట తప్పినందుకు తెలంగాణ ప్రజలకు మోదీ క్షమాపణ చెప్పాలని, ఇచ్చిన హామీలపై వరంగల్ పర్యటనలో ప్రధాని మోదీ సమాదానం చెప్పాలని డిమాండ్ చేశారు. గుజరాత్‌లో 21వేల కోట్లరూపాయలతో కోచ్ ఫ్యాక్టరీ పెట్టారని ఆరోపించారు. గుజరాత్‌కు ఒక న్యాయం. తెలంగాణకు ఒక న్యాయమా . ఇది మంచి పద్దతి కాదని కేటీఆర్ అన్నారు. దేశానికి ప్రధాని మంత్రి తప్పా గుజరాత్‌కు కాదని అన్నారు. కాంగ్రెస్ నాయకులు అధికారంలోకి రావడానికి ఆడే అబద్ధాలను అసలే నమ్మవద్దని కోరారు. 50 సంవత్సరాలు మోసం చేశారు. మళ్లీ మోసం చేయడానికి వస్తున్నరు. ఆగం కావద్దని సూచించారు. అన్ని రకాలుగా పేదలను కడుపులో పెట్టుకుని చూసుకుంటున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌ను భారీ మెజారిటీ మరోసారి అధికారంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

# పోడు పట్టాల పంపిణీ మా పోరాట ఫలితమే..




మహబూబాబాద్: పోడు పట్టాల పంపిణీ తమ పోరాట ఫలితమేనని ఎమ్మెల్యే సీతక్క అన్నారు. తాను అనేక సార్లు అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి కేసీఆర్‌ను నిలదీశానని అన్నారు. పోడు పట్టాల కోసం ఎన్నోసార్లు ధర్నాలు, రాస్తారోకోలు చేశామన్నారు. పోడు రైతులపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని సీతక్క డిమాండ్ చేశారు. కాగా కొమురం భీం ఆసిఫాబాద్‌లో సీఎం కేసీఆర్ పోడు పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడి నుంచి పట్టాల పంపిణీ ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు.

రాబోయే రెండు, మూడు రోజుల్లో అందరికీ పట్టాలు అందుతాయన్నారు. ఈ సారి మహిళల పేరిట పట్టాలు అందిస్తున్నామన్నారు. గిరిజనేతరుల రైతులకు కూడా పట్టాలు ఇస్తామని, వారికి సంబంధించిన ప్రక్రియ పూర్తి కాగానే పట్టాలు అందజేస్తామన్నారు. అన్ని రంగాల్లో తెలంగాణ ముందుందని, రాష్ట్ర వ్యాప్తంగా లక్షా 36 వేల మందికి పోడు పట్టాలు ఇవ్వ బోతున్నామని సీఎం కేసీఆర్ అన్నారు. అంతకుముందు కొమురం భీం ఆసిఫాబాద్‌లో సమీకృత కలెక్టరేట్‌కు చేరుకున్న ముఖ్యమంత్రి కేసీఆర్ భవన సముదాయాన్ని ప్రారంభించారు. కలెక్టర్ హేమంత్ బోర్కడేను సీట్లో కూర్చో బెట్టారు.

# పోడు భూమిపై రైతులకు కేసీఆర్ సంపూర్ణ హక్కు కల్పించారు

వికారాబాద్: వికారాబాద్ జిల్లాలో 436 మంది పోడు రైతులకు 552 ఎకరాల భూమి పట్టాల పంపిణి చేసినట్లు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. పోడు భూముల్లో ఎప్పుడు ఎవరోస్తారో... ఎవరు గుంజుంకుటారోననే భయం లేకుండా అన్ని శాఖల అధికారుల ద్వారా పోడు పట్టాల పంపిణీ చేశామని, రాష్ట్ర వ్యాప్తంగా పోడు భూమిపై రైతులకు సంపూర్ణ హక్కు కల్పించిన మహానాయకుడు సీఎం కేసీఆర్ అని సబిత అన్నారు. ఫారెస్ట్ భూములు కాపాడుకుంటూనే...మరో పక్క పోడు భూముల్లో వ్యవసాయం చేసుకుంటున్న వారికి న్యాయం చేయాలనే ఆలోచనతో పట్టాలు పంపిణీ చేశామన్నారు.

సీఎం కేసీఆర్ పేదల పక్షపాతి కావడంతోనే ప్రతి గిరిజన తాండాను పంచాయతీ చేసిన ఘనత కేసీఆర్ కే దక్కిందన్నారు. గిరిజనుల అభివృద్ధికి పాటు పడుతూ... గిరిజనులు హైదరాబాద్ వెళ్లితే అందరూ కలిసి ఉండేలా బంజారాహిల్స్‌లో బంజారా భవన్ నిర్మాణం చేశారని, ప్రతి నియోజకవర్గంలో గిరిజనులంతా కలిసేందుకు ఒక బంజారా భవన్ నిర్మాణం చేపడుతున్నామన్నారు. గిరిజన విద్యార్థుల కోసం గిరిజన గురుకులాలను ప్రవేశపెట్టి నాణ్యమైన విద్యను కేసీఆర్ ప్రభుత్వం అందిస్తోందన్నారు. ఎస్టీ 10శాతం రిజర్వేషన్ ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరినా ఇవ్వకపోతే కేసీఆర్ నే ఇవ్వడంతో ఎంతో మంది గిరిజనులు ఉద్యోగాలు పొందారని, ప్రతి గిరిజన తాండాకు రూ. 20 కోట్లు ఖర్చు చేసి గ్రామ పంచాయతీ కార్యాలయ నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. వికారాబాద్ కలెక్టర్ కార్యాలయంలో పోడు రైతులకు పట్టాల పంపిణి కార్యక్రమంలో రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సునీతా రెడ్డి, ఎంపీ రంజీత్ రెడ్డి, ఎమ్మెల్సీ వాణిదేవి ఎమ్మెల్యేలు ఆనంద్, మహేష్ రెడ్డి, రోహిత్ రెడ్డి, కలెక్టర్ నారాయణ రెడ్డి పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంతో లారీలో మంటలు.. ఇద్దరి సజీవ దహనం



చేగుంట: మెదక్ జిల్లా నార్సింగి మండలం కాస్లాపూర్ వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. 44వ నంబరు జాతీయ రహదారిపై ఆగి ఉన్న కంటైనర్ లారీని వెనుక నుంచి వచ్చిన మరో కంటైనర్ ఢీకొట్టింది. ఈ ఘటనలో మంటలు చెలరేగడంతో ఇద్దరు సజీవదహమయ్యారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కర్ణాటకలోని బెంగళూరు నుంచి సామగ్రితో ఓ కంటైనర్ లారీ నాగ్‌పుర్ వైపు వెళ్తోంది. ఈ క్రమంలో నార్సింగి మండలం కాస్లాపూర్ వద్ద రోడ్డు పక్కనే టైరు పేలి ఆగి ఉన్న మరో కంటైనర్‌ను అదుపుతప్పి ఢీకొట్టింది. దీంతో బెంగళూరు నుంచి వస్తున్న లారీలోని నాగరాజు(25), బసవరాజు(24) సజీవదహనమయ్యారు. సమాచారం అందుకున్న రామాయంపేట అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని మంటలను ఆర్పివేశారు. మృతదేహాలను సీఐ లక్ష్మీరాజు, నార్సింగి ఎస్సై నర్సింగ్ పరిశీలించారు. అనంతరం మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

Printed, Published and owned by VISHWANATH V, Printed at Ratan Graphics D.No. 2-3-703/7, Ameerpet, Hyderabad - 500013 Telangana State and Published from D.No. 5-87, Near Gandhi Statue, Aliyabad, Shamirpet (M) - 500 078, Medchal-Malkajgiri District, Telangana State. Editor : V. VISHWANATH, M.A. Journalism
Rni Title Code No. TELTEL02115, Phone No. 8977598262, Email Id : garudavartha@gmail.com